TELUGU

Volume Four

# THE Voice of Truth

# సత్యవాణి

## INTERNATIONAL


ఆకాశములు దేవుని వివరించుచున్నవి
పేజీ - 10

దేవుడే మానవునిగా వచ్చినట్లయితే
పేజీ - 38

పాపము చేయు ధ్వంసము
పేజీ - 20

రాజ్యము యొక్క విలువ
పేజీ - 56

కోత విస్తారము
పేజీ - 80

దేవుని యొక్క న్యాయము
పేజీ - 89



వోయిస్ ఆఫ్ ట్రూత్ (సత్యవాణి) ఇంటర్నేషనల్
పోస్టు బాక్సు నెం. - 80, కాకినాడ, ఆం.ప్ర. - 533 001.

# THE VOICE OF TRUTH INTERNATIONAL

## A WORD . . .

What is *law*, and in particular, what is *God's law?* Law is the body of rules or principles established by recognized authority.

God's law for this age is His New Testament, the word of His covenant, sealed with the blood of His Son (Hebrews 9:15-17). We are to study His word so that it will be imbedded in our hearts. Through the guidance of that inspired record we learn to become partakers of divine nature (2 Peter 1:4), holy and approved of God (2 Timothy 2:15).

What are traditions? Traditions are customs and practices which are handed from generation to generation. Traditions are not inspired; they are not law.

But the carrying out of the law *requires a procedure, a method;* and procedures and practice become traditions — and traditions can become as "sacred" in the heart as the law itself, if followers don't make careful distinction.

The other danger is even greater: *to throw away the law in loosing oneself from the tradition.* **Let us beware!**


THE VOICE OF TRUTH INTERNATIONAL is published by churches of Christ, under the non-profit **World Evangelism Foundation,**

Sister magazines for which THE VOICE OF TRUTH INTERNATIONAL Serves as a feeder :

**The Bible Teacher,** English, New Delhi, India.
**The Word of Truth,** Telugu, Kakinada, India.
**The Way of Truth,** Tamil, Bangalore, India.
**The Voice of Truth,** Tamil, Erode, India.
**The Bible Truth,** Malayalam, Trivendrum, India.
**The Voice of Truth,** Angami Naga, Nagaland, India.
**The Voice of Truth,** English, Colombo, Srilanka.
**The Voice of Truth,** B. Indonesia, Jakarta, Indonesia.
**The Evangelist,** English, Singapore for Sarwak.
Copies printed in bulk for the Philippines and Russia.



## STAFF:

***Editor-in-Chief:*** J.C. Choate
***Managing Editor:*** Byron Nichols
***Layout Editors:*** Betty Burton Choate
Barbara A. Oliver
***Art Consultant:*** Steven B. Choate
***Computer Consultant:*** Bradley S. Choate

## WRITERS:

George Akpabli
W.T. Allison
O.P. Baird
Leon Barnes
Wayne Barrier
Roy Beasley
V.P. Black
Maxie B. Boren
T. Pierce Brown
Ron Bryant
Jack W. Carter
David Chadwell
Frank Chesser
Betty Burton Choate
Jeril Cline
Glenn Colley
Willard Collins
Owen Cosgrove
Sunny David
Hans Dederscheck
David Deffenbaugh
Clarence DeLoach, Jr.
Bobby G. Dockery
Earl Edwards
Demar Elam
Reuben Emperado
Garell L. Forehand
E. Claude Gardner
R. Gnanasundaram
Mark Hall
Gary C. Hampton
W. Douglass Harris
Ray Hawk
Gordon Hogan
Tom Holland
Wayne Jackson
Ancil Jenkins
Jerry Jenkins
Jimmy Jividen
Dayton Keesee
Tom Kelton
Dalton Key
Mack Lyon
Avon Malone
Cecil May, Jr.
Bill McFarland
Don McWhorter
Jane McWhorter
Hollis Miller
Tim Nichols
Bill Nicks
Fenter Northern
Don L. Norwood
Basil Overton
Frances Parr
Max Patterson
David Pharr
Harvey Porter
G. F. Raines
Eulene Ramsey
John Stacy
Betty Tucker
Ken Tyler
Don W. Walker
Tex Williams
William Woodson



The Voice of Truth International is published by Churches of Christ, under the non-profit World Evangelism Foundation. U.S.A.

వోయిస్ ఆఫ్ ట్రూత్ (సత్యవాణి) ఇంటర్నేషనల్

*Telugu Edition*
*Managing Editor : Joshua Gootam*
P.O. Box-80, Kakinada.
A.P. - 533 001, India.


Reader's requests for articles on particular subjects will be considered. Comments and suggestions regarding the content and appearance of the magazine will be appreciated. Our goal is to strive for excellence.

# విషయసూచిక

**దేవుడు**

యేసుక్రీస్తే మీకు నిరీక్షణ ---------------- 7
జ్ఞాని ఏమయ్యెను? ---------------- 9
సాతాను సవాల్, దేవుడున్నాడా? ---------------- 14
నవ్వుచున్న దేవుడు ---------------- 25
అంగీకారం, సామర్థ్యం ---------------- 27

**ఋజువులు**

ఆకాశములు దేవుని వివరించుచున్నవి ---------------- 10
యేసులో నీకు నచ్చనిది ఏమైనా ఉందా? ---------------- 29
నా విశ్వాసానికి కారణాలు ---------------- 31
దేవుడున్నాడా? లేదా? ---------------- 32
యేసును గూర్చిన చారిత్రక ఋజువు ---------------- 37
దేవుడే మానవునిగా వచ్చినట్లయితే? ---------------- 38

**దేవుని వాక్యము**

దేవుని సత్యము ---------------- 44
సత్యం అంతర్జాతీయం ---------------- 46
సత్యమును గ్రహించుట ఎట్లు? ---------------- 48

**క్రైస్తవ జీవన సూత్రములు**

ప్రశస్త సంగతుల ఖరీదు శూన్యము ---------------- 50
దేవుడు ఎవరిని అంగీకరిస్తాడు? ---------------- 51
పాపము చేయు ధ్వంసము ---------------- 20
క్రీస్తునందున్న దీవెనలు ---------------- 17
ఏ భేదమును లేదు ---------------- 34
విశ్వాసము ద్వారా కృప ---------------- 39
క్రీస్తు రక్తము ---------------- 41
విశ్వాసమును తుద ముట్టించుట ---------------- 53

**సంఘము**

రాజ్యము యొక్క విలువ ---------------- 56
ఒకే ఒక్క శరీరము ---------------- 59
మార్పులేని సంఘము ---------------- 61
కొత్త నిబంధన సంఘము ---------------- 63
ద్రాక్షవల్లి తీగలు ఎవరు? ---------------- 88

### క్రైస్తవ జీవనం

| | |
|---|---|
| విశ్వాసము ఆనందము | 77 |
| నీవు క్రైస్తవుడవై యుండగోరుదువు | 94 |
| నీవు క్రైస్తవునిగా మాత్రమే | 95 |
| నీవు వినుచున్నావా? | 67 |
| కష్టకాలములో లంగరు | 70 |

### క్రైస్తవ గృహము

| | |
|---|---|
| యోగ్యురాలు | 71 |
| నీ పిల్లలకు యేమి యిస్తావు? | 72 |
| నీ బిడ్డ యోగ్యమైనవాడు | 74 |

### క్రైస్తవ కృషి


| | |
|---|---|
| నీవు సమూల సంస్కర్తవా? | 75 |
| వెదకడం, రక్షించడం | 78 |
| వెలుగు కలుగును గాక! | 76 |
| కోత విస్తారము | 80 |
| ఆరాధనలో మనకుండవలసిన మనస్సు | 86 |

### లేఖన ధ్యానము

| | |
|---|---|
| ఒక మాదిరి ప్రార్థన | 83 |
| రక్షణ కొరకు ముఖ్యమైనవి | 87 |
| దేవుని యొక్క న్యాయము | 89 |
| తిరిగి జన్మించిన క్రైస్తవుడు | 96 |
| ప్రధానాంశాల్ని పక్కన పెట్టకు | 55 |

### Poems & Features

| | |
|---|---|
| Nearness | 16 |
| Are all Good people ? | 19 |
| No Time | 26 |
| There is one Body | 30 |
| Ten Mistakes to Avoid | 45 |
| Bible Word Power | 49 |
| When no one Cares | 52 |
| What does Baptism...? | 60 |
| Who am I? | 69 |
| I'd Rather | 73 |
| Book of John | 99 |
| Verse Search | 100 |
| The delicate Truth | 101 |



# A BALANCED DIET

## J.C. CHOATE
## EDITOR-IN-CHIEF

Man must have bread and water, physically and spiritually, to survive. Spiritually, of course, this nourishment is not earthly or carnal. Jesus is identified as the bread of life and the water of life (John 6:35; John 4:14). The sustenance we have through Him saves us and nourishes us, giving us hope in this life and the promise of a home in heaven in the world to come.

It is spiritually expedient that we feed upon the word of God. Christ said, "Man shall not live by bread alone, but by every word that proceeds out of the mouth of God" (Matthew 4:4). In the Sermon on the Mount, He said, "Blessed are they which do hunger and thirst after righteousness: for they shall be filled" (Matthew 5:6).

In our study of God's word, and even in the sermons we hear, we need a balanced diet. To dwell upon any one part of the truth over a period of time, to the exclusion of other truths during that time, will warp our thinking, will stunt us and dwarf us, causing us to be one-sided in our view of God's will. Imbalance in our diet will result in fanaticism, error, apathy, and many other spiritual ills.

We know that in our daily lives, physically, we need a well-balanced diet to be strong and healthy. It is not good to eat only those foods which may be our favorities. Milk products are a must for infants and the young, and to a certain extent throughout life; but there comes a time when, for proper physical growth, a person must move on to stronger foods and even

to meat itself. The same principle is true spiritually. Peter said, "As newborn babes, desire the sincere milk of the word, that ye may grow thereby" (1 Peter 2:2). The Hebrew writer tells us that to be strong we must go on to partake of the meat of the word. He speaks of some who had not continued in their growth process and had consequently died. He explains, "For when for the time ye ought to be teachers, ye have need that one teach you again which be the first principles of the oracles of God; and are become such as have need of milk, and not strong meat. For every one that useth milk is unskillful in the word of righteousness: for he is a babe. But strong meat belongeth to them that are of full age, even those who by reason of use have their senses exercised to discern both good and evil" (Hebrews 5:12-14).

We are living in a time that is generally called "the junk food age". Junk food is sweeping the world. Even such countries as Russia and India have been invaded by it. This food is synonomous with high-fat content, low food-value, and fast service.

There is a lot of spiritual junk food being offered today with fast service too. You are told you can "be saved" on the spot, any time, wherever you are, by faith alone or just a prayer. Most people are enthused by a good show and thrills and excitement, so there is an abundance of religious leaders and preachers out there who offer people what they want - for a price of course.

When we eat only light foods, along with a lot of sweets, we are heading for health problems. But what we all need most of the time is some properly home-cooked food which includes an assortment of vegetables along with a reasonable amount of good meats to provide our regular allotment of daily vitamins.

Spiritually, we may hear the gospel enough to understand it, believe it, and obey it to be saved, but if we never mature beyond that point, we are in trouble. What we need is a good strong base on which to build a solid Christian life. This involves not only a knowledge of the gospel, the church and worship, but also the understanding of Christian evidences, what faith is all about, how prayer works, and the application of all of the other aspects of the Christian life.

On the hand, it is just as easy for us to think we have arrived, that we know it all, and to assume that since we understand the basic teachings of God's word, everyone else knows them, too, and therefore, there is no need ever to bring up such basic subjects again.

Peter said, "Wherefore I will not be negligent to put you always in rembrance of these things, though ye know them, and be established in the present truth" (2 Peter 1:12). He went on to say, "This second

epistle, beloved, I now write unto you; in both which I stir up your pure minds by way of remembrance." (2 Peter 3:1)

How many times in the scripture do you read references to Noah and the flood, the deliverance of the children of Israel out of the land of bondage, the destruction of Sodom and Gomorrah, and other Old Testament stories? The Lord chose to have four writers tell of His life and of His death, burial, and resurection. Paul, Peter, and John, in particular, wrote and emphasized many great truths again and again. These re-tellings serve as our reminders and reinforcements of God's truths.

In our personal studies and in our pulpits we need to hear lessons on the sovereighty of God, on the beauties of heaven, the torments of hell, and numerous other themes which will encourage us to obey God and to go on to attain greater heights in our Christian lives. But we also need to study and hear lessons from time to time on the gospel, scriptural baptism, the oneness of the church, the kind of music God wants in worship, and other basic principles.


We must never forget that we are not the only ones who are to be taught God's word, and that others may be at different spiritual levels with a variety of spiritual needs. In our meetings there are children, young people, and hopefully some new converts, visitors, and even older members who need to hear a wide range of subjects taught from God's word. These teachings must be given again and again over a period of time because it is so easy for man to forget what God wants him to do or not to do. If the proper job is done then those who attend will be taught the truth, prepared to teach God's word to others, and the church will be strong.

If this is not done, the non-members who attend will leave untaught, the children will grow up ignorant of God's word, the new members will forget the truths they once knew. By pretty words and fair speeches they will become weak and indifferent, and the church itself will not be strong.

But the damage is even greater: the younger members will grow up not knowing the basic truths that save us and sustain us, and they will turn more and more to the religious world around them. This has already happened too many times in formerly strong congregations.

My brethren, we must return to the kind of biblical study and gospel preaching that will restore us -, and the church universal - to a knowledge of God's word. That knowledge will nourish our souls and will enable us to do the work God has given us to do. Only a balanced diet of God's word will do this. As Paul exhorted, "Finally, my brethren, be strong in the Lord, and in the power of His might" (Ephesians 6:10).

## ASSOCIATE EDITORIAL



# GOD AND HIS WORD

### BYRON NICHOLS
### MANAGING EDITOR

The Bible tells us about a man description of him in 1 Kings 11:28 - "*And the man Jereboam was a mighty man of valor; and Solomon saw the young man that he was industrious....*"

Wouldn't it be wonderful to have been mentioned in the Bible in such an honorable way? Jereboam was an outstanding young man. He was one who got people's attention because of his excellent qualities. He was so admired by the people that they even made him their king!

However, it is quite noteworthy that Jeroboam came to be known as "*Jeroboam, the son of Nebat, who made Israel to sin.,*" This statement is made about Jeroboam some 14 times in the Old Testament!

What happened? What changes occurred in his life to cause Jeroboam to become known for leading his own people, his nation, into sin? Here is the answer: *Jeroboam took it upon himself to change God's instructions, God's laws.* (Read 1 Kings 12:25-33.) Not even a king had the right to do such a thing.

Now let's turn our attention away from Jeroboam and his terrible sin for a moment. What a great blessing we have in being able to read the Bible for ourselves and learn what God wants from us and for us. There is a problem that comes with this wonderful blessing, though. The problem is that there is responsibility involved. Because God has made it possible for us to know His Word and His will, He expects us to take advantage of that opportunity. He has given us intellect, making us able to read and to understand what we read; He has given us the Bible, making it possible for us to know all that is necessary for us to please and honor Him.

We must be like the Bereans of Acts 17:11, who were not even Christians yet, but they understood the wisdom and necessity of verifying what they were being taught. Sure, it takes some time and effort to search the Scriptures. However, if our goal is to be pleasing to God, we will be more than willing to make the necessary investment of time and effort. We will do it because of our respect and love for Him, and we will also do it because of our determination to be correct in our understanding of Him and His Word. This is vitally important. Our eternity depends upon it!

It doesn't matter who it is that is doing the preaching or teaching. We still must search the Scriptures to see if what is being taught is so. If the **Bible** does not support it, surely *We* must not support it. If the Bible **does** support it, surely **we must** also.


The great apostle Paul knew that the **message,** not **the messenger,** is what is important. In 1 Corinthians 2:1-5 he said,

*And I, brethren, when I came to you, I did not come with excellence of speech or of wisdom declaring to you the testimony of God. For I determined not to know anything among you except Jesus Christ and Him crucified. And I was with you in weakness, in fear, and in much trembling. And my speech and my preaching were not with persuasive words of human wisdom, but in demonstration of the Spirit and of power, that your faith should not be in the wisdom of men but in the power of God.*

God said, *"Thou shalt not follow a multitude to do evil"* (Exodus 23:2). What the majority thing or do may very well influence **us**, but the **truth** is not influenced —it remains stable and immovable. It is so important that we allow ourselves to be led only by the truth, and not by either the persuasive words of men or what the majority believes or desires.

Please do not misunderstand – –not all who have the ability to speak with great persuasiveness are doing so in an effort to lead anyone into error or away from God. Not at all. However, we need to realize that we are most vulnerable to being misled when listening to one who is a very gifted, powerful, and persuasive speaker. It is appropriate to admire and respect his ability. But we must be careful that we not allow ourselves to assume that just because he says a thing, and says it very persuasively, his message does not need to be measured against the standard of truth, the Bible.

Jeroboam defied God by making the changes that he did in the worship of God. How shocking that the **created** would dare to disregard the will of the **Creator**! Certainly no one since the time of Jeroboam has qualified himself/herself to change God's laws. Surely we do not want to be in the position of defying God because of our ignoring or changing what he has said in His word.



# వోయిస్ ఆఫ్ ట్రూత్ (సత్యవాణి) ఇంటర్నేషనల్

## అసోసియేట్ ఎడిటోరియల్

## జాషువా గూటం

వోయిస్ ఆఫ్ ట్రూత్ ఇంటర్నేషనల్ నాల్గవ సంచిక మీ చేతిలో ఉంచుటకు సంతోషించుచున్నాము. ఈ మేగజైన్ ఆరంభమైన నాటినుండి గొప్ప ప్రజాదరణ పొందినదనుటలో సందేహము లేదు. సత్యవాక్యమును సరిగ విభజించుటలో ఇదొక గొప్ప పరికరము. దీనిని దేవుడు మనకనుగ్రహించినందుకు ఆయనకు కృతజ్ఞతలు.

దేవుని వాక్యము విలువైనది. ప్రశస్తమైనది. "నీ వాక్యము వెల్లడియగుట తోడనే వెలుగు కలుగును. అవి తెలివి లేని వారికి తెలివి కలిగించును" అని భక్తుడైన దావీదు వ్రాసాడు. దైవసంబంధమైన జ్ఞానం కొరకు మనం దేవుని వాక్యాన్ని వెదకాలి, చదవాలి. సత్యవాణి ఇంటర్నేషనల్‌లోని వ్యాసములు సంక్షిప్తముగానే కనబడుచున్నను వాటిలో దాగియున్న సత్యము గొప్పది, విలువైనది.

దేవుడు మనకు బయలుపరచిన సత్యాన్ని కనుగొనే బాధ్యత మనదే. దానిని మనం వెదకాలి, దాని కొరకు తట్టాలి; సత్యవాక్యము నెరుగనంతవరకు మనం అజ్ఞానంలోను అంధకారంలోను యుంటాము. అసత్యములోనుండి సత్యములోనికి, అంధకారమునుండి వెలుగునకు నడిపించేది దేవుని వాక్యమే. అందువలన దేవుని గ్రంథాన్ని పఠించునప్పుడు భయభక్తులతో దాన్ని పఠించాలి. దేవుని గ్రంథాన్ని చదువునప్పుడు దానిలో ఆశ్చర్యమైన సంగతులను మనం కనుగొనునట్లు మన కన్నులు తెరువమని ఆయనను ప్రార్థించాలి. అలాగే నీ శాసనములను గ్రహించునట్లు నాకు జ్ఞానము కలుగు జేయుమని దావీదువలె ప్రార్థించాలి. (కీర్తన 119:125). మీరు దేవుని సత్యమును గ్రహించి, దాన్ని తమదిగా చేసికొని దానికి విధేయులవుదురనియే మా విశ్వాసము

- జాషువా గూటం

# యేసు క్రీస్తే మీకు నిరీక్షణ
## (Jesus Christ is Your Hope

*- E.Claude Gardner*



మీకందరికీ ఒక శుభవర్తమానం. అదే సజీవుడైన దేవుని కుమారుడు యేసుక్రీస్తు. ఆయన నామంలోనే నిరీక్షణ.......... మీ యందున్న క్రీస్తు మహిమ నిరీక్షణయై యున్నాడు (కొలస్స 1:27).

క్రీస్తు పరలోకము నుండి అరుదెంచి మనకొక వాగ్ధానం చేశారు. అదేమంటే "జీవము కలుగుటకును అది సమృద్ధిగా కలుగుటకును నేను వచ్చితినని నిశ్చయము గా చెప్పుచున్నాను" (యోహాను 10:10). ఆయన తన బోధనలద్వారా, ఉపమానముల ద్వారా మీరు మేలు పొందాలని ఆనందంగా ఉండాలని కోరుకుంటున్నారు.

క్రీస్తు మీ రక్షకుడుగా ఉండాలనుకుంటున్నారు. "ఆమె యొక కుమారుని కనును తన ప్రజలను వారి పాపములనుండి ఆయనే రక్షించును గనుక ఆయనకు యేసు అని పేరు పెట్టుదువనెను" (మత్తయి 1:21).

మీ పాపములనుండి అతిక్రమములనుండి విడుదలనిచ్చేది యేసు ఒక్కడే.

మీరు ఆత్మీయంజీవము కలిగి ఉండాలని క్రీస్తు కోరుకుంటున్నారు. "ఆయనలో జీవముండెను. ఆ జీవము మనుష్యులకు వెలుగైయుండెను (యోహాను 1:4).

యేసు క్రీస్తునందు మీరు జీవించనంతకాలం "మీ అపరాధముల చేతను పాపముల చేతను మీరు చచ్చినవారై యుందురు" (ఎఫెసి 2:1).

ఆ సాక్ష్యమేమనగా దేవుడు మనకు నిత్యజీవమును దయచేసెను. ఈ జీవము ఆయన కుమారుని యందున్నది (1 యోహాను 5:11).

యేసుక్రీస్తు తనకు తానుగా ప్రాణత్యాగానికి సిద్ధపడ్డారు. సిలువమ్రానుపై తన రక్తాన్ని చిందించడం ద్వారా సంఘంకోసం ఆయన వెల చెల్లించారు. ఆయన ఆజ్ఞలకు లోబడి 3వేల మంది యేసు నొద్దకు వచ్చినపుడు వారంతా రక్షణపొంది యున్నారన్న సత్యాన్ని గ్రహింతిరి. ఆయన "మరియు రక్షణ పొందుచున్నవారిని అనుదినము వారితో చేర్చుచుండెను" (అపో. కా. 2:47). మీరు కూడా యేసుక్రీస్తు పరిశుద్ధ రక్తంతో కడుగబడాలంటే యేసుక్రీస్తు నందు పరిపూర్ణ విశ్వాసం కలిగి, పాపపు జీవితాన్ని విడిచిపెట్టి "మారు మనస్సు పొంది పాపక్షమాపణ నిమిత్తము యేసుక్రీస్తు నామమున బాప్తిస్మము పొందుడి" (అపో.కా. 2:38).

క్రీస్తు మీకు విజయాన్ని సమకూరుస్తారు. అయినను మన ప్రభువైన యేసు క్రీస్తు మూలముగా మనకు జయము అనుగ్రహించుచున్న దేవునికి స్తోత్రము కలుగును గాక (1 కొరింథి 15:57).

ప్రభువైన యేసుక్రీస్తు మీకు మాత్రమే కాక యావత్తు ప్రపంచానికి నిరీక్షణగా ఉన్నారు.

యేసుక్రీస్తుకు నిజస్నేహితునిగా మారి ఆయనకోసం జీవించు. "నేను క్రీస్తుతో కూడా సిలువ వేయబడియున్నాను; ఇకను జీవించువాడను నేనుకాను. క్రీస్తే నాయందు జీవించుచున్నాడు. ఇప్పుడు నేను జీవించుచున్న జీవితము నన్ను ప్రేమించి నాకొరకు తన్నుతాను అప్పగించుకొనిన దేవుని కుమారుని యందలి విశ్వాసము వలన జీవించుచున్నాను" (గలతి 2:20).

- ఇ.క్లాడ్ గార్డెనర్.

# జ్ఞాని ఏమయ్యెను?
## (Where is the wise?)

- Bob Plunket



ఇది దాదాపు 2 వేల సంవత్సరాల
కితం కొరింథులోనున్న సంఘం ఎదుట
ేవనెత్తబడిన ప్రశ్న. వాక్యాలంకారంతో
ూడిన 'రిటారిక్' ప్రశ్న ఇది. ప్రశ్నలోనే
ువాబు ఇమిడి ఉంటుంది. పౌలు చెప్ప
లుచుకున్న దేమిటంటే దేవుని నెరవేర్పు
నేది లేకపోతే మానవుని జ్ఞానం ఏపాటిది?
ొప్ప గొప్ప తత్త్వవేత్తలు (ఫిలాసఫర్స్)
క్కడున్నారు? వారిజీవితాలు దేనికి జవాబు
ారీగా ఉన్నాయి? జ్ఞాని ఎక్కడ ఉన్నాడు
నే ప్రశ్నకు మీలో చాలామంది మన
విశ్వవిద్యాలయాల్లో అని చెబుతారు. కొందరైతే రాజకీయాల్లో ఉన్నారని, లేదంటే గొప్ప సాంకేతిక పనితనంలో ఉన్నారని చెబుతారు. కానీ బహుకొద్దిమంది మాత్రమే మన 'పుల్‌పీట్' వద్ద, సంఘనాయకుల్లో, విశ్వాసులైన స్త్రీ పురుషులలో జ్ఞానం ఉందని చెబుతారు. జ్ఞానులు ఎవరు అని కాదు మనల్ని పౌలు అడుగుతున్న ప్రశ్న' వాళ్ళు ఎక్కడున్నారు? అని.

పౌలు ఏథెన్సులో ఒక రోజున జ్ఞానులను బోలిన కొంతమందిని కలిశాడు. అప్పుడు పౌలు వారితో ఏమని చెప్పాడంటే... దేవుడు ఈ లోకమంతటినీ అన్నిటినీ తరచి లోతుగా అధ్యయనం చేస్తే పై ప్రశ్నకు 'పౌలు' నే సరియైన సమాధానాన్ని నిర్ధారించగలం. రోమీయులకు రాసిన మొదటి పత్రిక 1:22లో దేవుడు లేని జ్ఞానాన్ని గూర్చి వివరించుచూ "వారి అవివేక హృదయము అంధకారమాయెను. తాము జ్ఞానులమనిని చెప్పుకొనుచూ బుద్ధిహీనులైరి అని చెప్పాడు.

- బాబ్ ప్లంకెట్

# ఆకాశములు దేవుని.... వివరించుచున్నవి

## (THE HEAVENS DECLARE GOD)

*- Joshua Gootam*

బైబిలు ఒక మోసికొను పోతగు గ్రంథాలయము. ఆ పరిశుద్ధ గ్రంధము దేవుని ఉనికిని గూర్చి నిత్యము బోధించుచున్నది. ఒక వ్యక్తిగత దేవుని ఉనికియే క్రైస్తవ్యమున కంతయు మూలాధారము. ఈ పునాదిపై క్రైస్తవ్య మంతయు ఆధారపడియున్నది. దీని నుండి దేవుని తొలగించిన క్రైస్తవ్యమంతయు కూలిపోవును. అనేకులు "దేవుడు ఉన్నాడా" యని ప్రశ్నలు వేస్తూయుంటారు. దేవుడు అన్నిచోట్ల యున్నవాడు గనుక సర్వాంత ర్యామి. ఆ దేవుడు సమస్తమును ఎరిగినవాడు గనుక సర్వజ్ఞాని, ఆ దేవునికి ఏదియును అసాధ్యము కాదు గనుక ఆయన సర్వశక్తిమంతుడు. బ్రహ్మాండమైన ఈ విశ్వమంతటిని చేసినవాడు దేవుడని, దానిని కొనసాగించువాడు దేవుడని బైబిలు బోధించుచున్నది. "ఆకాశములు దేవుని మహిమను వివరించుచున్నవి. అంతరిక్షము ఆయన చేతి పనిని ప్రచుర పరచు చున్నది" యని బైబిలు బోధించు చున్నది. అయితే దేవుడు లేడని బుద్ధిహీనులు తమ హృదయములో అనుకొందురు అని కూడా అది బోధించుచున్నది. (కీర్త 19:1; 14:1).

సర్వజ్ఞాని, సర్వశక్తిమంతుడై లోకమంతటిని సృష్టించి పిచ్చుకపాటును సహితము కనిపెట్టుచున్న యట్టి దేవుని ఉనికిని గూర్చి మనకు సంతృప్తికరమైన ఆధారములు కలవా? అవి ఉన్నవో లేవో మనం గమనించుదాం. ఈ విశ్వమంతటి లోను దేవుని గూర్చి మనకు దొరుకు ఋజువులను పొందుపరుచుదాం.

### వాస్తుశాస్త్రవేత్త


భూమియు, దాని చుట్టునున్న గ్రహములును ఒక బ్రహ్మాండమైన వాస్తు శాస్త్రపు విద్యయైయున్నది. బ్రహ్మాండ మైన ఈ విశ్వములో భూమి ఒక చిన్న భాగమై నందున ఈ విశ్వము మానవజ్ఞానమునకు మించినదై యున్నది. అంతరిక్షమును ఏలుచు తన రథములో పయనించు పగటిరాజును గమనించుము. తన తెల్లబారిన కాంతిలో రేజీకటిని ధైర్యముతో పారద్రోలుచు ఆకాశ విశాలములోనెగురు రేరాణిని నొకమారు చూడుము. రాత్రివేళ విలువైన ముత్యములతో పొదగబడినట్లగుపడు ఆ యంతరిక్షము నొకసారి పరిశీలించుము. ప్రకృతి నేత్రములతో ఒకడు 6వేల నక్షత్రములనే చూడగలుగునని అంచనా వేయబడెను. మిక్కిలి శక్తివంతమైన దూరదర్శిని సహాయముతో ఇంచుమించు 60 లక్షల నక్షత్రములను చూడవచ్చునని కూడా

అంచనా వేయబడెను. అయితే దూరదర్శిని వలన కనుగొనబడలేని కోటాను కోట్ల నక్షత్రములింకనూ ఊహించలేనంత దూరములో కలవు. చంద్రుడు భూమికి ఇంచుమించు 3 లక్షల మైళ్ళు దూరములో యున్నాడు. భూమికిని, సూర్యునికిని గల మధ్య దూరాన్ని బట్టి చూస్తే ఇది బహు తక్కువ. సూర్యుడు భూమికి 9 కోట్ల మైళ్లదూరములో నున్నాడు. భూమికి అతి సమీపము లోనున్న నక్షత్ర సమూహము 200 కోట్ల మైళ్ళ దూరములో నున్నది. వెలుగు సెకనుకు 186 వేల మైళ్ళు ప్రయాణించునని ఎరిగిన తరువాత ఖగోళ దర్శకులు దూరమును కొలుచుటకు "కాంతి సంవత్సరమును" ప్రవేశపెట్టిరి. సెకనుకు 186 వేల మైళ్ళ చొప్పున వెలుగు ఒక సంవత్సరములో ప్రయాణించు దూరమును "కాంతి సంవత్సరము" తెలియజేయును. కొన్ని నక్షత్రములు భూమినుండి 32 కాంతి సంవత్సరముల దూరములో కలవు. మరికొన్ని అంతకుమించిన దూరములో కూడా కలవు. ఈ విశ్వమంతయును ఒక గంభీరమయిన వాస్తు శాస్త్రపు విద్యయని మనము అంగీకరింపక తప్పదు. అయితే ఈ వాస్తు శాస్త్రవేత్త యెవరు? అనే ప్రశ్న మనలో తప్పక ఉద్భవించును. ఈ వాస్తు శాస్త్రవేత్త దేవుడే యని బైబిలు బోధించుచున్నది.

### గణితజ్ఞుడు

విశ్వమంతటిలోను చక్కటి క్రమము కలదు. ఆధునిక శాస్త్రజ్ఞులు చంద్రమండలం పైకి మానవుని పంపించిన తరువాత, ఆయా గ్రహములపైకి రాకెట్లను (Space Craft) పంపించి, మానవునికి నివాసయోగ్యముగా భూమి ఒక్కటి మాత్రమే యున్నదని తెలుసు కొనిరి. బుధుడు (Mercury) అను గ్రహము భూమికంటే 7 రెట్లు ఎక్కువ సూర్యరశ్మిని పొందుచున్నది. అంటే వేసవిలో ఈ గ్రహమంతయును 700 డిగ్రీల కంటే ఎక్కువ ఉష్ణోగ్రతతో అగ్ని గుండమువలె యుండి మనుష్యులుగాని, జంతువులు గాని జీవించడానికియోగ్యము కాని స్థితిలో యుండునన్నమాట! వరుణుడు (Uranus) అను వేరొక గ్రహము మన సూర్య కుటుంబములో కలదు. అది సూర్యుని నుండి భూమికంటే వందరెట్లు దూరముగ నున్నది. అందువలన ఇది బహు శీతలమయినది. ఈ గ్రహమందలి ఉష్ణోగ్రత సున్నాకంటే 2-3 వందల డిగ్రీలు తక్కువగుటచే ఏ జీవరాశియు అక్కడ జీవించుట అసాధ్యము. మానవ నివాస యోగ్యమగు భూమి తప్ప సూర్య కుటుంబములోని గ్రహములన్నింటికిని ఈ వాదము వర్తించును. భూగ్రహమందు కూడా ఆశ్చర్యకరమయిన క్రమమును మనము చూడగలము. భూమి చుట్టుకొలత ఇంచుమించు 25 వేల మైళ్ళున్నది. అనగా భూవ్యాసము 8 వేల మైళ్ళు. అయితే భూ వ్యాసము 8 వేలమైళ్ళు కాక 9 వేల మైళ్ళున్న యెడల భూమ్యాంతర ఉష్ణోగ్రత బహు ఎక్కువై అది మానవ నివాసయోగ్యము కాని

గ్రహమువలె యుండును. భూవ్యాసము 7 వేలమైళ్ళు మాత్రమే అయితే భూమ్యాంతర ఉష్ణోగ్రత బహు తక్కువై అది జీవన యోగ్యము కానిదగును. ఒక ఆకస్మిక సంఘటన ఇంత విశేషక్రమమునకు కర్తయగుట అసాధ్యము. అయితే ఇంత గంభీర క్రమమును విశ్వమంతటిలోను ఏర్పరచిన జ్ఞాని యెవరు? ఆ జ్ఞాని దేవుడే యని బైబిలు బోధించుచున్నది.



భూమితో సహా మిగిలిన అంతరిక్ష గోళములు ఒకదాని కొకటి అతి ఖచ్చితముగా తమ క్రమ ప్రకారము చలించుట మరి ఆశ్చర్యకరమైన సంగతి. సూర్యుడు నిద్రపోవుట నీవు ఎన్నడైనను గమనించితివా? లేదు; దిన దినము, సంవత్సర సంవత్సరము భూమి తన ఇరుసుపై 24 గంటల కాలములో తన చుట్టూ తాను తిరుగుతూ ప్రమాదములు ఏమియూ లేకుండగనే మనకు రేయింబవళ్ళ నిచ్చుచున్నది. ఖగోళ దర్శకులు గ్రహ చలనము లను గమనించి ప్రతి సంవత్సరము ఫలాని దినమున ఇన్నిగంటల ఇన్ని నిముషాలకు సూర్యగ్రహణం లేక చంద్రగ్రహణము జరుగ గలదని ముందుగానే చెప్పగల్గు తున్నారు. అంత ఖచ్చితముగా ఈ గ్రహములు చలించు చున్నవి. ఇంత ఆశ్చర్యకరమైన అతి ఖచ్చిత గణిత క్రమము నెరిగిన ఈ గణిత శాస్త్రజ్ఞుడు ఎవరు? ఆ గణితజ్ఞుడు దేవుడు అని బైబిలు బోధించుచున్నది.

## రసాయన శాస్త్రవేత్త

భూమియు, భూవాతావరణమును రసాయనిక మూలకములతో నిండి యున్నవి. ఈ మూలకములనన్నిటిని మిశ్రమము చేసినవాడంటూ ఒకడుండెనని అవే చెప్పగలవు. విజ్ఞానశాస్త్రపు మిశ్రమము ఎక్కడ ఉండునో అక్కడ దానికి కర్తయైన జ్ఞాని తప్పక యుండును. ఉదాహరణకు మనము నీటిని గమనించుదాం. నీరు ఎట్లు తయారైనది? అది రెండుపాళ్లు హైడ్రోజన్‌తోను, ఒక పాలు ఆక్సిజన్‌తోను తయారైనది. Chemistry విద్యార్థిని ఎవరిని అడిగినా $H_2O$ అను గుర్తు నీటిని లేదా అందున్న రసాయనక మూలకముల మిశ్రమమును తెలియజేయు చున్నదని ఇట్టే చెప్పగలరు. హైడ్రోజన్ వాయువు మిక్కిలి సులభముగా మండెడు గుణము గలది. అగ్ని తయారుచేయుటకు ఆక్సిజన్ వాయువు తప్పక యుండవలెను. అయినను ఈ రెండు రసాయనములను ఇంతకుముందు చెప్పిన నిష్పత్తిలో కలిపిన యెడల మనకత్యవసరమైన

ీరు లభించును. భూవాతావరణములో అనేక వేలకొలది ఇట్టి క్రమబద్ధమయిన మిశ్రమములున్నవి. అవన్నియును వాటంతటవే కలిగినవని వివేకులు ఎవరు చెప్పలేరు. అయితే ఈ రసాయనిక శాస్త్రవేత్త ఎవరు? ఆయన దేవుడు అని బైబిలు బోధించుచున్నది.

### కళాకారుడు

ప్రకృతి పుటలలోని మహనీయ కళలను వర్ణించుట మనకు అసాధ్యము. మనము సుందర సూర్యాస్తమయమును చూచితిమి. పశ్చిమక్షితిజములోనికి సూర్యుడు మెల్ల మెల్లగా దిగుచు, ఆకాశమునంతటినీ తన చిత్ర విచిత్ర రంగులతో నింపుచూ ప్రఖ్యాత కవులనుండి, సామాన్య మానవుని వరకు అందరినీ ఉత్తేజపరుచుట మీరు గమనించేయుంటారు. రకరకాల గులాబీలు, చేమంతులు, సన్నజాజులలో ఒక పరిపూర్ణ మహనీయ చిత్రకారుని యొక్క కృషిని గమనించి వర్ణించుటకు నిజానికి మనకు సమయము చాలదు.

### ప్రాణదాత

నిజానికి భూమిపై మనము జీవించు చున్నాము అంటే మనకు ప్రాణం పోసిన ప్రాణదాత ఎవరు? అని అడుగక తప్పదు. ఈనాడు మానవుడు విజ్ఞానమును బట్టి అనేక సంగతులను సాధించి యున్నాడు. అయితే ప్రాణమును మాత్రము అతడు తయారు చేయలేడు. చనిపోయిన జీవిని తిరిగి అతడు బ్రతికించలేడు. భూమిపై వివిధ స్థాయిలలో జీవరాసులుండుటచే ఈ జీవనదాత యెవరు? అని మనమడుగక తప్పదు. ఆయన దేవుడు అని బైబిలు బోధించుచున్నది.


ఈ గంభీర విశ్వమందున్న ఋజువు లలో మనమొక సృష్టికర్తను, గణితజ్ఞుని, విజ్ఞాన శాస్త్రవేత్తను, ప్రసిద్ధ కళాకారుని, ప్రాణదాతను చూడగలుగు తున్నాము. ప్రపంచమందున్న సమస్తాశ్చర్య ములకు వెనుకనున్న గంభీర వ్యక్తియే దేవుడు. దీనికింక తిరుగులేదు. ఆకాశములు దేవుని మహిమను వివరించుచున్నవి. అంతరిక్షము ఆయన చేతిపనిని ప్రచురపరచుచున్నది యని దావీదు మహారాజు సత్యమునే పలికినాడు. అందువలననే బైబిలులోని మొదటి వచనమే “ఆది యందు దేవుడు భూమ్యాకాశములను సృజించెను” యని చెప్పుచున్నది. సమస్తము నకు కర్తయైన ఆ నిజ దేవుని మనము తెలుసు కొను నిమిత్తము యేసుక్రీస్తు ఈ లోకమునకు వచ్చెను. ఆ దేవుని చెంతకు మనము చేరవలెననిన మనము యేసుక్రీస్తునందు విశ్వాసముంచి, మన పాపముల విషయమై మారుమనస్సునొంది, ఆయన నామమును ఒప్పుకొని పాపక్షమాపణ నిమిత్తము బాప్తిస్మము నొందవలెను. అట్లు చేసి నిజ దేవుని నెరిగి ముక్తి నొందుట సాధ్యమగును.

- జాషువా గూటం

# సాతాను సవాల్ ! దేవుడున్నాడా?

## (Satan's Challenge : Is There a God?)

*Betty Burton Choate*



నేను పరుండినప్పుడు నాపై ఆయన తీసుకున్న జాగ్రత్తకు, ప్రేమతో నన్ను సంరక్షించినందుకు, నా జీవితంలో ప్రతి అక్కర తీరుస్తూ నాపై చూపుతున్న ఆదరణకు నేను ఉదయం నిద్రమేల్కొన్న వెంటనే దేవునికి హృదయపూర్వక కృతజ్ఞతలు చెల్లిస్తాను. "ఒకవేళ దేవుడున్నట్లయితే ఆయనను నీవు చూడలేదా? అనే పిచ్చి ఆలోచన నీ బుర్రలో పుడితే......... అప్పుడేమిటి? అని సాతాను నా మనస్సులో ఒక ఆలోచన కలిగించింది. స్వచ్ఛముగా, మనస్ఫూర్తిగా నేను ఆ సంఘటన గూర్చి అలా జరిగితే అప్పుడేమిటి అని ఆలోచించాను. నా మదిలో దానికి సమాధానం లేదు. దేవుని యెడల నాకు గల గాఢమైన ప్రేమ దీనితో హరించుకు పోయింది. నా జీవిత నావకు లంగరు లేకుండా పోయింది. నేను ఎటువైపు పయనిస్తున్నానో తెలుసుకోలేక పోతున్నాను. నా హృదయంలో నాకంటే ప్రముఖస్థానం మరెవ్వరికీ లేదు. నేటి భౌతిక అవసరతను మించిన అవస్యకత నాకేమీ కనిపించలేదు. ఎందుకనగా రేపు అనేది

భౌతికముగా లేకపోవచ్చు. శూన్యము, భయము, ప్రళయ భావన నా మనస్సులోని అణువణువున నిండిపోయింది. దేవుడు లేకపోతే అది చాలా భయంకర విషయం.

"ఏమి మిగలదు", నేను ఇప్పటికీ ఉన్నాను. ఈ లోకంలోని సవాళ్ళన్నీ ఇప్పటికీ ఉన్నాయి. వీటిలో ఒక యదార్థం తెలుసు కున్నాను. అదేంటంటే నాకు సహాయపడే వారు ఏ విధంగానైనా లేరని మనల్ని చూసి మనం భయపడటం కంటే గొప్పదేమీ లేదని తెలుసుకున్నాను. ఉన్నతులు, విశ్వాసము కోల్పోయిన వారు ఈ సృష్టిలో ఆత్మహత్యలు పరిష్కారం కాదని అద్భుతంగా తెలుసు కున్నాను. నీవు నీ చుట్టూ ఉన్న అద్భుత ప్రపంచంలోనే ఉన్నావు. భార్యను పోగొట్టు కోవడం, నీవు చూస్తున్న పిల్లల్ని కోల్పోవడం, లేక నాశనమైపోవడం చూడ్డాన్నిబట్టి ఒంటరితనం అనే ఆలోచన హటాత్తుగా తొలగిపోయింది. నాశనకరమైన విషయము ఏంటంటే నీవు ఎప్పుడూ చూడని నీ దేవుని కోల్పవడం. ఈ యదార్థ విషయాలు నీ హృదయములో ఉన్నట్లయితే సాతాను కుతంత్రాలు నీకు కలిగిస్తున్న అనుమానాలు పటాపంచలై పోతాయి. మానవుని అభివృద్ధి అంతటిలో మానవత్వానికి బయటి ఎదుగుదల కాదు గాని దేవుని యందు నమ్మకముంచుట ముఖ్యము. కానీ ప్రతి మానవుని ఆత్మ దేవుని సన్నిధి కోసం ఘోషిస్తోంది (కీర్తన 27:1-10).

నేటికీ కూడా లోకంలోని ప్రజలు రెండు తరగతులుగా ఉన్నారు. అల్ప సంఖ్యాకులు వారు దేవుని తృణీకరించువారు. సంఖ్యాపరంగా వారు ఎక్కువ సమస్యలను ఎదుర్కొంటున్నారు. (ప్రవర్తన ద్వారా ఉద్రేక పడటం ద్వారా). వీరిలో విశ్వాసుల కంటే ఆత్మహత్యలు చేసుకునేవారు ఎక్కువ. అధిక సంఖ్యాకులైన విశ్వాసులు దీనికి వ్యతిరేకంగా ఉన్నారు. వారు మనస్సాక్షి ప్రకారం జీవిస్తూ దేవుని ఉనికిని అంగీకరిస్తారు. వారు ఆయనను అర్థం చేసుకొంటూ ఆ మార్గంలో కోట్లకొలది మైళ్ళ ప్రయాణం చేస్తారు. అయితే వారి హృదయంలో దేవుడున్నాడు అనే స్థిరమైన అభిప్రాయం కలిగి వుంటారు.

ఇరువర్గాల మనస్సులు దేవునికి సంబంధించిన ఆలోచనలే. ప్రపంచములో వేరొక ఆలోచనకు తావేలేదు. దేవుడు లేకపోతే మనం ఎవరి పోలికలో నిర్మించ బడ్డాము? తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లల వలె మన ఆత్మలు ఎవరిని సంబోధిస్తున్నాయి? ఇది తరతరాల నుండి వస్తున్న సార్వత్రిక సత్యము. ఇది యదార్థము. నమ్మదగినది. సాతాను ఉన్నాడనే దానికి అనుమానం ఏమీ లేకపోయినను నేను వాన్నెప్పుడూ చూడలేదు.

ఎందుకనగా – మొదటి కారణం నేను అన్ని సందర్భాల్లోను పాపము, చెడు తనము, వినాశనం సాతాను క్రియలే అని తెలుసు కుంటున్నాను. రెండో కారణం సాతాను తంత్రాలను తెలుసుకోవడానికి మన మేధస్సుకు పరీక్ష పెట్టడంలేదు. గాని "మీ విరోధియైన అపవాది గర్జించు సింహమువలె ఎవరిని మ్రింగుదునా అని వెదుకుచూ తిరుగు తున్నాడు" (1 పేతురు 5:8) అని చెబుతున్నారు. దేవుడే మనలను హెచ్చరించి యున్నారు. సాతానుకు చిక్కకుండా విశ్వాసములో స్థిరపడుటకు దేవుడే మనలను కాపాడును. ఎందుకనగా దేవుడు యదార్థవంతుడు. దేవుడు మనలను ముందుగనే హెచ్చరించి నందున మన వాదన ఎప్పుడూ ఉన్నతంగానే ఉంటుంది.

ఈ కారణాలవల్ల లోకంలో సాతాను ఉన్నాడనే దానిని ప్రశ్నించవలసిన అవసరం లేదు. అది దేవునితో పోలిక ఏ విధంగాను సరిపోదు. మరియు దేవుడున్నాడనే దానికి సాతాను నిదర్శనం. దేవునికి విరోధియైన సాతానే మనకు ఎప్పుడూ దేవుని ఉనికిని గూర్చి అనుమానం కలిగించటానికి ప్రయత్నిస్తూనే ఉంటాడు.

"వాడు అబద్ధికుడును అబద్ధమునకు జనకుడునై యున్నాడు (యోహాను 8:44).

మా ప్రియ పరలోకపు తండ్రీ నీ యందు విశ్వాసముతో జీవించుటకు, నేను నడుచునప్పుడు, పండుకొనునప్పుడు, నిద్రించునప్పుడు నీ సజీవమైన రెక్కల క్రింద సంరక్షించు చున్నందుకు నీకు వందనములు.

– బెట్టీ బర్టన్ ఛోట్

## Nearness

I know not what Time is
  But by the ticking of a clock.
I know not what matter is
  But by feel of wood or rock.

And yet I live in Time
  And Things I feel and see,
And what I hear in Rhyme
  Is melody to me.

Yet things I do not see
  Or hear or taste or feel
Mean so much, so much to me;
  They are very, very real.

A goal beyond my reach,
  A dream I cannot hold,
Ideals toward which I stretch
  And Memory's perfect gold.

And so it is with God.
  I see Him not, nor hear,
Yet every moment of my life
  I know that He is near.

**- G.C. Brewer**

# క్రీస్తునందున్న దీవెనలు
## (Blessings in Christ)

*- J.C. Choate*

మానవులందరిని ఏదో ఒక రీతిగా దేవుడు దీవించుచునే యున్నాడు. గాలి, నీరు, ఆహారము, వస్త్రములు మొదలగు వందల కొలది అవుసరములను ఆయన మానవుల కనుగ్రహించుచున్నాడు: భక్తుడైన యాకోబు బైబిలునందు ఇట్లనుచున్నారు: "శ్రేష్ఠమైన ప్రతి యీవియు సంపూర్ణమైన ప్రతి వరమును పరసంబంధమైనదై, జ్యోతిర్మయుడగు తండ్రి వద్దనుండి వచ్చును; ఆయనయందు ఏ చంచలత్వమైనను గమనాగమనములవలన కలుగు ఏ ఛాయయైనను లేదు" (యాకోబు 1:17). "దేవుడు చెడ్డవారిమీదను, మంచి వారి మీదను తన సూర్యుని ఉదయింపజేసి, నీతిమంతులమీదను అనీతి మంతుల మీదను వర్షము కురిపించు చున్నాడు" అని క్రీస్తు పునరుద్ఘాటించెను (మత్తయి 5:45).

మరికొన్ని దీవెనలు దేవునికి లోబడు వారికి మాత్రమే ప్రత్యేకముగా యుంచ బడినవి. ఇవి ఆత్మీయ దీవెనలు, అవి క్రీస్తు నందు మాత్రమే దొరుకును. "మన ప్రభువైన యేసుక్రీస్తు యొక్క తండ్రియగు దేవుడు స్తుతింపబడునుగాక. ఆయన క్రీస్తునందు పరలోక విషయములో ఆత్మ సంబంధమైన ప్రతి ఆశీర్వాదమును మన కనుగ్రహించెను" అని అపో.పౌలు వ్రాసెను (ఎఫెసీ 1:3).

ఈ, ఆశీర్వాదములు క్రీస్తులోనే, కేవలము క్రీస్తులోనే దొరుకుచున్న యెడల, ఒకడు క్రీస్తునందు ప్రవేశించుట యెట్లు? అనే ప్రశ్న ఉద్భవించును. లేఖనములలో రెండు వచనములు దీనికి జవాబిచ్చుచున్నవి. మొదటిది రోమా 6:3: "క్రీస్తు యేసులోనికి బాప్తిస్మము పొందిన మనమందరము ఆయన మరణములోనికి బాప్తిస్మము పొందితిమని మీరెరుగరా?". రెండవది గలతీ 3:26,27: "యేసుక్రీస్తునందు మీరందరు విశ్వాసము వలన దేవుని కుమారులై యున్నారు. క్రీస్తులోనికి బాప్తిస్మము పొందిన మీరందరు క్రీస్తును ధరించుకొని యున్నారు".

దీనినిబట్టి ఒకడు దేవునికి విధేయుడై నప్పుడు సమస్త ఆత్మీయాశీర్వాదములు కలిగియున్న క్రీస్తులో ప్రవేశించునని మనము గ్రహించుకొనగలము. క్రీస్తులోనికి ప్రవేశించకుండా ఒకడు దేవునికి విధేయుడు కాజాలడు. బాప్తిస్మము లేకుండా ఎవడు

క్రీస్తులో ప్రవేశింపజాలడు. ఈ యాశీర్వాదములను పొందుమార్గము ఇది ఒకే ఒక్కటి మాత్రమే. 'క్రీస్తునందు' అనుపదము ఒకడు ప్రవేశించు పరిస్థితిని సూచించుచున్నది. ఇది రక్షించబడిన స్థితి, క్రీస్తు యొక్క ఆత్మీయ శరీరమగు సంఘములో యున్న స్థితి (2 కొరింధి 5:17, కొలస్స 1:18, ఎఫెసీ 1:22, 23).

దేవుడు తన ప్రజలకు దాచియుంచిన దీవెనలన్నియు ఇక్కడ దొరుకును. అవి క్రీస్తులోనేగాని ఆయనకు వెలుపల లేవు. దేవునికింకను లోబడనివారు వాటిని పొంద జాలరు. వారు పొందగలిగిన యెడల ఆయనకు విధేయత చూపించవలసిన కారణమే లేదు. అయితే సాధారణముగా మనుష్యులు ఈ లోకములో పొందు దీవెనల కన్న దేవుడు తన ప్రజలను ఎక్కువ దీవించెదనని వాగ్దానము చేసెను. అయితే క్రీస్తునందున్న కొన్ని ఈ ఆత్మీయాశీర్వాదము లేవి?

**1. క్రీస్తునందు క్షమాపణ :** "దేవుని కృపా మహదైశ్వర్యమును బట్టి ఆ ప్రియుని యందు ఆయన రక్తమువలన మనకు విమోచనము, అనగా మన అపరాధములకు క్షమాపణ మనకు కలిగియున్నది" (ఎఫెసీ 1:7).

**2. క్రీస్తునందు పరిశుద్ధాత్మయను వరము :** "మీరు మారు మనస్సు పొంది పాప క్షమాపణ నిమిత్తము ప్రతివాడు యేసు క్రీస్తు నామమును బాప్తిస్మము పొందుడి; అప్పుడు మీరు పరిశుద్ధాత్మ అను వరమును పొందుదురు" (అపొ.కా. 2:38).

**3. క్రీస్తునందు సజీవులుగా చేయబడుట :** "ఆదాము నందు అందరు ఏలాగు మృతి పొందుచున్నారో, ఆలాగుననే క్రీస్తునందు అందరు బ్రదికింపబడుదురు" (1 కొరింధి 15:22).

**4. క్రీస్తునందు నూతన సృష్టియగుట:** "ఎవడైనను క్రీస్తునందున్న యెడల వాడు నూతన సృష్టి: పాతవి గతించెను, ఇదిగో క్రొత్తవాయెను" (2 కొరింధి 5:17).

**5. క్రీస్తునందు అందరు సమానులే:** "ఇందులో యూదుడని గ్రీసు దేశస్థుడని లేదు, దాసుడని స్వతంత్రుడని లేదు, పురుషుడని స్త్రీ అని లేదు, యేసుక్రీస్తునందు మీరందరూ ఏకముగా ఉన్నారు" (గలతీ 3:26).

**6. ప్రార్థించు తరుణము క్రీస్తు నందున్నది :** "దేవుడు పాపుల మనవి ఆలకింపడని యెరుగుదుము; ఎవడైనను దైవ భక్తుడై యుండి ఆయన చిత్తము చొప్పున జరిగించిన యెడల ఆయన వాని మనవి

ఆలకించును" (యోహాను 9:31).

**7. క్రీస్తునందున్న వారితో ఆయన సదాకాలము ఉందునని వాగ్దానము చేసెను:** "ఇదిగో నేను యుగ సమాప్తివరకు సదా కాలము మీతో కూడ ఉన్నానని వారితో చెప్పెను" (మత్తయి 28:20).

**8. క్రీస్తునందు నిరీక్షణ యున్నది :** "మీ ప్రయాసమును మన ప్రభువైన యేసు క్రీస్తునందలి నిరీక్షణతో కూడిన మీ ఓర్పును, మేము మన తండ్రియగు దేవుని యెదుట మానక జ్ఞాపకము చేసికొను చున్నాము" (1 థెస్స 1:3).

ప్రభువుతో కలిగిన నూతన సంబంధములో మనకు లభించు ఆశీర్వాదములలో ఇవి కొన్ని మాత్రమే. నీవు క్రైస్తవుడవు కాని యెడల నీవేమి పోగొట్టు కొనుచున్నావో నీకు తెలియదు. క్రైస్తవునికి భౌతిక ఆశీర్వాదములే గాకుండా ఆత్మీయాశీర్వాదము లన్నియు లభించును. క్రీస్తునందు అతడున్నాడు. వాటితో అతడు భాగ్యవంతుడు. నీవు దేవునికి లోబడి అట్టి యాశీర్వాదము లన్నియు దొరుకు క్రీస్తులో ప్రవేశించిన యెడల వాటిని నీవుకూడా పొందగలవు (మార్కు 16:16; అపో.కా. 2:47, ఎఫెసీ 1:22, 23; ఎఫెసీ 1:3).

- జె.సి. ఛోట్

# Are all good people children of God?

A man dies. He has been a considerate husband, a kind father, a helpful neighbor, a model citizen. His associates call him 'good', and they consider him acceptable in god's sight, a child of God.

But is our *human goodness* enough to wipe away our sins and to qualify us to be called children of God?

The Bible explains, "There is *none* righteous, no, not one" and "*All* have sinned and fallen short of the glory of God." (Romans 3:10,23)

Jesus warned: "Not everyone who says to Me, 'Lord, Lord,' shall enter the kingdom of heaven, but *He who does the will of My Father in heaven."* (Matthew 7:21)

So, even though obedience to God will result in moral and spiritual goodness, it is not our *human goodness* which makes us a child of God, but rather it is *faith in God and obedience to His will.* Jesus said, "...unless one is born again, he cannot see the kingdom of God." (John 3:3) Only God can save us; deeds of human goodness, alone, are not enough.

**Next : Who created evil?**

# పాపము చేయు ధ్వంసము

## (Sin's Devastation)

- John Stacy



నేటి లోకంలో గొప్ప ధ్వంసము చేయునదేమిటి? గల్ఫ్ దేశాలలో యుద్ధం వస్తే గొప్ప విధ్వంసము జరుగుతాదని కొందరంటారు. మరికొందరు యూరప్‌లో జరుగుచున్న జాతి పరమైన ఘర్షణ వలన ధ్వంసము జరుగు తాదనుకొంటారు. ఇంకా కొందరు ప్రపంచ ఆర్థిక పరిస్థితిని జాగ్రత్తగా గమనించు చున్నారు. చాలామంది నేరములను, జాతి వివక్షతలను, పేదతనమును, నిరుద్యోగమును చివరకు ఇరాక్‌లోని పరిస్థితిని చూపిస్తారు.

అయితే నేటి అతిపెద్ద సమస్య, నేడు మనం ఎదుర్కొను గొప్ప వినాశకరమైన సమస్య పాపము అని నేను చెబుతాను! పాపము విచ్చలవిడిగా తిరుగు తుఫాను వంటిది! నిజంగా పాపము ఈ లోకానికి

పట్టిన కొరుకు పుండు వంటిది. అది దాని ముందున్న దానినంతటినీ కొట్టుకొనిపోవు గొప్ప కెరటం వంటిది. పాపమును మరింత సూక్ష్మంగా పరిశీలించి, అది ఎందుకు ఈ లోకంలో గొప్ప విధ్వంసము కలుగజేయు నట్టిదో తెలుసుకొందము.

మొదటగా మనం పాపమును నిర్వచించాలి. 'గురి తప్పిపోవుట' అని పాపము అనుమాటకు అక్షరార్థము. "ఆజ్ఞాతిక్రమమే పాపమని" 1 యోహాను 3:4 చెప్పుచున్నది. "సకల దుర్నీతియు పాపమని" 1 యోహాను 5:17 చెప్పుచున్నది. "మేలైనది చేయనెరిగియు, ఆలాగు చేయని వానికి పాపము కలుగునని" యాకోబు 4:17 చెప్పుచున్నది. "విశ్వాసమూలము కానిదేదో అది పాపమని" పౌలు రోమా 14:23లో వ్రాసెను. గనుక దేవుడు నిషేధించిన దానిని చేయునప్పుడు మనం పాపము చేయుదుము. మనం చేయవలసినది చేయకుండినప్పుడు పాపము చేయుదుము. సరియైనది చేయక పోవడం, విచ్చలవిడిగా ప్రవర్తించడం పాపము. మనస్సాక్షిని అతిక్రమించడం పాపము. అయితే బైబిలు ప్రకారము నడిపంపబడే మనస్సాక్షియే క్షేమకరమైన మార్గదర్శి యగును.

రెండవదిగా, మన భౌతికకాయంపై పాపము పాపము చేయు ధ్వంసాన్ని గమనించుదాం. ఆదాము హవ్వల పాపము వలన స్త్రీలు గొప్ప వేదనతో పిల్లలను కనుచున్నారు. వారి పాపము వలన పురుషులు కష్టపడి చెమటోడ్చి పనిచేయకపోతే కడుపు నిండదు (ఆది. కా. 3:16-19).

త్రాగుడు మన శరీరంలో గొప్ప విధ్వంసాన్ని కలుగుజేస్తాది. "మద్యముతో మత్తులై యుండకుడి" యని మనకు చెప్ప బడింది (ఎఫెసీ 5:18). మత్తులై యుండుట (మత్తత) శరీర కార్యమునకు సంబంధించినది. దేవుని రాజ్యములో ప్రవేశించకుండా అది మనలను ఆంటక పరుస్తాది (గలతీ 5:19-21). 1 కొరింధీ 6:9-10ని కూడా చూడుము. త్రాగుడుకు లోనైన వారిలో 50 శాతం త్రాగే తల్లిదండ్రుల పిల్లలే, త్రాగుడు నేటిలోకంలో ప్రప్రథమ సమస్యయై యున్నది. అమెరికాలోనే ఒక కోటి మంది త్రాగేవారున్నారు. ఇంకో కోటిమంది దానికి అలవాటుపడుచున్నారు. రోడ్లమీద జరిగే ప్రమాదములనేకములకు త్రాగుడే కారణం. అది కాలేయమును నాశనం చేయును. ఆత్మహత్యకు దారి తీయును. దానివలన అనేక కుటుంబాలు నాశనమయ్యాయి. లక్షలాది గృహాలు ఛిన్నాభిన్నమయ్యాయి.

జారత్వము వలన శరీరము నాశనం అవుతాది. లైంగిక సంబంధవ్యాధులు,



ఎయిడ్స్ అను వ్యాధి ఈ లోకంలో ఘోరంగా ప్రబలియున్నాయి. ఈ రోగములు ఒకని శరీరాన్ని, గృహాన్నీ కూడా నాశనం చేస్తాయి. పాపము వలన అనేకమంది గర్భ విచ్ఛిత్తికి పాల్పడుచున్నారు. వ్యభిచారము, ఏకలైంగిక సంపర్కము (Homosexuality) నానాటికి ప్రబలుచున్నవి. అయితే దేహము జారత్వము నిమిత్తము కాదని బైబిలు చెప్పుచున్నది (1 కొరింథీ 6:13). క్రైస్తవులు జారత్వమునకు దూరముగా పారిపోవాలని హెచ్చరించబడి యున్నారు (1 కొరింథీ) 6:18). జారత్వము, అపవిత్రత, కాముకత్వము, వ్యభిచారము మొదలుగనవి శరీర కార్యములు. వాటిని అభ్యసించువారు దేవుని రాజ్యమును స్వతంత్రించుకొనరు (గలతీ 5:19-21). జారత్వము ఒకని ఆత్మను నాశనం చేసేస్తాది (సామె 6:32; ప్రక 21:27). హృదయశుద్ధి గలవారే దేవుని చూస్తారు (మత్త 5:8). పరిశుద్ధత లేకుండా ఎవడును దేవుని చూడనేరడు (హెబ్రీ 12:14).

తిండిబోతుతనము శరీరమునకు నాశనం కలుగజేస్తాది. కొందరు మితిలేని తిండి తిని తమ బరువును శరీరాన్ని అమితంగా పెంచుకొన్న వారున్నారు. తమ చేతులతో తామే గొయ్యి తీసుకొనుచున్నారు. తమ ఆత్మల వినాశనానికి తామే కారకులు. క్రైస్తవులు ఆశానిగ్రహము గలవారై యుండాలి (గలతీ 5:22, 2 పేతురు 1:6, ఫిలి 4:5).

మాదకద్రవ్యాలు శరీరమునకు నాశనం కలుగజేస్తాయి. మాదకద్రవ్యాల కలవాటు పడినవారి వలన అనేక నేరములు జరుగుచున్నాయి. మన శరీరములను దేవుని కొరకు వినియోగించాలి (1 కొరింథీ 6:13). మన శరీరములను సజీవయాగముగా దేవునికి సమర్పించుకోవాలి (రోమా 12:1). క్రైస్తవులు దేనికీ బానిసలు కాకూడదు. అయినను కొందరు మత్తుమందులకు మాదక ద్రవ్యాలకు బానిసలవుచున్నారు. ఎంత విచారము! క్రీస్తుతో మన జీవితాలను నింపుకోవాలి. ఆయన మాత్రమే మనకు యధార్థమైన శాశ్వత శాంతినీయగలడు (యోహాను 14:27).

ఆత్మహత్యల వలన కలుగు వినాశము ఇంతా అంతా కాదు. అమెరికాలోనే

ంవత్సరానికి యాభైవేలమంది ఆత్మహత్యకు
ాల్పడుచున్నారు. అమెరికాలో అది గొప్ప
ారణకారణమై యున్నది. కాలేజి విద్యార్థులు
యౌవనస్థుల మరణ కారణములలో అది
ండవది. నరహత్య ఎప్పుడైనా పాపమే.
త్మహత్య స్వీయహత్యే (రోమా 13:9, నిర్గ
0:13).

విగ్రహారాధన వలన మానవ
ీరానికి కలిగే వినాశనము కూడా గొప్పది.
్రహారాధన చేయువారు తమ శరీరములు
ోసికొందురు, దవడలలో నుండి నాలుకల్లో
ుంచి చాకులు గుచ్చుకొందురు, ముండ్ల
ీద నడుదురు, రక్తమును కార్చుదురు. తమ
రీరములను అవమానపర్చుకొందురు.

ఈ రీతిగా మానవ శరీరముపై
ాపము కలుగజేయు నాశనాన్ని గూర్చి
ంతైనా మనం చెప్పుకోవచ్చును. అయితే
ూడవదిగా, ఒకని మనస్సుపై పాపము
కలుగజేయు నాశనాన్ని గమనించుదాం.

"దేవుడు లేడని బుద్ధిహీనులు తమ
హృదయములో అనుకొందురు" అని బైబిలు
ెప్పుచున్నది (కీర్తన 14:1). ఒకడు దేవుడు
ేడని భావిస్తే, అతని హృదయాన్ని పాపం
ఆక్రమించుకొన్నదని చెప్పుకోవచ్చును. యేసు
కన్యకు జన్మించారని, మృతులలోనుండి తిరిగి
లేచారని, బైబిలు పరిశుద్ధాత్మావేశ లిఖిత
గ్రంధమని ప్రజలు కాదన్నప్పుడు వారి
హృదయాలను పాపం జయించేసిందని
మనకు తెలుసు. బైబిలులోని అద్భుతములను,
యేసు యొక్క దైవత్వాన్ని ప్రజలు
నిరాకరించినప్పుడు వారి మనస్సులు పాపము
వలన బలహీనపర్చబడ్డాయని మనం
ఎరుగుదుము. ఈ లోకంలో ప్రతి
పదిమందిలో ఒకడు మానసిక రోగియని
చెప్పబడింది. ఇదంతయు పాపఫలితమే.
"కీడు మేలనియు మేలు కీడనియు చెప్పుకొని,
చీకటి వెలుగనియు వెలుగు చీకటనియు
ఎంచుకొను వారికి శ్రమ" యని బైబిలు
చెప్పుచున్నది (యెషయా 5:20). నేడు మనం
చేస్తున్నది అదే. మన దేశం విషయంలో
ఇదెంత విచారమో! మర్త్యులైన మానవుల
తలంపులను పాపము తారుమారు చేసేసింది.

నాల్గవదిగా పాపము మానవుల
ఆత్మలకు వినాశము కలుగుజేస్తాది. "విశ్వాస
ఘాతకుల మార్గము కష్టము" అని బైబిలు
చెప్పుచున్నది (సామె 13:15). "దౌష్ట్యమును
విత్తువాడు కీడును కోయును" (సామె 22:8).
గాలిని విత్తువారికి ప్రళయవాయువు కోత
యగును (హోషేయ 8:6). పాపము చేయు
వాడే మరణము నొందును (యెహెజ్కేలు
18:20). పాపము వలన వచ్చు జీతము
మరణము (రోమా (6.23). పాపము
పరిపక్వమై మరణమును కనును (యాకోబు

1:15). పాపములో మరణించువారు యేసుతో పరలోకములో యుండలేరు (యోహాను 8:21, 24). పాపములో జీవించు వారు నిత్యజీవమునకు పాత్రులు కారని తమకు తామే తీర్పు తీర్చుకొందురు (అపొ.కా. 13:46).

అందుకే "నశించిన దానిని వెదకి రక్షించుటకు మనుష్య కుమారుడు వచ్చెనని" యేసు చెప్పెను (లూకా 19:10). పాపములో బడి నశించిన వారిని గూర్చి ఆయన చెప్పెను. లేఖనముల ప్రకారము క్రీస్తు మనపాపముల నిమిత్తము మృతి బొందెను (1 కొరింథీ 15:3). తండ్రియైన దేవుడు మనందరి దోషములను ఆయన మీద మోపెను (యెషయా 53:6). అపవాది యొక్క నరకము నుండి మన ఆత్మలను రక్షించుటకుగాను ఆయన అట్లు చేసెను.

చివరిగా పాపము దేవుని కృంగ దీయును. అది దేవుని గాయపరుచును. దేవునికి వ్యతిరేకముగా జరుగునదంతా పాపమే. యోసేపు పోతీఫరు భార్య వేసిన వలనుండి పారిపోయాడు. "నేనెట్లు ఇంత ఘోరమైన దుష్కార్యము చేసి దేవునికి విరోధముగా పాపము కట్టుకొందునని" అతడామెతో అన్నాడు (ఆది 39:9). క్రీస్తు దమస్కు మార్గమున సౌలుతో, "సౌలా, సౌలా నీవేల నన్ను హింసించుచున్నావని" పలికెను (అపొ.కా. 9:4). సౌలు సంఘమును హింసించు చుండెను. గాని నిజానికి అతడు క్రీస్తును హింసించుచుండెను. అతడు మన ప్రభువుకు వ్యతిరేకముగా పాపము చేసెను. మన సహోదరుని బలహీన మనస్సాక్షిని నొప్పించుట వలన ఆ సహోదరునికి వ్యతిరేకముగా పాపము చేయువారగుదుమని 1 కొరింథీ 8:12 చెప్పుచున్నది.

పరిశుద్ధాత్మను దుఃఖ పరచడం గూర్చి పౌలు చెప్పాడు (ఎఫెసీ 4:30). మనం ఆత్మను ఆర్పవచ్చని అతడు చెప్పాడు (1 థెస్స 5:19). మనం ఆత్మను తిరస్కరించగలము (హెబ్రీ 10:29). ఈ లేఖనములను బట్టి మనం దేవునికి వ్యతిరేకముగా పాపము చేయుదుమని తెలిసికొని యున్నాము.

పాపము ధ్వంసము చేయును. భౌతికముగా, మానసికముగా, ఆత్మీయముగా అది ధ్వంసము చేయును. మనలను పాపము నుండి నిత్య నరకము నుండి రక్షించడానికి సమస్తమును చేసిన దేవుని హృదయమును అది గాయపరుచును. పెట్రోలుతో నిండియున్న గదిలో అగ్గిపుల్లలతో ఆడుకొనుట ఎట్లో పాపముతో చెలగాటము లాడుట అట్లేయగును. ఇప్పుడో మరొకప్పుడో నీవు గాయపరచబడుట తథ్యము!

- జాన్ స్టేసి

# నవ్వుచున్న దేవుడు
## (A GOD WHO LAUGHS)

*- OLDEN COOK*

> భయభక్తులు కలిగి యెహోవాను సేవించుడి.
> గడగడ వణకుచు సంతోషించుడి. (కీర్తన 2:11)

భక్తి హీనులైన భూరాజులు దేవుని గూర్చి చేసిన ఆలోచన ప్రజలను గూర్చి చేసిన రహస్యమైన తలంపులను గూర్చి దావీదు మహారాజు కీర్తనల గ్రంథం రెండవ అధ్యాయంలో వివరిస్తున్నాడు. వారు తాము చాలా బలవంతులమని గర్వపడుతున్నారు. కానీ తర్వాత వచనాలు చదివితే దావీదు రచన ఈ విధంగా కొనసాగుతుంది. "ఆకాశమందు ఆశీనుడగువాడు నవ్వు చున్నాడు. ప్రభువు వారిని చూచి అపహసించు చున్నాడు" (కీర్తన 2:4).

సంఘం ప్రారంభమైన తొలి దినాలలో విశ్వాసుల్ని అప్పటి రోమన్ చక్రవర్తులు ఎంత కిరాతకంగా హింసించేవారో తెలిస్తే ఒళ్ళు గగుర్పొడుస్తుంది. డబ్ల్యు. ఎస్.పర్మిర్ అనే స్కాలర్ తన పరిశోధన గ్రంథంలో దారుణ హింసలకు గురైన 30 మంది అధికారులను గురించి వివరించాడు.

అందులో ఒకాయన చిత్రహింసలకు తాళలేక పిచ్చివాడైపోయాడు. ఇంకొక వ్యక్తిని సొంత కొడుకే హతమార్చే పరిస్థితి కల్పించారు. మరొకాయనకైతే రెండు కళ్ళకూ చూపు లేకుండా చేశారు. ఒకర్ని నీటిలో ముంచి ఊపిరాడకుండా చేసి చంపారు. ఒకాన్నయితే బంధించి అతి కర్కోటకంగా కాల్చి చంపేశారు. ఇద్దరు ఆత్మహత్య చేసుకున్నారు. ఐదుగుర్ని రాజకీయంగా హతమార్చారు. హింసలను భరించలేక ఐదుగురు పిచ్చెక్కి పోయారు. ఎనిమిదిమంది యుద్ధంలో చనిపోయారు.

యుద్ధంలో చనిపోయిన ఎనమండు గురిలో అపోస్టేట్‌గా పేరొందని జూలియన్ కూడా ఉన్నాడు. జూలియన్ యుద్ధంలో మరణించిన తన ఆత్మీయ విశ్వాస జీవితంలో సాధించిన విజయానికి గుర్తుగా తన కత్తి మొనను ఆకాశంవైపు చూపుతూ ఉంచాడు. తాను గలలీయుడని పిలుచుకొనే దేవుని కుమారునికి గుర్తుగా ఇలా చేస్తూ వుండేవాడు. అతడు యుద్ధంలో గాయాలపాలై తాను చనిపోతానని తెలిసిన తర్వాత కూడా

గలిలీయానే గెలిచాడు గెలిచాడు అని బిగ్గరగా అరిచాడు.

తనపట్ల వ్యతిరేకత చూపేవార్ని తన గురించి రహస్యమైన ఆలోచన చేసేవార్ని చూసి దేవుడు నవ్వుతున్నాడు. అంటే అది మామూలు నవ్వుకి సంబంధించిన విషయం కాదు. దావీదుమనతో ఆ విషయం చెప్పడం అందరికీ మంచిది. "ఆయన కోపము త్వరగా రగులుకొనును. కుమారుని ముద్దుపెట్టు కొనుడి, లేనియెడల ఆయన కోపించును. అప్పుడు మీరు త్రోవతప్పి నశించెదరు. ఆయనను ఆశ్రయించువారు ధన్యులు" (కీర్తన 2:12). క్రీస్తుకోసం మనం ఇప్పుడు ఏం చేస్తున్నామనే దానిని బట్టి దేవుడు మనకు ఏం చేస్తున్నాడో అనేది ఆధారపడి ఉంటుంది.

దేవుడు తన సింహాసనం పైనుండి అందర్నీ ఏక రీతిగా పరిపాలిస్తున్నాడు.

ఆయన గొప్పవారికిని దీనులకును న్యాయము తీర్చును.

ఆయన చిత్తానికి విరుద్ధంగా నడుచు కొనువారెవరైనా

ఆయన నీతి దండనకు గురి కావలసిందే.

- ఓల్డెన్ కుక్

# No Time

I knelt to pray, but not for long,
I had too much to do.
Must hurry off and get to work,
For bills would soon be due.

And so I said a hurried prayer,
And jumped up from my knees;
My Christian duty now was done,
My soul could be at ease.

All through the day I had no time
To spread a word of cheer.
No time to speak of Chirist to
friends -
They 'd laugh at me I fear.

No time, no time, too much to do,
That was my constant cry.
No time to give to those in need;
At last twas time to die

And when before the Lord I came,
I stood with downcast eyes;
Within His hands He held a book,
It was the "Book of Life."

God Looked into His Book and said,
"Your name I just can't find.
I started once to write it down-
But you never took the time...."

- Selected

# అంగీకారం - సామర్థ్యం
## WILLING AND ABLE

*Ancil Jenkins*



తప్పిపోయిన కుమారుడు దూరంగా ఎందుకుండిపోయాడు? (లూకా 15: 11-32). పలు విషయాలు అతనిని ప్రభావితం చేసి ఉండవచ్చు.

తన తండ్రి దగ్గరకు తిరిగి రావాలన్న కోరిక ఉన్నప్పటికీ అతనిలో అహంకార (గర్వం) పాళ్ళు ఎక్కువై అందుకు అడ్డుతగిలి ఉండవచ్చు. ఒకవేళ తన ఆలోచన తన తండ్రి దృష్టిలో సరియైనది కాదనే అనుమానం అతని మనసు మూలల్లో ఎక్కడో దాగి ఉండాలి. తన మస్తిష్కంలో ఎన్నో తర్జన భర్జనలైన మీదట అన్నిటికంటే తండ్రి ఇంట్లో దాసునిగానైనా పనిలో కుదరటమే సరైన నిర్ణయం అని పించింది. తండ్రి పరుగెత్తుకొని వచ్చి తన మెడమీద పడి ముద్దుపెట్టి ఆహ్వానిస్తాడని తాను ఊహించలేదు. తన తండ్రి అంత గొప్ప ప్రేమను వ్యక్తం చేస్తాడని అనుకోలేదు.

అలాగే దేవుని పట్ల మన ఊహకూడా సరిగా లేదా? దేవుని ఉద్దేశాన్ని ఆయన ప్రణాళికను పోల్చగలిగితే దేవునితో మనకు మరింత సన్నిహిత సంబంధం ఏర్పడగలదని అనుకోవడం సమంజసమే కదా! దేవుని శ్రేష్టమైన దృక్పథాన్ని ఎలా తెలుసుకోగలం? 'నన్ను చూచినవాడు

తండ్రిని చూచి యున్నాడు. కనుక తండ్రిని మాకు కనపరుచుమని యేల చెప్పుచున్నావు?' (యోహాను 14:9) అని యేసు చెప్పారు. కాబట్టి దేవుడు ఎటువంటివాడో తెలుసు కోవాలంటే మనం యేసువైపు చూద్దాం.

దేవుని స్వభావాల్లో ప్రధానంగా నిస్సహాయతను, గుండె చెదిరినవారిని ఆదరించడం అనే రెండు లక్షణాలను యేసు ప్రభువులో మనం చూడగలం. దెయ్యము పట్టిన బాలుని తండ్రి 'ఏమైనా చేయగలిగితే మాపై కనికరపడి మాకు సహాయము చేయమని' యేసుని వేడుకొన్నాడు. అందుకు యేసు 'నమ్ముట నీవలనైతే నమ్మువానికి సమస్తమును సాధ్యమని చెప్పారు' (మార్కు 9:22-23). ఆ బాలుని తండ్రికి గల విశ్వాసాన్ని బట్టేకదా యేసు 'నమ్మువానికి సమస్తము సాధ్యమే' అని వాగ్దానం చేశారు?

మనం అడిగిన దానికన్నా మన ఆలోచనకన్నా ఎన్నోరెట్లు ఎక్కువగా మేళ్ళను అనుగ్రహించగల వాడు మన దేవుడు. మనలో కార్యసాధకమైన తన శక్తి చొప్పున మనము అడుగు వాటన్నికంటెను ఊహించువాటన్నిటికంటెన్ను అత్యధికముగా చేయగలశక్తి గల దేవునికి (ఎఫెసీ 3:20) అని వ్రాయబడిన దానిని బట్టి అటువంటి శక్తి ఆయనకు మాత్రమే కాక ఆయనయందు విశ్వాసముంచిన మనకుకూడా ఉంటుంది. ఆయనను తెలుసుకుంటే మన జీవితాలు మార్పు చెందడం గమనించగలం.

ఆయనలోని శక్తిని మానవులకోసం వియోగించాలని ఆయన ఉద్దేశం! ఒక కుష్టువాడు ఆయన యొద్దకు వచ్చి ఆయన యెదుట మోకాళ్ళూని-నీకిష్టమైతే నన్ను శుద్ధునిగా చేయగలవని ఆయనతో చెప్పి ఆయనను వేడుకొనగా ఆయన కనికరపడి, చెయ్యిచాపి వానిని ముట్టి - నాకిష్టమే, నీవు శుద్ధుడవు కమ్మని వానితో చెప్పెను. వెంటనే కుష్టురోగము వానిని విడిచెను. గనుక వాడు శుద్ధుడాయెను (మార్కు 1:40-42).

హృదయం లేనివారు ఎవరంటే తనలో శక్తి ఉండి కూడా ఇతరులకు మంచి జరగడానికి ఆ శక్తి ఉపయోగించేందుకు ఇష్టపడనివారు. ఇంకోరకం మనుషులు ఉంటారు. వారు ఇతరులకు సహాయపడాలనే జాలి గుణం ఉంటుంది. కాని వారిలో అవి క్రియారూపంగా రూపుదిద్దుకోదు. జాలిగుణం కలిగి ఉండటం మాత్రం కాదు గాని అది చేతల్లో చూపించడం ప్రాముఖ్యమైనది. మానవులకు మేలు చేసే సామర్థ్యం, అందుకుతగ్గ అంగీకారం ఈ రెండు లక్షణాలు దేవుని శక్తికి నిదర్శనాలు. అందుకై దేవునికి మనం కృతజ్ఞతలు చెల్లించుదాం!

- ఏన్సిల్ జెన్‌కిన్స్

# యేసులో నీకు నచ్చనిది ఏదైనా ఉందా?

## (Is there Anything about Jesus that you Don't like?)

*- Jack Harriman*

నాకు తెలుసు – మీరు పరిశీలించిన
ందరు మతసంబంధమైన వ్యక్తులు మీకు
చ్చరని. బహుశా నేను కూడా. కానీ
ేసంటే నాకిష్టం. నాకు నచ్చనిది ఏదీ
యన ఎప్పుడూ చెప్పినట్లు గాని చేసినట్లు
ని దాఖలాల్లేవు.

ఆయన బోధనలు ఆచరసాధ్యం
నివేమీ కావు. హాస్యాస్పదమైనవి
ంతకంటే కావు. ఆయనలో అహంకారం
ని గర్వం గాని మచ్చుకైనా కనిపించవు.
యన ధనవంతులను అక్కున చేర్చుకొని
రిద్రులను పారద్రోలలేదు. ఆఖరికి ఆయన
త్రువు కూడా ఆయనలో వేషధారణ
ాపోక్రసీ) వుందని ఆరోపించలేదు. ఆయన
కోసం జీవించలేదు. అది నాకు నచ్చింది.
యన చేసిన అద్భుత కార్యాలను ఎప్పటి
ప్పుడు రాసి భద్రపరిచే అనుచరుణ్ణి కూడా
యన తయారుచేసుకోలేదు. కేవలం తన
ప్పతనాన్ని ప్రదర్శించుకొనే హంగామా ఏదీ
ూడా ఆయన చెయ్యలేదు. అది నాకు
చ్చింది.

వ్యాధి బాధలతో వున్న ప్రజలపట్ల
యన చాలా కనికరం చూపాడు. రోగులను
స్వస్థత పరుచుట, దిక్కులేనివారిని ఆదరించుట, గుడ్డివారికి చూపు, మూగవారికి మాట ఇచ్చుట, ఆయా కుటుంబాల్లో ఒంటరిగా వున్నవారిని ఆదుకొనుట, చనిపోయినవారిని లేపుట వంటి అద్భుతమైన క్రియలు ఆయనను కరుణామయునిగా ప్రజలు వర్ణించుకోడానికి కారణాలుగా పేర్కొనవచ్చు. ఆయన సర్వశక్తిమంతుడు గానీ ఏనాడు కూడా తన సొంత అవసరం కోసం గానీ తన సౌఖ్యం కోసం గానీ ఆ శక్తిని ఉపయోగించలేదు. అది నాకు కూడా నచ్చింది. ఆయనలో అహంకారం ఏమాత్రం లేదు. అహంకారంతో నిండిపోయిన ఆ సమాజంలో అణుమాత్రం కూడా ఇహలోక మాలిన్యం అంటకుండా తన వ్యక్తిత్వాన్ని పెంచుకోవడం ఆయనకు ఎలా సాధ్య పడిందో నాకు తెలియదు. కాని అందుకే నాకు మరింత నచ్చాడాయన.

యేసయ్య హృదయాన ఏకోశానా కూడా ప్రతీకారం అనేది లేదు. ఆయన యూదులపై ఎప్పుడూ కోపోద్రిక్తుడు కాలేదు. తనను సిలువకు అప్పగించే సమాజంతో యేసు ఎవరో తెలియదని బొంకిన పేతురు

వైపు కూడా ఆయన అసహ్యంగా చూడలేదు... కానీ ఆ చూపులు కూడా పేతురుకు ప్రయోజనకరంగా ఉన్నాయి. 'తండ్రీ వీరేమి చేయుచున్నారో వీరెరుగరు దయతో వీరిని క్షమించు". ఆయనలో ఎందుకింత సహనమో నాకైతే అర్థం కాదు. కానీ అది నాకు చాలా నచ్చింది. అందుకే ఆయనంటే నాకు ఇష్టం. ఆయన పరిపూర్ణమైన నీతిమంతుడు. ఆయన సత్యాన్నే బోధించారు. సంపూర్ణ సత్యాన్ని ప్రకటించారు. సత్యము తప్ప మరేదీ ఆయన మాట్లాడలేదు. అది ఆయనను బాధించినా హింసలకు గురి చేసినా సత్యాన్ని విడనాడలేదు.

యేసులో దైవత్వము వుంది. ఆయన దైవకుమారుడు. అయినప్పటికీ ఆయన ఈ భూమ్మీద మామూలు మానవుడిగా నిరాడంబరంగా జీవించాడు. నీ దృష్టికి నీకు తెలిసిన మానవునిగా ఆయన మాటలలోగాని క్రియలలోగాని ఏదైనా దోషపూరితమైన వ్యాఖ్య లేదా ఆకర్షణీయమైన విషయం ఏదైనా వుందా? ఓహ్. ఆయనను నేనెంతగా ఇష్టపడుతున్నానో! మరి నువ్వో!

- జేక్ హేరిమన్

# "There is One Body"

**Perry N. Hall**

The one body, of which the apostle Paul speaks in Ephesians 4:4, is the one church, or kingdom, founded by Jesus Christ (Ephesians 1:22-23; Colossians 1:18). Christ is the Savior of the body, or church (Ephesians 5:23), having purchased it with His own blood (Acts 20:28). He adds to it those penitent believers who have been baptized for the remission of sins (Acts 2:38,41,47; Mark 16:16). It is governed by Christ through the Word of God, its only creed book (2 Timothy 3:16,17).

Human churches, wearing human names, teaching human doctrines, and governed by human arrangements, exist without the authority of God.

తండ్రి నన్ను ఏలాగు ప్రేమించెనో నేనును మిమ్మును ఆలాగు ప్రేమించితిని నాయందు నిలిచి యుండుడి. యోహాను 10:9

# నా విశ్వాసానికి కారణాలు
## (My Reasons for Believing)

*- Willard Collins*

భద్రతలేని ఈ లోకంలో నాకు జవాబు దారీగా ఉన్న సర్వశక్తివంతుడైన దేవుని యందు విశ్వాసముంచడానికి అనేకమైన కారణాలున్నాయి. నేను ప్రార్థనను విశ్వసిస్తాను. కాబట్టి దేవునియందు నేను విశ్వాసం కలిగి వున్నాను. 23వ కీర్తనలో దావీదు 'యెహోవా నాకాపరి. నాకు లేమి కలుగదు' అన్నాడు. దానిని కొందరు విన్నారని నమ్ముతున్నాను. నీవు వినలేదా? గెత్సెమనే తోటలో యేసు ప్రార్థించినప్పుడు "నా తండ్రీ... నా యిష్ట ప్రకారము కాదు నీ చిత్త ప్రకారమే" అని మత్తయి 26లోని సందేశం అంతరార్థాన్ని నీవు విశ్వసించలేదా? స్నేహితులారా స్తెఫను రాళ్ళతో కొట్టబడి చంపబడబోతున్నప్పుడు కడసారిగా సర్వశక్తుడైన దేవునికి రక్షకుని పేర చేసిన ప్రార్థన కొందరు విన్నారన్న సంగతి నీవు నమ్మడంలేదా? క్రైస్తవ తల్లి తన బిడ్డ స్వస్థతకోసం మంచందగ్గర మోకరించి దేవునికి మొరపెట్టగా ఆయన వింటాడని నీవు నమ్మడం లేదా? నీతిమంతుని ప్రార్థన మనఃపూర్వకమైనదై బహు బలము గలదై యుండును. (యాకోబు 5:16). దేవుని హస్తము ఈ లోకాన్ని నియంత్రిస్తుంది. నీతిమంతులైన ప్రార్థనాపరులు పూర్వ కాలంలో ఆశ్చర్యకార్యములు చేశారని నేను నమ్ము తున్నాను. నేను దేవునియందు విశ్వసిస్తున్నాను. కాబట్టి ప్రార్థనలో కూడా విశ్వసిస్తున్నాను.

నేను చూస్తున్న వస్తువులను బట్టికూడా నేను దేవుని విశ్వసిస్తున్నాను. గడియారం గురించి ఆలోచించు. ఎవరో వ్యక్తి దానిని తయారు చేశారని అది చెబుతుంది. ఆ గడియారంలోని పరికరాలన్నీ ఒక చోటికి చేరి అందులో ఇమిడిపోయి టిక్... టిక్.. అనడానికి మెదలుపెట్టాయని చెప్పే ఆలోచన సమంజసమేనా? నా స్నేహితులారా... మీ చుట్టూ వున్న ప్రకృతి అందాలలో పుడమిని చూడండి. పువ్వులు, పాడే పక్షులు, భౌతిక శరీరాలతో వున్న వ్యక్తులు, సువిశాల ఆకాశాన్ని చీకట్లో మెరిసే నక్షత్రాల్ని నేను చూస్తున్నాను. పగలు సూర్యుణ్ణి చూస్తున్నాను. ఇవన్నీ వచ్చి విశ్వంలో చేరిపోయాయనడం సమంజసమైన ఆలోచనేనా? కాదా, "ఆదియందు దేవుడు భూమ్యాకాశములను సృజించెనని" (ఆది 1:1) బైబిలు నిర్ధారిస్తుంది. నా కళ్ళతో ఈ అద్భుత విషయాలను చూస్తున్నాను కాబట్టి నేను దేవునియందు విశ్వసిస్తున్నాను.

**- విల్లార్డ్ కాలిన్స్**

# దేవుడు ఉన్నాడా? లేడా?

## (God is He, or Is'nt He?)

- *Bert Thompson*



'ఆదిలో అమిూబా ఎలా వచ్చింది, పురుగు ఎలా పుట్టింది. చేపను ఏది తిన్నది. కప్పలాంటి ఉభయచరజీవి ఎలా ఉద్భవించింది. కోతిని కన్నదెవరు, మనిషికి జన్మనిచ్చిందెవరు, దేవుని గూర్చి ఊహించిం దెవరు...... అన్ని మానవుని పరిణామక్రమం' గురించి అమెరికన్ అసోసియేషన్ ఫర్ అడ్వాన్స్‌మెంట్ ఎతీయిజం మాజీ అధ్యక్షుడు

చార్లెస్ స్మిత్ 'గాడ్‌లెస్ ఎవాల్యూషన్' అనే తన పుస్తకంలో పేర్కొన్నాడు.

"ఆదియందు దేవుడు భూమ్యా కాశములను సృజించెను" అని దైవప్రేరిత మైన ప్రవక్త మోషే బైబిలులోని మొదటి పుస్తకమైన ఆదికాండము మొదటి అధ్యాయం మొదటి వచనంలో తెలిపాడు.

ఇందులో ఎవరు రైటు? దేవుడు ఉన్నాడా? లేడా? నిర్గమ 2:11 నిజమే అయితే "ఆరు దినములలో యెహోవా ఆకాశమును, భూమిని, సముద్రమును వాటిలోని సమస్తమును సృజించి, యేడవ దినమున విశ్రమించెను".

జీవ పరిణామ క్రమమే జరిగితే తనంతట తానుగానే ఉద్భవించే తరము కోట్ల సంవత్సరాల క్రితమే పూర్వమే నేడు మనము చూస్తున్నవాటినన్నీ నిర్మించిందా? ఏమిటి జవాబు?

దేవుడున్నాడా? లేదా? అనేది సంపూర్ణత్వానికి, ఆకస్మిక సంభవానికి మధ్య నెలకొన్న ఉద్విగ్నస్థితిని తెలుపుతుంది. దీనికి మధ్యేమార్గం లేదు. అటువంటిదేదైనా ఉంటే అవిశ్వాసానికి పర్యాయపదంలా ఉంటుంది. నీవే నిర్ణయం తీసుకున్నావో గాని అది చాలా ప్రాముఖ్యమైనది. మనలో ఎవరో తొలి సమీకరణం లేకుండా, పరీక్షించకుండా నిజాలను నిగ్గుతీయకుండా ప్రాముఖ్యమైన నిర్ణయాలు తీసుకొంటున్నామా? దేవుడు ఉన్నాడని చెప్పడానికి ఆధారమేంటనే ప్రశ్న తలెత్తుతోంది. ఎవరు రైటు దేవుడున్నాడా? లేడా?

దేవుడున్నట్లయితే అంగీకరించినవారికి పరలోకం అంగీకరించనివారికి నరకం ఉన్నాయి.

దేవుడే లేకపోతే నాస్తికులు జీవ పరిణామక్రమ సిద్ధాంతం సంతృప్తికరమైనదని అంగీకరించాలి. దేవుడు లేకపోతే నాస్తికులు "నీకు మంచిదని తోచే పనిని చేయి" అని చెప్పే బంగారు మాటకు అడ్డుతగలక్కర్లేదు. మరొకరకంగా దేవుడున్నట్లయితే, బైబిలు దైవావేశంతో మానవులకోసం లిఖించబడిన దేవుని వాక్యము. నిత్యత్వాన్ని పొందే ప్రయోజనకరమైన ఉద్దేశంతో మానవులు సృజింపబడ్డారు. జీవితకాల మంతటిలో ఆ గమ్యం చేరే ప్రయత్నం చేయాలి. దేవునితో నిత్యత్వంలో ఉండటమే విజయానికి అర్థం. నిత్యత్వాన్ని పోగొట్టుకోవడమే అపజయానికి నిదర్శనం.

- బెర్ట్ థామ్సన్

# ఏ బేధమును లేదు

## (There is no difference)

*T. Pierce Brown*

యూదులు, అన్యజనులను ఉద్దేశించి పౌలు మాట్లాడుతూ ఏ బేధమూ లేదు, అందరూ పాపము చేసి దేవుడను గ్రహించు మహిమను పొందలేకపోవు చున్నారని రోమా 3:23లో పేర్కొన్నాడు.



మానవజాతికి సంబంధించి అనేక విషయాల్లో కొన్ని భేదాలు ఉంటాయి. దుఃఖంలో వున్నవారి విషయంలో సానుభూతి చూపించుటలోను కష్టాల్లో వున్న వారికి సహాయం చేయుటలోను తేడాలుండకపోవచ్చు. అయితే రక్షణ వెదకుచున్నవారికి సహాయపడుటలో కూడా ఎటువంటి తేడా లేదు.

మొదటిగా మానవజాతికి భౌతిక అవసరతలు తీర్చుటలో ఏ విధమైన భేదములు ఉండవు. ధనికుడైనా, పేదవాడైనా, నల్లగావున్నా, తెల్లగావున్నా, జ్ఞానియైనా, బుద్ధి హీనుడైనా, ముసలివాడైనా, పడుచువాడైనా, భారతీయుడైనా, ఆఫ్రికా, అమెరికా వాసియైనా మనందరికీ సంతోషము, దుఃఖము, ఆశ, నిరాశ, ధైర్యం, పిరికితనం, ప్రేమ, ద్వేషం అనేవి సహజం. అయితే అవి అందరికీ సమానము కావు.

రెండవదిగా పాపము విషయంలో లెక్క అప్పగించడంలో వ్యక్తుల మధ్య తేడా లేదు. అందరునూ పాపము చేసి దేవుడను గ్రహించు మహిమను పొందలేక పోవుచున్నారు. (రోమా 3:23). మానవజాతి కంతకూ క్రీస్తు రక్షకుడనే అవశ్యకత ఉంది. పాపము పాపమే అందులో తేడా లేదు. అది మన నాశనమునకు హేతువని అనేక పర్యాయములు మనం వింటున్నాం. ఇది

యదార్థము. ఏ పాపమైనా మానవుడు పశ్చాత్తాపపడి పాపక్షమాపణ పొందక పోతే అది అతని ఆత్మను నశింపచేస్తుంది. అందులో మరో మాటకు తావులేదు. పాపంలో రకాలు, వాటికి కొలతలు వుంటాయనేది యదార్థం కాదు. నాది చిన్న పాపము నీది పెద్ద పాపము అని లెక్కించే వీలులేదు. మనుష్యులు ఇలా ప్రార్థించడం మనం వింటుంటాం. 'ప్రభువా పాపములో నశించువారిని రక్షించు'. అనగా నీవు పాపం చేశావని నేను తప్పులు అపరాధాలు చేశానని కాదు. బైబిలు బాగా చదివితే పాపములోని తేడా కనపడతాయి. యేసు పిలాతుతో మాట్లాడుతూ నన్ను నీకు అప్పగించిన వానికి ఎక్కువ పాపము కలదు (యోహాను 19:11) అన్నారు. మత్తయి 21:31లో సుంకరులును, వేశ్యలును మీకంటే దేవుని రాజ్యములో ముందుగా ప్రవేశింతురని యేసు చెప్పిన మాట దీనిని సూచించుచున్నది. కొన్ని సందర్భాల్లో తామే నీతిమంతులమని తలంచే వారు వేశ్యలకంటే పాపులని దేవుని వాక్యం చెబుతుంది. తన యజమానుని చిత్తమెరిగి యుండియు, సిద్ధపడకయు, అతని చిత్తము చొప్పన జరిగింపకయు వుండు దాసునికి అనేకమైన దెబ్బలు తగులును (మత్తయి 12:47). మత్తయి 12:38-40లో విమర్శ దినమును గూర్చి ఆయన తెలియచేస్తున్నారు. ఈ భాగంలోని ముఖ్యాంశమేదనగా ప్రతి వ్యక్తి యొక్క పాపమును గూర్చి ఏ విధమైన భేదమును లేదు. ఆ పాపం పెద్దగా లేక చిన్నగా అనిపించినా పాపము పాపమే. మనము ఆయన పవిత్ర రక్తం ద్వారా శుద్ధీకరింపబడే వరకూ మనం రక్షణ పొందలేము. మనం ఆయనను అంగీకరించి ఆయన కృపద్వారా రక్షణపొందవలెను.

మూడవదిగా దేవుడు మనందరి ఎడల చూపుతున్న ప్రేమలో బేధములేదు. మనలను వివిధ రీతులలో ప్రేమించు చుండవచ్చు. నీ పాపము ఎంత పెద్దదైనా ఆయన నిన్ను ప్రేమిస్తున్నారు. నీవు రక్షించబడాలని కోరుకుంటున్నారు. అది ఇప్పటికీ నా ఊహకు అందని యదార్థత. దేవుడు మనలను ఎంతగా ప్రేమించినా మనం పశ్చాత్తాపపడి ఆయున మార్గమునకు మళ్ళకుంటే మనకు రక్షణ దొరకదు. అది ఆయన నియమించిన మార్గమై యుండాలి. వారి అవివేక హృదయము అంధకార మాయెను. తాము జ్ఞానులమని చెప్పుకొనుచు బుద్ధిహీనులైరి (రోమా 1:22) అని దేవుని వాక్యం చెబుతుంది. కొందరు ఆలస్యమని ఎంచుకొనునట్లు ప్రభువు తన వాగ్దానమును

గూర్చి ఆలస్యము చేయువాడు కాడు గాని ఎవడును నశింపవలెనని యిచ్ఛయింపక అందరూ మారుమనస్సు పొందవలెనని కోరుచూ మీ యెడల దీర్ఘశాంతము గలవాడై యున్నారు (2 పేతురు 3:9).

నాలుగవదిగా రక్షణ విషయములో క్రీస్తు పధకము నందు ఏ బేధమును లేదు. నేనే మార్గమును, సత్యమును, జీవమునై యున్నాను. నా ద్వారా తప్ప ఎవడును తండ్రి యొద్దకు రాడు (యోహాను 14:6) అని యేసు చెప్పి యున్నారు. ఆయన దీనికి ప్రత్యామ్నాయమేమి ఇవ్వలేదు. నేను ఆయనని మీరు విశ్వసించని ఎడల మీరు పాపములోనే యుండి చనిపోవుదురు (యోహాను 8:24) అని యేసు చెప్పారు. మీరు మారు మనస్సు పొందని యెడల మీరందరూ అలాగే నశింతురు (లూకా 13:3). ఒకడు రక్షణ పొందాలంటే నోటితో ఒప్పుకోవాలనేది ఇప్పటికీ యదార్ధమే. 'బాప్తిస్మము ఇప్పుడు మిమ్మును రక్షించుచున్నది" (1 పేతురు 3:21). అది ఇప్పటికీ నిలకడైన నిజం. నీవు ఇప్పటికీ ఈ కార్యాలు చేయకపోతే నీవు రక్షణ పొందలేదని తెలుసుకో. గుర్తుంచుకో!

- టి. పియర్స్ బ్రౌన్

"నీతిమంతుడు లేడు, ఒక్కడును లేడు, గ్రహించువాడెవడును లేడు దేవుని వెదకువాడెవడును లేడు. అందరును త్రోవ తప్పి యేకముగా పనికిమాలిన వారైరి. మేలు చేయువాడు లేడు, ఒక్కడైనను లేడు. వారి గొంతుక తెరచిన సమాధి, తమ నాలుకతో మోసము చేయుదురు; వారి పెదవుల క్రింద సర్పవిషమున్నది. వారి నోటి నిండ శపించుటయు పగయు ఉన్నవి. రక్తము చిందించుటకు వారి పాదములు పరుగెత్తుచున్నవి. నాశనమును కష్టమును వారి మార్గములలో ఉన్నవి. శాంతి మార్గము వారెరుగరు. వారి కన్నుల యెదుట దేవుని భయము లేదు. ప్రతి నోరు మూయ బడునట్లును, సర్వలోకము దేవుని శిక్షకు పాత్ర మగునట్లును, ధర్మశాస్త్రము చెప్పుచున్న వాటినన్నిటిని ధర్మశాస్త్రమునకు లోనైన వారితో చెప్పు చున్నదని యెరుగుదుము. ఏలయనగా ధర్మశాస్త్ర సంబంధమైన క్రియల మూలము గా ఏ మనుష్యుడును ఆయన దృష్టికి నీతిమంతుడని తీర్చబడడు; ధర్మశాస్త్రము వలన పాపమనగా ఎట్టిదో తెలియ బడుచున్నది. । ఇట్లుండగా ధర్మ శాస్త్రమునకు వేరుగా దేవుని నీతిబయలు పడుచున్నది; దానికి ధర్మశాస్త్రమును ప్రవక్తలును సాక్ష్యమిచ్చు చున్నారు. । అది యేసుక్రీస్తు నందలి విశ్వాసమూల మైనదై, నమ్మువారందరికి కలుగు దేవుని నీతియైయున్నది. ఏ భేదమును లేదు; అందరును పాపము చేసి దేవుడు అనుగ్రహించు మహిమను పొందలేక పోవుచున్నారు. కాబట్టి నమ్మువారు ఆయన కృపచేతనే, క్రీస్తు యేసునందలి విమోచనము ద్వారా ఉచితముగా నీతిమంతులని తీర్చబడు చున్నారు." (రోమా 3:11-24).

# యేసును గూర్చిన చారిత్రక ఋజువు

## (Historical Evidence of Jesus)

*- Royce Frederick*

థాల్లస్ అనే సమరయ జాతికి చెందిన చరిత్రకారుడు సుమారు క్రీస్తు శకం 52లో 'రోమును' గూర్చి వ్రాశాడు. అతను వ్రాసిన ప్రతులు పూర్తిగా ప్రస్తుత కాలంలో లభించడం లేదు. కానీ కొన్ని అంశాలు చెలామణిలో వున్నాయి. రెండో శతాబ్దంలో జీవించిన జూలియస్ ఆఫ్రికానస్ 'థాల్లస్' రచనలలోని అంశాలను ప్రస్థావిస్తూ సూర్యుడు మరుగైన చీకటి సందర్భాన్ని థాల్లాస్ తన మూడో చరిత్రల పుస్తకంలో పేర్కొన్నట్లు రాశాడు.

ఈ చీకటి యేసుక్రీస్తు సిలువలో వ్రేలాడిన మూడు గంటల సమయంలో లోకమంతా చీకటి కమ్ముకోవడాన్ని తెలియ జేస్తుంది. మధ్యాహ్నము మొదలుకొని మూడు గంటలవరకు ఆ దేశమంతటను చీకటి కమ్మెను (మత్తయి 27:45 మార్కు 15:33 చూడుము). ఆ చీకటిని థాల్లస్ సూపర్ నేచురల్ ఈవెంట్ అస్వభావికంగా కాక ప్రకృత్తి సిద్ధంగా సూర్యునికి, భూమికి మధ్య చంద్రుడు వచ్చినప్పుడు ఏర్పడే సూర్య గ్రహణంగా అతను పేర్కొన్నాడు. కానీ ఆఫ్రికానస్ దాని గూర్చి వివరిస్తూ ఆ చీకటి సూర్యగ్రహణం కాదని, ఎందుకంటే సూర్య గ్రహణం రోజున పూర్తి చంద్రుడు కనపించడం తటస్థించదని రాశాడు. యేసు పస్కా పండుగ రోజున సిలువ వేయబడెనని ఆ రోజు పౌర్ణమి అయినందున చంద్రుడు పూర్తిగా కనిపించాడని తన పరిశీలనలో పేర్కొన్నాడు.

థాల్లస్ క్రైస్తవ్యానికి వ్యతిరేకి. యేసు క్రీస్తు దేవుని కుమారుడన్న విషయాన్ని తాను నమ్మలేదు. ఏదేమైనా, ఆ చీకటిని గూర్చి వివరిస్తూ ఆ చీకటి యేసు సిలువ మరణ మప్పుడు సంభవించిందని నిర్ధారించాడు. థాల్లాస్ ఆ చీకటి కారణాన్ని గూర్చి మాత్రమే వాదించాడు గాని దానివెనుక వున్న సత్యాన్ని గురించి తెలుసుకోలేకపోయాడు. కాబట్టి క్రీ॥శ॥ 52లోని రాతలవల్ల ఈ చరిత్రకారుని పరిశీలనలో బైబిల్‌లోని మూడు చరిత్ర కాంశాలు సత్యాలని నిర్ధారణ అయ్యింది. 1.యేసు మాయా రూపం కాక నిజమైన వ్యక్తి. 2. ఆ యేసు సిలువ వేయబడ్డాడని 3. యేసు సిలువ వేయబడినప్పుడు చీకటి కమ్మిందని ఋజువయ్యింది.

నజరేయుడైనయేసు ఒక పురాణ కథ కాదు. మానవ చరిత్రకారులు యేసు నిజమైన వ్యక్తి అని ఆయన నేలపై నడయాడాడని నిర్ధారించారు. క్రొత్త నిబంధన నజరేయుడైన యేసును గూర్చిన సత్యాలతో పాటుగా ఆయన దైవికవ్యక్తిత్వాన్ని వెల్లడి చేస్తోంది. ఈ పేజీల్లోని విషయం యేసుక్రీస్తు దేవుని కుమారుడని (యోహాను 20:31) మనకు సాక్ష్యమిస్తుంది.

**- రోయ్‌స్ ఫ్రెడ్‌రిక్**

# దేవుడే మానవునిగా వచ్చినట్లయితే

## (If God became a man)

*Max Patterson*

దేవుడే మానవునిగా వచ్చినట్లయితే ఆయన నుంచి అద్భుతాలు, మహత్కార్యాలను మనం ఆశిస్తాం. యేసు చేసిన అద్భుతాలు ఈ విషయాన్ని ఋజువు చేస్తున్నాయి.

దేవుడు మానవరూపంలో వస్తే దేవుని ప్రేమను ఆయన నుండి ఆశిస్తాం. క్రీస్తు చూపిన నిస్వార్థ ప్రేమ దీనిని ఋజువు చేస్తుంది. ఆయన పాపులను, గురికి చెదిరిన వారిని, పశ్చాతాప్తులను, హీనులను, దీనులను అక్కున చేర్చుకున్నారు. ఆయన తన అత్యున్నత ప్రేమను సిలువ మ్రానుపై కనుపరచారు.

దేవుడే మానవునిగా వస్తే సత్యవంతుడైన వ్యక్తిత్వాన్ని ఆయన నుంచి ఆశిద్దాం. ఏది సత్యమో మానవుడు ఎలా వుండాలో దేవుడు చూపుతాడు, ఆయన మనమెలా వుండాలో చెబుతాడు.

యేసు తన వ్యక్తిత్వం దైవికమైనదనే మహాగొప్ప ఋజువులను మనముందు ఉంచారు.

క్రైస్తవ్యం క్రీస్తు చేసిన అద్భుతాల ద్వారా పరీక్షింపబడగలదని నేను నమ్ముతాను. అద్భుతాలు లేకుండా కొత్త నిబంధనను నమ్మగలమా? అద్భుతాలు క్రీస్తు బోధనలను బలపరిచాయి. తన దైవత్వపు నిరూపణకోసం యేసు అద్భుతాలను చేశారు (యోహాను 10:24, 37, 38, లూకా 7:20-20). ఈ అద్భుతాలు చారిత్రక వెలుగులో చేయబడ్డాయి. చాలా అద్భుతాలను బహిరంగంగా ఆయన చేశారు. చాలా అద్భుతాలు ఆయన అవిశ్వాసులలో విశ్వాసం పాదుకొల్పడానికి చేశారు. అన్నిరకాల స్వస్థతలు జరిగాయి. స్వస్థత పొందిన వారి సాక్ష్యాలు కావలసినన్ని ఉన్నాయి. ఆయన చేసిన అద్భుతాల విషయమై విరుద్ధమైన భావనలేదు.

క్రీస్తు మృతులలో నుండి లేవడం ద్వారా క్రైస్తవ్యం పరీక్షింపబడిందని నేను నమ్ముతాను. పునరుత్థానము అద్భుతం. అవిశ్వాసము అభిప్రాయములను పటాపంచలు చేయడానికి చారిత్రక కాలాన్ని వివరించడానికి, ఈ అద్భుతాన్ని విడిచిపెట్టే అవకాశం లేదు. అంతేకాక ఆయన మృతులలో నుండి లేచిన తర్వాతే పలు సందర్భాలలో ఆయనను చూసిన వందలాది మంది సంగతేంటి? (1 కొరింధి 15). సాక్ష్యము స్థిరమైనది మరియు క్రీస్తు నందు విశ్వాసము నిశ్చలమైనది.

- మ్యేక్స్ పీటర్‌సన్

# విశ్వాసము ద్వారా కృప
## (Grace Through Faith)
*- Ray Hawk*

నేను క్రీస్తు సంఘస్తుడను కాక ముందు ఒక స్త్రీ భర్తను సందర్శించాను. అతను క్రీస్తు సంఘ సభ్యుడు. అతను కేన్సర్ సోకి మరణించుటకు సిద్ధంగా వున్నాడు. అతను మాట్లాడుతూ 'బోధకుడా! క్రీస్తు సంఘము బ్రతకడానికి మంచిది చావడానికి చెడ్డది' అన్నాడు. అతనే కాదు అనేకమంది అలాంటి సందిగ్ధావస్తలోనే వున్నారు. విషయమేంటంటే 'నేను పాపంలేని పరిపూర్ణ జీవితం జీవించ నందున నేనెలా రక్షింప బడతాను'? అని అంటారు.

ఇలా ఆలోచించేవారు పాత నిబంధన లోని రక్షణ ఉద్దేశంలో ఆలోచిస్తున్నారు. మోషే ధర్మశాస్త్రము పాపరహిత సంపూర్ణ త్వాన్ని శాసిస్తోంది. పౌలు దానికి తగ్గట్టుగా జీవించుట సాధ్యము కాదని చెప్పాడు (రోమా 7:10,15). అలా పరిపూర్ణత కలిగిన వారు యేసు తప్ప మరెవరూ లేరు. మనము జీవించగలిగిన పరిపూర్ణ స్థితికంటే తక్కువగా జీవించుట క్రొత్త నిబంధనా క్రైస్తవ్యపు ఆలోచన కాదు. మనం చేసిన మంచి పనుల వల్ల కానీ ధర్మశాస్త్రము వల్లకానీ మనం రక్షింపబడలేము. గాని మీరు విశ్వాసము ద్వారా దేవుని కృప వల్ల రక్షింపబడి యున్నారు (ఎఫెసీ 2:8,9).


మోషే ధర్మశాస్త్రమును బట్టి కూడ తన నుండి వేరైన వారికి రక్షణలేదని దేవుడు చూపించారు. ఒకడు మొదటిసారి ఏదైనా పాపము చేసినా అతడు ఆజ్ఞలన్నిటిని మీరినట్లే. 'ఎవడైనను ధర్మశాస్త్ర మంతయూ గైకొని ఒక ఆజ్ఞ విషయములో తప్పిపోయిన ఎడల ఆజ్ఞలన్నిటి విషయములో అపరాధి యగును' (యాకోబు 2:10).

ధర్మశాస్త్రము నందు దాని దాని క్రియల యందు దాని, ఎడ్ల యొక్కయు, మేకల యొక్కయు రక్తము పాపములను తీసివేసినట్లు నిదర్శనము లేదు (హెబ్రీ 10:1-4) (గలతీ 2:16). అయితే అబ్రహాము, ఇస్సాకు, యాకోబు, మోషే, దావీదు మున్నగు పితరులు ఎలా రక్షించ బడ్డారు? కేవలం వారి విశ్వాసము దేవునికృప వలన మాత్రమే. నీతిమంతుడు విశ్వాస మూలము గానే జీవించును (హబక్కుకు 2:4, రోమా 1:17, గలతీ 3:11, హెబ్రీ 10:38). కొందరు క్రొత్త నిబంధనలో కృప మాత్రమే చాలదని తలస్తారు. అది సరికాదు. 'నోవహుయెహోవా దృష్టిలో కృప పొందిన వాడాయెను' (ఆది 6:8). పాతనిబంధనలో దేవుని కృపద్వారా విశ్వాసములో జీవించిన


వారు మంచి సాక్ష్యము పొందారు. అయితే దేవుడు మనకొరకు మరి శ్రేష్ఠమైన దానిని ముందుగా సిద్ధపరచెను (హెబ్రీ 11:39,40). పురాతనము నుండి మోషే నియమించినట్లు విశ్వాసములో జీవించినవారిని కూడ క్రీస్తు మనలో ఒకనిగా చేర్చుకొనియున్నారు. (ఎఫెసీ 1:10). ఒకడు పూర్వము ఏమి చేసి యున్నప్పటికీ అతడు క్రీస్తు సువార్తను విశ్వసించి తన గత పాపముల నిమిత్తము పశ్చాత్తాపపడి క్రీస్తు ప్రశస్థ నామమును ఒప్పుకొని క్రీస్తుతో కూడా పాతిపెట్టబడ్డట్టు బాప్తిస్మం పొందితే దేవుడు వానిని రక్షిస్తాడు. (మార్కు 16:16 అపొ.కా. 2:38, రోమా 10:9, 10 రోమా 6:3,4). విశ్వాసము ద్వారా రక్షణ అనగా ఇదే. క్రైస్తవులు పాపము లేకుండా జీవించినందున రక్షణపొందలేరు. గాని వారు వెలుగులో నడచినందున రక్షణ పొందారు. ఆదాము నుండి క్రీస్తు వరకు మనుష్యులు దేవుని కృప, వారి విశ్వాసముల ద్వారానే రక్షింపబడ్డారు. క్రీస్తు శిలువ వేయబడినప్పటి నుండి నేటి వరకూ మానవులు విశ్వాసము ద్వారా దేవుని కృపవల్ల రక్షింపబడ్డారు. విశ్వాస మూలముగా - విశ్వాసము కలుగునని పౌలు చెప్పుచున్నాడు (రోమా 1:17). అబ్రహాము పాపరహితుడు కాకపోయినను 'దేవుని స్నేహితునిగా' పిలువబడ్డాడు (యాకోబు 2:23). పాపరహితుడు కాని అబ్రహాము రక్షింపబడి నట్లుగానే మనము కూడా రక్షింపబడుటకు అర్హులము.

అయ్యో నేను అపవిత్రమైన పెదవులు గలవాడను. అపవిత్రమైన పెదవులు గల ప్రజల మధ్య నివసించుచున్నాను. నేను నశించితిని (యెషయా 6:5) అని యెషయా విలపించినట్లు మనము కూడా మనమె లాంటి వారమని కాకుండా తన మహిమా ఘనతను బట్టి దేవుడు మనలను రక్షిస్తారు. మనం నశించిన వారము. మన నిరీక్షణ ఏమనగా మన విశ్వాసము ద్వారా ఆయన కృప మనలను రక్షించును. మనం దేవుని ప్రేమ, దయ, కృప పొందిన వారమైతే 1956లో మరణశయ్యపై ఉన్న వ్యక్తి యిచ్చిన స్టేట్‌మెంటును మనం ఇవ్వవలసిన అవసరం లేదు.

- రే హాక్



# క్రీస్తు రక్తము
## The Blood of Christ
**- Basil Overton**



"పితృపారం పర్యమైన మీ వ్యర్థ ప్రవర్తనను విడిచిపెట్టునట్లుగా వెండి బంగారముల వంటి క్షయ వస్తువుల చేత మీరు విమోచింపబడలేదు గాని, అమూల్యమైన రక్తము చేత అనగా నిర్దోషమును, నిష్కళంకమునగు గొర్రెపిల్ల వంటి క్రీస్తు రక్తము చేత విమోచింపబడితిరని మీరెరుగుదురు గదా" (1పేతురు 1:18,19) అని క్రైస్తవులకు ఆత్మ ప్రబోధిస్తోంది.

క్రీస్తు భౌతిక రక్తము అక్షరార్థంలో క్షయము లేనిదని పేతురు ఉద్దేశం కాదు. కానీ రక్తము 'దేహమునకు ప్రాణము' (లేవీ 17:11) అని బైబిలు ప్రబోధిస్తోంది. బైబిలులో తరచుగా 'రక్తము' అనే పదము 'ప్రాణము'నకు సంబంధించినదిగా ఉపయోగించబడింది (యెహెజ్కేలు 13:16-21, మత్తయి 27:4, 24,25, అపొ.కా. 5:28).

'అందరూ పాపులే' (రోమా 3:23) అని బైబిల్ చెబుతోంది. శిశువులు, చిన్న బిడ్డలు తప్ప మిగతా అందరూ దేవునికి లెక్క అప్పగించవలసి ఉన్నది. మానసిక స్థితి సరిగా లేనివారు కూడా దేవునికి లెక్క అప్పగించ వలసినవారు కాదు. పాపులు యేసుక్రీస్తు రక్తం వల్ల రక్షింపబడతారని బైబిలు చెబుతోంది. ప్రతి ఒక్కరూ దీని భావం తెలుసుకోవలసి వుంది.

క్రీస్తు రక్తము అక్షయము, నిష్కళంకమైనది.

### క్రీస్తు రక్తపు అవసరత

క్రీస్తు రక్తము ఆయన పరిపూర్ణ మానవత్వమునకు గుర్తుగా ఉన్నది (1పేతురు 2:22-25). ఆయన రక్తము అందరిని

పాపము నుండి ఎందుకు రక్షించుననగా ఆయనచే రక్షింపబడు వారందరికంటే ఆయన జీవితము ఉన్నతమైనది.

"నిత్యుడగు ఆత్మద్వారా తన్ను తాను దేవునికి నిర్దోషిగా అర్పించుకొనిన క్రీస్తు యొక్క రక్తము నిర్జీవ క్రియలను విడిచి జీవము గల దేవుని సేవించుటకు మనస్సాక్షిని ఎంతో ఎక్కువగా శుద్ధిచేయును" (హెబ్రీ 9:14) అని హెబ్రీ గ్రంథకర్త రక్తములకు గల భేదమును తెలియజేస్తున్నాడు.

ఒకప్పుడు తన పాపముల వల్ల దేవునికి దూరమైన వారు క్రీస్తురక్తము ద్వారా దేవునికి దగ్గరైనారని పౌలు ఎఫెస్సీలోని సహోదరులకు తెలియపరిచాడు (ఎఫెసీ 2:12-13). క్రీస్తు రక్తము ద్వారా పాపక్షమాపణ మాత్రమే గాక విమోచన కూడా కలుగుతుందని (కొలస్స 1:14) పౌలు వివరించాడు.

క్రీస్తు రక్తము విలువైన దనడానికి ఎలాంటి సందేహము లేదు. మన పాప క్షమాపణ కొరకు క్రీస్తు తన రక్తము చిందించి మనకోసం మరణించారు. అయితే ఆ రక్తం ద్వారా శుద్ధీకరింప బడటానికి కొన్ని నియమాలు పాటించాలి. ఈ నియమాలు లేకపోతే అందరూ రక్షింపబడి ఉండేవారు. సర్వమానవాళి నిమిత్తం క్రీస్తు మరణించారని దేవుని వాక్యం చెబుతోంది (యోహాను 3:16, 1 యోహాను 2:2, హెబ్రీ 2:9).

## క్రీస్తు రక్తము ఎక్కడ రక్షిస్తుంది

ఆయన ఆజ్ఞలకు శిరసావహిస్తే దేవుని కుమారుడైన క్రీస్తు మన కొరకు తన రక్తం చిందించి పొందిన మరణం మన పాపములకు ప్రాయశ్చిత్తముగా అనుభవించిన శ్రమలుగా దేవుడు అంగీకరించాడు. "మన అతిక్రమములను బట్టి అతడు గాయపరచబడెను. మన దోషములను బట్టి నలుగ గొట్టబడెను. మన సమాధానార్థమైన శిక్ష అతని మీద పడెను. అతడు పొందిన దెబ్బల చేత మనకు స్వస్థత కలుగుచున్నది" (యెషయా 53:5). యేసు చిందించిన రక్తము వల్ల దేవుడు ఆయన చిత్తమును నెరవేర్చి విధేయత చూపువారి పాపములు క్షమించును (హెబ్రీ 5:8,9). అయితే రక్షించు శక్తి గల క్రీస్తు రక్తము పాపిని ఎక్కడకు చేరుస్తుంది?

క్రీస్తు రక్తం ద్వారా లభించే విమోచన క్రీస్తులోనే వున్నదని బైబిలు చెబుతుంది (ఎఫెసీ 1:7, కొలస్స 1:14). గనుక క్రీస్తులో లేకుండా ఏ ఒక్కడు క్రీస్తు రక్తం ద్వారా రక్షింపబడడు. క్రీస్తు రక్తం మానవులను రక్షిస్తుందనే విషయంతోపాటు అది ఎక్కడ రక్షణనిస్తుందనేది, ఆ చోటుకు చేరడం ఎలా అనే విషయాలను కూడా మనం స్పష్టంగా చెప్పాల్సివుంది. క్రీస్తులోనికి రావాలంటే క్రీస్తు

క్తం ఎక్కడ రక్షిస్తుందో తెలుసుకోవాలి. యేసే క్షకుడని ప్రతివాడు విశ్వసించాలి (యోహాను :24). అలా విశ్వసించినవాడు తన పాపాల షయమై పశ్చాత్తాపపడాలి. అప్పుడు క్రీస్తు లోనికి బాప్తిస్మం పొందాలి. అప్పుడు వారు క్రీస్తు రక్తం ద్వారా రక్షింపబడతారు.

మీరు మారుమనస్సు పొంది, పాప క్షమాపణ నిమిత్తము ప్రతివాడు యేసుక్రీస్తు నామమున బాప్తిస్మము పొందుడి. అప్పుడు మీరు పరిశుద్ధాత్మ అను వరమును పొందుదురు (అపో.కా. 2:38). క్రీస్తు యేసులోనికి బాప్తిస్మము పొందిన మనమందరము ఆయన మరణము లోనికి బాప్తిస్మము పొందితిమని మీరెరుగరా! కాబట్టి తండ్రి మహిమ వలన క్రీస్తు మృతులలో నుండి లాగు లేపబడెనో ఆలాగే మనము నూతన జీవము పొందినవారమై నడుచుకొనునట్లు మనము బాప్తిస్మము వలన మరణములో పాలు పొందుటకై) ఆయనతో కూడా పాతిపెట్టబడితిమి (రోమా 6:3-4).

ఒకడు క్రీస్తు మరణములోనికి బాప్తిస్మము పొందేవరకూ క్రీస్తు మరణం వల్ల కలిగే లాభాన్ని పొందలేడు. అందుచేతనే ప్రజలను సువార్తకు లోబడవలసినదిగా మనం వారిని ఒప్పించ వలసి వున్నది. మనం క్రీస్తులోనికి ఆయన మరణంలోనికి బాప్తిస్మం పొందాలి.

- బేసిల్ ఓవర్టన్


"ధర్మశాస్త్రము రాబోవుచున్న మేలుల ఛాయ గలదియే గాని ఆ వస్తువుల నిజస్వరూపము గలది కాదు గనుక ఆ యాజకులు ఏటేట ఎడతెగకుండ అర్పించు ఒక్కటే విధమైన బలులు వాటిని తెచ్చువారికి ఎన్నడును సంపూర్ణ సిద్ధి కలుగజేయ నేరవు. ఆలాగు చేయగలిగిన యెడల సేవించు వారొక్కసారే శుద్ధపరచబడిన తరువాత వారి మనస్సాక్షికి పాపజ్ఞప్తి ఇకను ఉండదు గనుక వాటిని అర్పించుట మానుదురు గదా. అయితే ఆ బలులు అర్పించుట చేత ఏటేట పాపములు జ్ఞాపకమునకు వచ్చుచున్నవి । ఏలయనగా ఎడ్లయొక్కయు మేకల యొక్కయు రక్తము పాపములను తీసివేయుట అసాధ్యము. కాబట్టి ఆయన ఈ లోకమందు ప్రవేశించు నప్పుడు ఈలాగు చెప్పుచున్నాడు. బలియు అర్పణయు నీవు కోరలేదు గాని నాకొక శరీరమును అమర్చితివి. పూర్ణ హోమములును పాప పరిహారార్థ బలులను నీకిష్టమైనవి కావు. అప్పుడు నేను - గ్రంథపుచుట్టలో నన్ను గూర్చి వ్రాయబడిన ప్రకారము, దేవా, నీ చిత్తము నెరవేర్చుటకు ఇదిగో నేను వచ్చియున్నానంటిని. బలులు అర్పణలు పూర్ణహోమములు పాపపరిహారార్థ బలులను నీవుకోరలేని దనియు, అవి నీకిష్టమైనవి కావనియు పైని చెప్పిన తరువాత । ఆయన - నీ చిత్తము నెరవేర్చుటకు ఇదిగో నేను వచ్చియున్నానని చెప్పుచున్నాడు. ఇవన్నియు ధర్మశాస్త్రము చొప్పన అర్పింపబడుచున్నవి. ఆ రెండవదానిని స్థిరపరుచుటకు మొదటి దానిని కొట్టివేయు చున్నాడు. యేసుక్రీస్తు యొక్క శరీరము ఒక్కసారియే అర్పింపబడుటచేత ఆ చిత్తమును బట్టి మనము పరిశుద్ధబడి యున్నాము."

(హెబ్రీ 10:1-10).

# దేవుని సత్యము

## God's Truth

*- Don W. Walker*



"సౌలు – జనులకు జడిసి వారి మాట వినినందున నేను యెహోవా ఆజ్ఞను నీ మాటలను మీరి పాపము తెచ్చుకొంటినని సమూయేలుతో అనెను" (1సమూయేలు 15:24).

అరిస్టోటల్ ఒకసారి ఇట్లు అన్నాడు. "ప్లేటో అంటే నాకు చాలా యిష్టం. గాని సత్యం అంటే ఇంకాఇష్టం". సత్యమునకు మనం ఎట్లు స్పందించాలో బైబిలు పలుమార్లు మనకు చెప్పుచున్నది. సత్యమును అమ్మివేయక దాని కొని యుంచుకొనుమని సామెతలు 23:23లో చెప్పబడింది. ఒకదాని ప్రతిఫలం ఎట్లుండునోయని అనేకసార్లు మనం నిర్ణయాలు చేస్తాం. గాని అది అట్లుగాక అదిమంచిదో కాదోయని ఆలోచించి నిర్ణయం గైకొనాలి. అది సత్యమునకు సమన్వయించి యుండాలి. సిద్ధాంత విషయాల్లో కూడ విన్నా వారి స్పందన ఎట్లుండునో యని గాక, అది సత్యమో కాదో యని ప్రశ్నించాలి.

గలతీ 1:10లో పౌలు ఇట్లు వ్రాసాడు: "ఇప్పుడు నేను మనుష్యులదయను సంపాదించుకొన జూచుచున్నానా? దేవుని దయను సంపాదించుకొన జూచుచున్నానా? నేను మనుష్యులను సంతోష పెట్ట గోరుచున్నానా? నేనిప్పటికిని మనుష్యులను సంతోషపెట్టువాడనైతే క్రీస్తు దాసుడను కాకయే పోవుదును''. పౌలు ఏమి చెప్పుచున్నాడు? అది సత్యమైతే, దాని పర్యవసాన మెట్లుండినను దాన్ని తప్పక ప్రకటిస్తాడు. మరల 2థెస్స 2:4లో పౌలు ఇట్లనుచున్నాడు. "సువార్తను మాకు

ప్పగించుటకు యోగ్యుల మని దేవుని వలన
ంచబడిన వారమై మనుష్యులను
ంతోష పెట్టు వారము గాక మన
ృదయములను పరీక్షించుదేవునినే సంతోష
ట్టువారమై బోధించుచున్నాము" (1థెస్స
:4).

యౌవనస్థుడైన తిమోతికి వ్రాయు
న్నప్పుడు పౌలు అదే తలంపులను కలిగి
యుండెను. "వాక్యమును ప్రకటించుము,
మయమందును అసమయమందును
యాసపడుము. సంపూర్ణ దీర్ఘశాంతముతో
పదేశించుము ఖండించుము, గద్దించుము,
ద్ధి చెప్పుము" (2తిమో 4:2).

ఆమోసు వలె, అంతము ఎట్లుండినను
త్యమును ప్రకటించడానికి ఎల్ల వేళలా
నం సిద్ధంగా యుండాలి (ఆమోసు
10). స్తెఫను కూడ పర్యవసాన
ట్లుండినా, సత్యమే ప్రకటించాలను
న్నాడు (అపో.కా. 6). బాప్తిస్మమిచ్చు
ాహాను కూడ అట్లే.

దేవుని సత్యం విషయంలో మనం
ర్యము, సద్గుణము కలిగి యుండాలి. మనం
సత్యంతో రాజీ పడకూడదు. మనం
్లవేళలా ప్రభువు నందు బలపడి సత్య
షయం పోరాడుదుము గాక!

- డాన్ వాకర్

# Ten Mistakes to Avoid

**REMORSE**
*over yesterday's failures.*

**ANXIETY**
*over today's problems.*

**WORRY**
*over tomorrow's problems.*

**WASTE**
*of the moment's opportunity.*

**PROCRASTINATION**
*with one's present duty.*

**RESENTMENT**
*of another's success.*

**CRITICISM**
*of a neighbor's imperfection.*

**IMPATIENCE**
*with youth's immaturity.*

**SKEPTICISM**
*of our nation's future.*


**UNBELIEF**
*in God's providence.*

*- from Bulletin Digest*

# సత్యం అంతర్జాతీయం

## Truth International

*- Bobby R.Key*



మార్కెట్‌లో సత్యం అత్యంత ప్రశస్త మైనది. ఈ లోకంలో సత్యంకంటె విలువైన దేదీ లేదు; సత్యం కంటే అందమైన మాట ఇంకోటి లేదు. ముఖ్యంగా ఆత్మీయ విషయాల్లో సత్యం మిక్కిలి శక్తివంతమైనది. అందుకే "సత్యమును అమ్మివేయక దానికొని యుంచుకొను మని" మనకు చెప్పబడినది (సామెతలు 23:23).

ప్రతి తరములోను సత్యము సత్యమే. ఈ భూమిపై ప్రతి దేశములోను, రాష్ట్రములోను, జనాంగములోను సత్యము సత్యమే. సత్యం నాశనమైపోదు. అబ్రహాము లింకన్ ఒకనితో వాదిస్తూ, ''నేను చనిపోతాను నా పేరు మరచిపోతారు, గాని నేను ప్రయాసపడుచున్న సూత్రములు నిలుచునని" చెప్పాడు. సర్వసత్యము నిత్యము నిలుచును. దేవుని వాక్యమే సత్యము (యోహాను 17:17). యేసు ప్రభువు వాక్యమును ఈ లోకం వినినను వినకపోయినను అది సత్యం. ''గడ్డి యెండిపోవును దాని పువ్వు వాడిపోవును. మన దేవుని వాక్యము నిత్యము నిలుచును" (యెషయా 40:8). "ప్రభువు వాక్యము నిత్యము నిలుచును" (1పేతురు 1:25).

ఈ భూమి పదిలక్షల సంవత్సరముల మట్టుకు ఉన్నదనుకొందాము. పదిలక్షల సంవత్సరముల తరువాత జనులు భూమిని త్రవ్వి న్యూయార్కు, లండన్, పేరిస్, బొంబాయి లాంటి మహానగరాలను కను గొన్నారనుకొందాము. ఆ నాటికి మన రాజకీయ పార్టీలన్నీ మరచిపోబడును. వారు ఏయే అంశాల కొరకు పోరాడిరో కూడ మరచిపోబడును. అదే రీతిగ నేటి మతశాఖలు కూడా మరచిపోబడును. నేడు మనలను విభజించు సంగతులు లక్షలాది సంవ త్సరముల మట్టుకు పాతిపెట్టి వేయబడును.

అయినను దేవుని గ్రంధము ఇంకా నిలిచే యుండును. ఆ నాటికి ప్రబలి యుండే భాషలలో క్రీస్తు బేత్లెహేములో జన్మించెనని, రోమీయులు ఆయనను సిలువవేసి చంపారని అరిమతయి యోసేపు సమాధిలో ఆయన పాతిపెట్టబడెనని, మూడవ దినమున ఆయన తిరగి లేచెనని, ఆయన శిష్యులు సర్వలోకమునకు వెళ్లి సర్వసృష్టికి సువార్త ప్రకటించవలెనని ఆయన ఆజ్ఞ ఇచ్చినట్లు చెప్పబడుచుండును. మరియు నమ్మి బాప్తిస్మము పొందినవాడు రక్షింపబడును, నమ్మనొల్లని వానికి శిక్ష విధించబడునని అది చెప్పును. తరువాత ఆయన శిష్యులు క్రైస్తవులనబడిరని, వారు ప్రతి ఆదివారమున రొట్టె విరుచుటకు కూడు కొనేవారని అవి చెప్పును. యేసు తన శిష్యులను పర లోకమునకు కొనిపోవుటకు ఆయన మరల వచ్చుచున్నాడని అవి చెప్పును.

సత్యము మనలను స్వతంత్రులునుగా చేయునని తెలిసికొనుట ఉత్సాహభరితమైనది. అసత్యము అజ్ఞానము వలన లాభము పొందును. ప్రజలు సత్యాన్ని ప్రేమించాలి. తెలిసికోవాలి, సత్యానికి విధేయత చూపాలి, ప్రకటించాలి. అప్పుడు ఆత్మలు నాశనం కాకుండా రక్షించబడ్తాయి. పరలోకం ఆనందిస్తాది.

లేఖనముల ప్రకారము క్రీస్తు మన పాపముల నిమిత్తం చనిపోయెను (1కొరింధీ 15:4). బైబిలు, బైబిలు భాగములు 1400పైగా భాషలలోనికి తర్జుమా చేయబడి ముద్రితమైనవి. నేటి ప్రపంచములోని అన్ని భాషలలోను అది లభించుచున్నది. ఏదైనా క్రొత్త భాష కనబడితే అది ఆ భాషలో తర్జుమా చేయబడుచున్నది. ఈ లోకంలో యున్న ప్రతి మనుష్యుడు దేవుని గూర్చి, ఆయన సంఘమును గూర్చి తెలిసికోవలసియున్నది! దేవునికి స్తోత్రం!! ఆయన సత్యం ముందుకు వెళ్లుచ్నుది!! అది శక్తివంతమైనది, కాలంతో నిమిత్తం లేనిది, అంతర్జాతీయమైనది! క్రీస్తు సువార్త అందరికీ!!

- బాబీ ఆర్. కీ

# సత్యమును గ్రహించుట ఎట్లు

## How to know the Truth

*- David Deffenbaugh*

"ఆ వాక్యము శరీరధారియై కృపాసత్య సంపూర్ణుడుగా మన మధ్య నివసించెను; తండ్రి వలన కలిగిన అద్వితీయ కుమారుని మహిమవలె మనము ఆయన మహిమను కనుగొంటిమి" (యోహాను 1:14).

వాక్యమైయున్న దేవుడు శరీరమును దాల్చినందుకు దేవునికి స్తోత్రము. మానవునికి కృప అత్యవసరమైయుండెను. అట్లే అతనికి సత్యము కూడ అత్యవసరం. దాని వలన మాత్రమే మానవుడు స్వతంత్రుడు కాగలడు. (యోహాను 8:32), పవిత్రుడు కాగలడు (యోహాను 17:17). దాని వలన మాత్రమే అతడు దేవుని యొద్దకు చేరుకోగలడు (యోహాను 14:6).

సత్యాన్ని వివేచించుట మానవునికి ఒక్కోసారి కష్టమనిపించును. అనేకులు సత్యం సత్యం కాదని యనుకొంటారు. అంటే పైకి సత్యంగా కనబడినా అది ఒక్కోసారి సత్యంగా కనబడకపోవచ్చును. ఈ లోకంలో అనేక సిద్ధాంతాలు సత్యం కానేకావు. ఏది సత్యమో ఏది కాదో మానవునికెట్లు తెలుస్తాది?

తండ్రియైన దేవునికి ప్రార్థిస్తు "నీ వాక్యమే సత్యము" అని యేసు పలికెను (యోహాను 17:17). అది గంభీర సత్యము. బైబిలు సత్యము యొక్క పరిమాణము మాత్రమే గాక అది సత్యము యొక్క ప్రవక్తయై యున్నది. అది ప్రాముఖ్యము. బైబిలు లేకపోతే మానవుడు సత్యాన్ని తనకుగా తాను కనుగొనలేడు. పౌలు కొరింధులో వున్న గ్రీకులకు వ్రాస్తు "దేవుని వెర్రితనము మనుష్యజ్ఞానము కంటె జ్ఞానము గలది" యని చెప్పాడు. వారు మానవతత్వ జ్ఞానములోను, వేదాంతములోను ఆరితేరిన వారని గర్వించేవారు (1కొరింధీ 1:25).

తన స్వజ్ఞానముపై ఆధారపడి మానవుడు దేవుని రాజ్యమును గూర్చి క్రైస్తవ జీవనమును గూర్చి, బాప్తిస్మము, సిలువ మొదలగు అంశములను గూర్చి సరియైన అవగాహన కలిగియుండలేడు. అవి బైబిలు నందు బయలుపర్చబడినవి గనుక భావ పూరితములు. అదే రీతిగ కొన్ని సిద్ధాంతాలు గంభీరముగా కనబడవచ్చును గాని అవి సత్యములు కావు. బైబిలు అట్టి వాటి నుండి మనలను పరి రక్షించుచున్నది. సత్యవాక్యము నకు అనుగుణంగా నడుచుకొంటేనే సరి. లేని యెడల పెడద్రోవ పట్టగలము.

సత్యము యొక్క అత్యవసరతను దేవుడు బయలు పరచినందున, అట్టి సత్యమును మనం గ్రహించుకొనే లాగున సంపాదించుకొనే లాగున మార్గము కల్పించబడింది.

**- డేవిడ్ డిఫెన్ బాగ్**

*Answers to*

## "It helps to Enrich Your Bible Word Power"

1. **Lord**— (Gk. kurios) C: supreme, or master.

2. **foes**— (Gk. echthros) A: hateful opossers, enemies. The last enemy (foe) to be destroyed is death; see I Cor. 15:26.

3. **footstool**— (Gk. pous) C; to place a foot upon one's enemy. This means final victory such as described in Revelation 20:14 where both Death and Hades are cast into the lake of fire.

4. **Israel**— (Gk. Israel) D: the posterity of Jacob.

5. **house**— (Gk. oikos) B: a household or family.

6. **know**— (Gk. ginosko) C: reach an understanding. They had crucified Jesus, now they must understand by his being raised from the dead that he is both Lord and Christ.

7. **assuredly**— (Gk. asphalos) B: believe safely. Peter had witnessed Jesus' resurrection, therefore the word of salvation he had preached to them that Jesus was the Son of God was unequivocally true.

8. **crucified**— (Gk. stauroo) A: drive down stakes. Crucifixion was performed by nailing a criminal's feet to a stake and nailing his hands to a transverse beam stretching behind his shoulders. They then drove or dropped the stake into a hole in the ground which supported the impaled felon until death.

9. **pricked**— (Gk. katanusso) C: pain the mind sharply. Peter, on the night he betrayed Jesus, wept bitterly. See Matthew 26:75

10. **heart**— (Gk. kardia) D: the center of physical or spiritual life. In this context it is obvious that the stabbing pain was inflicted upon the spiritual center of emotions causing them to cry out for relief from their awful feeling of condemnation for having crucified Jesus.

11. **do**— (Gk. poieo) B: response performance. In each case of conversion in *Acts* the candidate is asked to make a responsive deed showing faith; e.g. in this context, to be baptized. Saul of Tarsus was caught in a similar situation in Acts 9 on the road to Damascus. Paul revealed what was told him to do in Acts 22:16. Upon being told to arise and be baptized to wash away his sins, he obeyed immediately.

12. **repent**— (Gk. metanoeo) A: to change one's mind for the better. It includes sorrow over sins, but joined with a turning from sin.

13. **baptized**— (Gk. baptizo) A: to be immersed in water. It also means to dip, plunge or overwhelm. It can mean overwhelmed in suffering or pain, but in this context water baptism is under consideration.

14. **for**— (Gk. eis) C: unto, or in order to obtain. In context here meaning to obtain the remission of sins.

15. **remission**— (Gk. aphesis) A: liberty or deliverance from. They were told to repent and be baptized looking forward to the deliverance from sins.

16. **receive**— (Gk. lambano) D: to be a recipient of something. In this context they would receive a cleansed conscious and the indwelling of the Holy Spirit.

---

**Vocabulary Scale**

7–10 correct..............................good
11–13 correct..................Bible Student
14–15 correct..................Bible Scholar

# ప్రశస్త సంగతుల ఖరీదు శూన్యము

## Precious Things Cost Nothing

*- Godfried Kwao*

మనకు అత్యావసరమైనవి, అవి లేకుంటే మనం బ్రతకలేనివి పెద్ద ఖరీదు యేమీ కాదు. వాటికి ఖరీదు యేమీ లేనందున మానవుడు వాటి ప్రాముఖ్యతను గమనించకున్నాడు. గాలి, నీరు, సూర్యరశ్మి మొ॥గునవి. ఈ సంగతులను తయారుచేసే కంపెనీలు యేమీ లేవు. మన పరలోకపు తండ్రి వాటిని సృజించి మనకొరకు వాటినను గ్రహించుచున్నారు. మనకు ఎండ, గాలి, నీరు వాన మొ॥నవి లేకపోతే యేమవుతుంది? భూమిపై మానవ, జంతు జీవనం నశించి పోతుంది.

అలాగే సువార్త లేకపోతే మానవుడు ఆత్మీయంగా ఉనికిని కోల్పోతాడు.

సువార్తను దేవుడు పరిపూర్ణంగా మనకు యిచ్చారు. అందులో మచ్చ, మరక యేమీలేదు! అయితే సువార్త ఉచితం గనుక మానవుడు దాని ప్రాధాన్యతను గుర్తించుట లేదు. దానికి ఖరీదు యింతయని దేవుడు గనుక నిర్ణయిస్తే లక్షలాది మంది దానివైపు ఆకర్షింపబడ్డారు. ప్రశస్త క్రైస్తవాన్ని చేబూనుటకు ఒక దేనారము ఖర్చుపెట్టుట మాని అబద్ధాన్ని, అసత్య సిద్ధాంతములను కొనుటకు వేలకు వేలు ఖర్చుపెట్టుచున్నాడు. మానవ జీవనారంభమునుండే మన రక్షణ సంకల్పించబడింది (ఆది.కా. 3:15). మానవజాతి ఆరంభము నుండి యున్నదాని విలువ సంకుచితం చేయుట అసంభం. సువార్తకు సాటియైనది మరొకటి లేదు. క్రైస్తవ్యము దేనికీ తక్కువ కాదు. క్రైస్తవ్యములో మానవునికి అన్నీ లాభాలే. ఈ భూమిపై దుర్ధశనుండి భద్రత, తదుపరిలోకంలో నరకం నుండి విమోచన అతనికి లభించు చున్నది. ఈ లోకంలో క్రైస్తవ్యానానికి క్లిష్ట కాలములు వచ్చినను, తన మార్గంలో వచ్చే అనేక ఆశీర్వాదములతో అవి ఎన్నదగినవి కావు.

“దప్పిగొనిన వారలారా నీళ్లయొద్దకు రండి. రూకలు లేనివారలారా మీరు వచ్చి కొని భోజనము చేయుడి. రండి, రూకలు లేకయే ఏమియు నియ్యకయే ద్రాక్షరసమును పాలను కొనుడి. ఆహారము కాని దాని కొరకు మీరేల రూకలిచ్చెదరు? సంతుష్టి కలుగజేయని దానికొరకు మీ కష్టార్జితమును ఎందుకు వ్యయపరచెదరు? మీ ప్రాణము సారమైన దాని యందు సుఖింపనియ్యుడి” (యెషయా 55:1-2).

- గాడ్ఫ్రైడ్ క్వో

# దేవుడు ఎవరిని అంగీకరిస్తాడు?

## Who can be accepted of God?

*- Robert L. Moss*

దేవుడు ఎవరిని అంగీకరిస్తాడు? ఈ ప్రశ్న చాలా ప్రాముఖ్యమైనది. ఇది ఒకని ఆత్మ రక్షణను గూర్చిన ప్రాముఖ్యత కలిగి ఉన్నది. ఒకని ఆత్మ నిత్య జీవంలో ప్రవేశించాలంటే మొదట అతడు దేవుని అంగీకరించివుండాలి. పేతురు పరిశుద్ధాత్మ ప్రేరేపితుడై మన ప్రశ్నకు జవాబు ఇస్తున్నాడు. ''దేవుడు పక్షపాతికాడని నిజముగా గ్రహించి యున్నాను. ప్రతి జనములోను ఆయనకు భయపడి నీతిగా నడచుకొను వానిని ఆయన అంగీకరించును" (అ.పొ.కా. 10:34,35). దేవుడు పక్షపాతి కాడని పేతురు మాత్రమే కాదు గాని పౌలుకూడా దీనిని గుర్తించినట్లు మనం గమనించగలము.

"యూదుడని హెల్లెనీయుడని భేదము లేదు. ఒక్క ప్రభువే అందరికీ ప్రభువైయుండి తనకు ప్రార్థన చేయువారందరి ఎడల కృప చూపుటకు ఐశ్వర్యవంతుడైయున్నారు" (రోమా 10:12).

సువార్త ద్వారా రక్షణపొందే అవకాశం ప్రజలందరూ కలిగియున్నారని లేఖనాలు తెలియంజేస్తున్నాయి... ''ఆయన మనుష్యలందరూ రక్షణపొంది సత్యమును గూర్చిన అనుభవ జ్ఞానము గలవారై యుండవలెనని యిచ్ఛయించు చున్నాడు" (1తిమోతి 2:4) అని పౌలు పేర్కొన్నాడు. 'సమస్త' జనులను తనయొద్దకు రమ్మని యేసు పిలచుచున్నారు (మత్తయి 11:28). దప్పిగొనువాడు రావచ్చును. ఇచ్ఛయించు వాడు జీవజలమును ఉచితముగా పొందవచ్చును (ప్రకటన 22:17). దేవుని చేత పిలువబడి తనకు విధేయులైన వారికందరికి నిత్యరక్షణ యేసు కలుగజేయును (హెబ్రీ 5:10). దేవుడు అంగీకరించుటకు ఆయన యందు భయభక్తులు కలిగి యుండవలసిన ఆవస్యతను పేతురు బోధిస్తున్నాడు. రోమా 1:18 లో దేవుని ఔన్నత్యమును అంగీకరిం పని వారికి దేవుని ఉగ్రత బయలుపరచ బడునని వ్రాయబడివున్నది.

ఒకరు దేవునిచే అంగీకరింపబడి వుండాలంటే వారు నీతిమంతులై ఉండాలని పేతురు పేర్కొన్నాడు. నీతిగా జీవించడం

అనేది ధర్మశాస్త్రానికి (పాతనిబంధనను) లోబడి వుండటం ద్వారా రాదు గాని విశ్వాసం, మారుమనస్సుల ద్వారా రక్షణ కలుగుతుంది (ప్రకటన 3:22, 4:13 పిలిప్పీ 3:9).

క్రీస్తులో నీతిని కనుగొనగలమని 2కొరింథి 5:21, 1యోహాను 2:22ను బట్టి తెలుస్తోంది. కాబట్టి ఒకడు విశ్వాసము ద్వారా క్రీస్తులోనికి రాగలడు. "క్రీస్తులోనికి బాప్తిస్మము పొందిన మీరందరూ క్రీస్తును ధరించుకొనియున్నారు" (గలతీ 3:27). రోమా 6:3,4లలో చెప్పబడినట్లు క్రీస్తు యేసులోనికి బాప్తిస్మము పొందిన మనమందరము ఆయన మరణ పునరుత్థానములలో పాలుపొందు చున్నాము. రక్షణ అనగా నిరంతరం జీవింపచేసే విశ్వాసక్రియ. పనిచేస్తున్న నీతితత్త్వము దేవునికి ఎల్లప్పుడూ నీతిమంతులుగా వుండాలని నిబంధన బోధలైవున్నది.

కాబట్టి ఎవరైతే దేవునికి భయపడుచూ నీతిగా జీవిస్తారో వారిని ఆయన అంగీకరిస్తాడని ఈ అంశం ముగించు కొందాం.

- రాబర్ట్ మోసె

# WHEN NO ONE CARES...

"... as you have always obeyed. not in my presence only, but now much more in my absence, work out your own salvation with fear and trembling." (Philippians 2:12)

The apostle Paul commended these good people because they were just as faithful in their obedience to God when he was gone from them as when he was with them. It isn't always this way. We have the Sunday Christians who wouldn't be recognized as such on weekdays. There is nothing finer than to be recognized as such on weekdays. There is nothing finer than to be consistent in our actions and attitudes. It is unfortunate when Christian parents can't be the same at home as on the job, or at church services.


A flower does not bloom more beautifully because there are many who are watching with appreciation. It would be just as lovely in a deserted place with no eyes to admire it. The stars shine down with as much wonder and mystery in the untraveled desert as in the crowded cities. We are still who we are... wherever we are. To wear the name "Christian" is an honor... and a responsibility.

- A.W. Chism

# విశ్వాసమును తుదముట్టించుట

## Moving ahead to finish our faith

- *Garell L. Forehand*



ఈ ఆర్టికల్ చదువుతున్న వారిలో అనేకులు విశ్వాస విషయములో దేవునికి లెక్క అప్పగింపవలెననే విషయాన్ని బాగా ఎరుగుదురు. 'నేను ఆయనననని మీరు విశ్వసించని యెడల మీ పాపములోనే యుండి చని పోవుదురని' యేసు చెప్పారు (యోహాను 8:24). యేసు ఆయన శిష్యులకు ఆజ్ఞాపిస్తూ 'నమ్మి బాప్తిస్మము పొందినవాడు రక్షింప బడును నమ్మనివానికి శిక్షవిధింప బడును' (మార్కు 16:16) అని చెప్పియున్నాడు. పౌలు దేవుని నడిపింపు వలన 'విశ్వాసము ద్వారా నీతి మంతులముగా తీర్చ బడుదుము' (రోమా 5:1) అని క్రైస్తవులకు తెలియ పరచి యున్నాడు. విశ్వాసము లేకుండా దేవునికి యిష్టుడై యుండు అసాధ్యము (హెబ్రీ 11:6) అని హెబ్రీ గ్రంధకర్త వ్రాస్తున్నాడు. బాధ్యత గల ప్రజలు రక్షణ విషయములో నిజమైన నిరీక్షణ కలిగి యుండాలి. ఇది కాదనలేని విషయం. నేటి ప్రపంచములోని అధిక జనాంగము దేవుని యందలి విశ్వాస విషయములో తాము చేయవలసిన పనిని పూర్తి చేయలేక పోతున్నారు. వ్యవసాయ దారుడు వ్యవసాయం సరిగా చేయలేకపోతే అతడు పంటకోయలేడు. పరుగు పందెంలో పరుగు ప్రారంభించి గురి చేరకపోతే అతడు ఆ

పందెంలో నెగ్గలేదు. అలాగే ఒకని విశ్వాస విషయములో కూడా పూర్తి చేయవలసిన పద్ధతి వుంది. అది పూర్తి చేయవలసిన బాధ్యత తనపై వుంది. అది పూర్తి చేయకపోతే అతడు రక్షింప బడుట అసాధ్యము.

యెాహాను 12:42,43లో వున్న దృష్టాంతం చూచినట్టయితే అధికారులలో అనేకులు ఆయనయందు విశ్వాసముంచిరి గాని సమాజములోనుండి వెలివేయుబడుదుమేమో అని పరిసయ్యులకు భయపడి వారు ఒప్పుకొనలేదు. వారు దేవుని మెప్పుకంటే మనుష్యుల మెప్పు ఎక్కువగా ఆపేక్షించిరి. యేసు విషయంలో యూదుల అధికారులు విశ్వాసమును మొదలుపెట్టారు. కాని అది పూర్తిచేయుటకు కావలసినది చేయలేక పోయారు. నోటితో ఒప్పుకోవడమనేది విశ్వాసమును పూర్తిచేయుటలో భాగము మాత్రమే (మత్తయి 10:32). విశ్వసించుట, ఒప్పుకొనుట అనేవి రెండు వేరు వేరు అంశాలు. నీవు హృదయంలో విశ్వసిస్తావు. నోటితో ఒప్పుకొందువు. (రోమా 10:10) అయితే ఈ రెండు అంశములు కలిసినపుడే ప్రభునియందు మనవిశ్వాసము పరిపూర్ణమగుట జరుగుతోంది.

ఆత్మావేశముతో యాకోబు వ్రాసిన పత్రికలో వేరొక సాదృశ్యము కనబడుతోంది. "దేవుడొక్కడేయని నీవు నమ్ముచున్నావు ఆలాగ నమ్ముట మంచిదే; దయ్యములను నమ్మి వణుకుచున్నవి" (యాకోబు 2:19). దయ్యములు క్రీస్తును ఆయన అధికారమును అంగీకరించుచున్నవి. యేసు దేవుని కుమారుడని నోటితో ఒప్పుకొంటు న్నాయి (మార్కు 5:7,8). కాని అవి ఆయనకు విధేయతను చూపించలేక పోతున్నాయి. రక్షించబడటానికి ఆయన దగ్గరకు రాలేకపోతున్నాయి.

నీవు నిజదేవుని విశ్వసించినట్టయితే విశ్వాసమును తుదముట్టించే సరియైన మార్గములో నీవున్నట్లు యాకోబు తన పత్రిక ద్వారా తెలియజేస్తున్నాడు. అది మంచిది. అది పూర్తిచేయాలంటే సరియైన చోట ఆగాలి. రక్షించబడటానికి విశ్వాసమొక్కటే చాలదు. అది పూర్తిచేయాలంటే క్రీస్తుదేవుని కుమారుడని నోటితో ఒప్పుకోవాలి ఆయనకు పూర్తిగా లోబడాలి. ఈ రెండూ ఒకేసారి జరగాలి.

**- గేరల్ ఫోర్ హేండ్**

# ప్రధానాంశాల్ని ప్రక్కన పెట్టకు

## We can never leave the fundamentals

*- Wendel Winkler*

ఒకడు భవనం నిర్మించదలిస్తే ముందు దానికి పునాది వేస్తాడు. ఆ పునాది మీదనే తన కిష్టమైన రీతిలో భవనాన్ని నిర్మిస్తాడు. భవన నిర్మాణం పూర్తి అయిన తరువాత అతడు దాని పునాదిని తీసివేయలేడు కాని దానిని ఇంకనూ బలపరచగలడు. అలాగే గణిత శాస్త్రంలో కూడా విద్యార్థి బీజగణితము, రేఖాగణితము, త్రికోణ శాస్త్రము, గుణకార, భాగాహారములన్నీ నేర్చుకోవాలి.

అలాగే మనం బైబిలు పఠనంలో కూడా. క్రీస్తును గూర్చిన మూలోపదేశము మాని సంపూర్ణులమగుటకు సాగిపోదము (హెబ్రీ 6:1). 'అనీతిమంతుల కొరకు నీతిమంతుడైన క్రీస్తు శరీర విషయములో చంపబడియు ఆత్మ విషయములో బ్రతికింపబడి పాపముల విషయములో ఒక్కసారే శ్రమపడెను' (1పేతురు 3:18). మనం మన ప్రభువు యొక్క జ్ఞానం కొరకు క్రీస్తు కృపలో ఎదగాలి.

బోధకులై యుండవలసిన వారు దేవోక్తులనునేర్చుకొనునట్లు మనమున్నాము (హెబ్రీ 5:12-14). అయితే మనం క్రీస్తును గూర్చిన బైబిలు మూల సిద్ధాంతాల్ని మార్చటానికి చూడటం, లేక పూర్తిగా పాటించకపోవడం చేయరాదు. మనం వాటిని పాటించాలి. మరల మరలా పాటించాలి. బైబిలులోని ప్రధానాంశాల్ని మనం ఎరుగక పోతే మనం మరి ఎక్కువగా చదవాలి. నేర్చుకోవాలి. మనం వాటిని బాగా చదివినట్లయితే మనమనస్సుల్లో అవి స్థిరంగా నాటబడతాయి. వాటిని మనం పదేపదే స్మరణకు తెచ్చుకోవాలి (1పేతురు 1:12-14). చాలా సంవత్సరాలు పవిత్ర గ్రంథం బోధిస్తున్న డేవిడ్ లిప్స్‌కోంబ్ ఒకరోజు బాప్తిస్మము అనే అంశాన్ని చదవటం ఆయన శిష్యుడు గమనించాడు. ఆ శిష్యుడు ఆయనను ఇప్పుడు కూడా బాప్తిస్మము అనే అంశాన్ని చదవటం నాకు ఆశ్చర్యంగా వుందని చెప్పాడు. అందుకు డేవిడ్ లిప్స్‌కోంబ్ ఏమన్నాడో తెలుసా? నేను ఈ అంశము గురించి నాకు ఇంకనూ తెలియనిదేమైనా ఉందేమో అని భయపడుతున్నాను. మూల సూత్రాలను ఎప్పుడు విడిచిపెట్టకూడదు అన్నాడు.

ప్రతి జనాంగము ఏదో కొత్త బోధ చేయాలనే తపనతోవుంది. అందమైన అబద్ధాలు ఇందులో చోటు చేసుకొంటున్నాయి. ఆ భ్రష్టత్వపు ఊబిలో పడకుండా వుండాలంటే ఫండమెంటల్స్‌పై పట్టువుండాలి.

**- వెండల్ వింక్లర్**

# రాజ్యము యొక్క విలువ

## The Value of the Kingdom

*- Garry C. Hampton*



దేవుని రాజ్యమును కనుగొనువారు గొప్ప విలువైన ముత్యమును కనుగొందురు.

యేసు చెప్పిన దిగువ ఉపమానములు సూక్ష్మమైనవే అయినను శక్తివంతమైనవి. "పరలోక రాజ్యము పొలములో దాచబడిన ధనమును పోలియున్నది. ఒక మనుష్యుడు దాని కనుగొని దాచిపెట్టి అది దొరికిన సంతోషముతో వెళ్లి తనకు కలిగిన దంతయు అమ్మి ఆ పొలమును కొనును. మరియు పరలోక రాజ్యము మంచి ముత్యములను కొన వెదకుచున్న వర్తకుని పోలియున్నది. అతడు అమూల్యమైన ముత్యమును కనుగొని పోయి తనకు కలిగిన దంతయు అమ్మి దానిని కొనును" (మత్త 13:44-46).

**దాచబడిన ధనము మరియు అమూల్యమైన ముత్యము**

మొదటి ఉపమానములో ఒక మనుష్యుడు పొలములో దాచబడిన ధనమును కనుగొన్నాడు. అతడు దానిని దాచిపెట్టి వెళ్లి తనకు కలిగిన దంతటితోను ఆ పొలమును కొన్నాడు. ఆ రీతిగా ఆ ధనాన్ని పొలాన్ని స్వాధీనం చేసుకొన్నాడు.

పూర్వకాలంలో ప్రజలు తమ ధనాన్ని పొలములో రహస్యంగా దాచుకొనేవారు. ఆ ధనాన్ని దాచినవాడు చనిపోతే దాని ఆచూకీ ఎవరికీ తెలిసేదికాదు. ధనాన్ని భూమిలో పాతిపెట్టడం అనైతికం అని కొందరంటారు. గాని ఎడెర్‌షీమ్ అను గ్రంథకర్త "Life and Times of Jesus the Messiah" అను పుస్తకంలో ఈలాగు వ్రాసాడు : "అది యూదుల చట్టప్రకారమున్న చర్యయే. పొలము కొన్నవానికి ఆ పొలములోపల యున్నదంతటిని అనుభవించుటకు హక్కున్నది".

రెండవ ఉపమానములో వర్తకుడొకడు అందమైన ముత్యముల కొరకు వెదకుచున్నాడు. అతడు అమూల్యమైన ముత్యమును కనుగొనినప్పుడు తనకున్న దంతటిని అమ్మి దానినికొన్నాడు. ధననిధిని పొలములో కనుగొన్నావాడు బహుశ అనుకోకుండగనే దానిని కొనినను, ఈ వర్తకుడైతే తనకు కావలసిన విలువైన ముత్యముల కొరకు వెదకుచున్నాడు. సత్యం ఒక్కసారి అనుకోకుండగనే మనకు బయలు పడవచ్చు, లేదా దాన్ని వెదకి మనం కనుగొనవచ్చు. సమరయ స్త్రీ మొదటి సందర్భానికి ఉదాహరణగా యున్నది. ఐతియొపీయ ఘనుడు రెండవ దానికి ఉదాహరణగా యున్నాడు (యోహాను 4:అ.పొ.కా.8). ఒకడు దాన్ని ఏలాగు కనుగొన్నాడో ముఖ్యం కాదు. కనుగొనిన తరువాత దాని శక్తిని గమనించి తనకున్న దంతయు వెచ్చించి దానిని సంపాదించుకోవాలి.

రాజ్యము యొక్క శ్రేష్ఠమైన విలువను బట్టి మనందరం త్యాంగ చేయాలి.

ఈలోక ధనం అంతటి కంటే దేవుని రాజ్యము విలువైనది. దానిని కొనడానికి యేసు చెల్లించిన మూల్యాన్ని బట్టి దాని విలువను కనుగొనవచ్చును. ఆయన తన స్వంత రక్తంతో దాన్ని కొన్నారు (అ.పొ.కా. 20:28). ఈ లోకధనం అంతటి కంటే ఒకని ఆత్మ ఎంత విలువైనదో అట్లే దేవుని రాజ్యం కూడాను (మత్తయి 16:24). రాజ్యము యొక్క అసలైన విలువను గ్రహించిన తరువాత ఒకడు దాన్ని కనుగొనుటయే తన జీవిత ముఖ్యోద్దేశముగ చేసుకోవాలి. "మొదట మీరు దేవుని రాజ్యమును ఆయన నీతిని వెదకుడి అప్పుడవన్నియు మీకు అనుగ్రహింపబడును" అని యేసు చెప్పెను (మత్తయి 6:33). దేవుడొక్కడినే మన యజమానిగా ఎంచుకోవాలని ప్రభువు బోధించారు. ఏలయనగా యజమానులు

ఎక్కువైతే నమ్మకత్వము కుంటుబడును (24 వచనం).

ఒకడు రాజ్యముయొక్క నిజమైన విలువను గ్రహించిన తరువాత, దాన్ని సంపాదించుకొనడానికి ఎనలేని తృష్ణగొని యుండును. నిజానికి తన జీవితంలో రాజ్యమును కలిగి యుండడానికి తనకున్న దంతటిని త్యాగం చేయును (మత్తయి 16:24-25). పౌలు తాను యూదులలో నిష్ఠగలవాడనని చెప్పుకొన్నాడు. అయినను క్రీస్తును సంపాదించుకొనుటకు అతడు అంతటిని నష్టముగా ఎంచుకొన్నాడు (ఫిలిప్పీ 3:7-8). రోమాలోని సహోదరులు ఉత్తమమును దేవునికి అనుకూలమునగు సజీవ యాగముగా తమ శరీరములను సమర్పించుకొనాలని అతడు హెచ్చరించాడు. అట్టి సేవయుక్తమైనది (రోమా 12:1-2).

## రాజ్య సంపాదనలో ఆనందము

దాచబడిన ధనమును కనుగొనిన వాడు గొప్పగా స్పందించాడు. "అది దొరికిన సంతోషముతో వెళ్లి తనకు కలిగినదంతయు అమ్మి ఆ పొలమును అతడు కొన్నాడు". క్రీస్తు రాజ్య పౌరుడుగా యుండుటకు పౌలు సమస్తాన్ని వదులు కొన్నాడని చూచాం. అయినను ఫిలిప్పీయులకు వ్రాస్తు, "ఎల్లప్పుడు ప్రభువు నందు ఆనందించుడి, మరల చెప్పుదును ఆనందించుడి" యని అతడు చెప్పగలిగాడు (ఫిలిప్పీ 4:4). కలిమి యందును లేమి యందును కూడ సంతృప్తి కలిగి యుండుటకు అతడు నేర్చుకొన్నాడు. లేమిలో యున్నంత మాత్రాన పౌలు యొక్క ఆనందానికి కొరత లేదు. ఏలయనగా తనను బలపరచు క్రీస్తునందే అతడు సమస్తమును చేయగలిగెను (ఫిలిప్పీ 4:10-13). ఒకడు అమూల్యమైన దానిని కనుగొన్నప్పుడు, మిగతావన్నీ వదలిపెట్ట గలడు.


ముత్యముల వర్తకుని ఉపమానంలో అతని సంతోష స్థావరాన్ని గూర్చి మనం ఆలోచించవచ్చును. అతడు ఏకాగ్రత గలవాడు. అతనికి కావలసిన విలువైన ముత్యం దొరికినప్పుడు దాని కొరకు అన్నీ వదిలిపెట్టాడు (ఫిలిప్పీ3:13-14 చూడుము). మనం కూడ గొప్ప సంతోషాన్ని పొందాలంటే, మనం పరలోకానందంపై ఏకాగ్రత కలిగి యుండాలి. ఐతియొపీయునివలె దేవునికి లోబడుటకు దేనిని అభ్యంతరముగ ఎంచ కూడదు. దేవునికి లోబడుట సంపూర్తికాగానే అందరు సంతోషముతో తమత్రోవను వెళ్లవచ్చును!

- గేరీ సి. హాంప్టన్

# ఒకే ఒక్క శరీరము

## The One Body

*- Bill Nicks*




ఒకే ఒక్క శరీరమున్నదని అది సంఘమని క్రొత్త నిబంధన విపులముగా బోధించుచున్నది. కొలస్స 1:18, 1కొరింథీ 12:13,20; ఎఫెసీ 4:4-6 చదువుము. ఎఫెసీ 4లో దేవుడు క్రీస్తు, పరిశుద్ధాత్ముడు ఏకమైయున్న రీతిని సంఘము కూడ ఏకత్వము, ఐక్యత కలిగి యుండాలని వక్కాణించబడినది.

**బైబిలు పరిపూర్ణమైన దేవుని వాక్యమా?**

బైబిలు పరిపూర్ణ (పొరబడని) దేవుని వాక్యమని మనం నమ్ముచున్నాము. అట్లయినచో సత్యదేవుండ్లు అనేకులున్నారని, సత్య సంఘాలు అనేకములున్నాయని చెప్పే మాటలలో సత్యం యేమీలేదు. 1కొరింథీ 8:5లో పౌలు ఇట్లు చెప్పుచున్నాడు. "దేవతలనబడినవారును, ప్రభువు లనబడినవారును అనేకులున్నారు. ఆకాశమందైనను భూమిమీద నైనను దేవతలనబడినవి యున్నను మనకు ఒక్కడే దేవుడున్నాడు. ఆయన తండ్రి; ఆయన నుండి సమస్తమును కలిగెను. ఆయన నిమిత్తము మనమున్నాము. మరియు మనకు ప్రభువు ఒక్కడే, ఆయన యేసుక్రీస్తు. ఆయన ద్వారా సమస్తమును కలిగెను. మనము ఆయన ద్వారా కలిగినవారము" (1కొరింథీ 8:5-6). అదేరీతిగా సంఘములనబడినవి అనేకములున్నను, ఒకే ఒక్క నిజసంఘ మున్నది; అది యేసుక్రీస్తు ద్వారా ఆయనచే నిర్మించబడెను. క్రొత్తనిబంధన దానిని గూర్చియే చెప్పుచున్నది (మత్తయి 16:18).

అలాగయితే "మీ డినామినేషన్ ఒక్కటే నిజమైన సంఘమా?"యని కొందరన

వచ్చును. అట్లు కానేకాదు. బైబిలులో బయలు పరచబడిన సంఘంమెుక్కటే నిజమైన సంఘమని మా ఉద్దేశ్యము. సంఘము యొక్క ప్రతి అంశమును బయలు పరచుమాదిరి ఒకటి క్రొత్త నిబంధనలో మనకీయబడినది (2తిమోతి 1:13; తీతు 2:1,7,8; రోమా 6:17). సంఘము ఏకైక చక్రవర్తియు రాజులకు రాజును (ప్రభువులకు ప్రభువునైన క్రీస్తుచే పరిపాలింప బడుచున్నది (1తిమో 6:15). ఆయన అన్నిటిలో ప్రధముడు, ఏలయనగా ఆయన సంఘము కొరకు తన ప్రాణమర్పించెను (మత్తయి 28:18; కొలస్స 1:18; అపో.కా. 20:28). అందువలన సంఘము ఒక డినామినేషన్ కాజాలదు. అది డినామినేషన్ల కలయికకాదు, వాటన్నిటికి అది వేరైనది.

డినామినేషన్లు ఆయనశరీరము యొక్క శాఖలమని తలస్తారుగాని నిజానికి వారు ఆయన ఏకైక శరీరముతో పోరాడుచు, దానిని ఎదురాడుదురు. వారి మానవ కల్పిత నామములు, సిద్ధాంతములు, ప్రమాణ పుస్తకములు బైబిలు చెప్పు పేర్లకు, బోధకు వారికున్న అసంతృప్తిని తెలియజేయుచున్నవి.

- బిల్ నిక్స్

## *What Does Baptism in Water provide for a Person Who accepts It?*

### *Salvation*

| | |
|---|---|
| Salvation | Mark 16:16 |
| Remission of Sins | Act 2:38 |
| Sins Washed A way | Acts 22:16 |
| Putting Off Sins | Col. 2:11, 12 |
| Forgiveness | Colossians 2:11, 12 |
| Cleansing | Ephesians 5:26 |
| Sanctification | Eph. 5:26 |
| Redemption | Eph. 1:7 |

### *Born Again*

| | |
|---|---|
| Being Born Again | John 3:3-5 |
| Blood of Christ | Romans 6:3, 4 |
| Can Call on the Lord | Acts 22:16 |
| Raised with Him | Colossians 2:12 |
| Wear Christ's Name | I Cor. 10:15 |
| Being God's Child | Gal. 3:26, 27 |
| Putting on Christ | Galatians 3-27 |

### *A New Creature*

| | |
|---|---|
| Being a New Creature | 2 Cor. 5:17 |
| A Good Conscience | I Peter 3:21 |

### *Added to the Church*

| | |
|---|---|
| Added to the Church. | Acts 2:41,47 |
| Entering the Body | I Cor. 12:13 |
| Entering the Kingdom | Jn. 3:3-5 |

### *In Christ*

| | |
|---|---|
| Get into Christ | Galatians 3:27 |
| All spiritual Blessings | Eph. 1:3 |
| Accepted of God | Eph. 1:6 |
| Faithful | Eph. 1:2 |
| Holy, Without Blame | Eph. 1:4 |
| Heir to His Inheritance | Eph. 1:11 |
| Sealed with His Spirit | Eph. 1:13 |

# మార్పులేని సంఘము

## The Changeless Church

*- W. Douglass Harris*



సంఘములో వున్న అనేకులు మార్పు
ావాలంటున్నారు. సంఘము నేటి కాలానికి
అనుగుణంగా మార్పు జెందకపోతే అది
ున్నుట కష్టమని వారంటారు. ఇట్టి భావం
్వయం విరుద్ధం. ఏలయనగా మానవుడు
ల్లప్పుడు స్థిరమైన దానిని, మార్పులేని
ానిని కోరుకొంటాడు. మార్పులేని
ంగతులలో క్రీస్తు సంఘమొకటి. దాని
ాముఖ్య లక్షణాలలో సంఘము మార్పు
ేనిది. అది పనిచేయుట కుపకరించు
ద్ధతులు మారవచ్చును గాని దాని దైవిక
ర్మాణములో ఎవ్విధమైన మార్పు కనబడదు.

**దైవావేశ అంశము**

సంఘము మార్పులేనిదను అంశము దైవావేశముతో ముడిపడి యున్నది. అది ఎన్నటికిని నాశనము గాక యుగయుగములు నిలుచునని దానియేలు ప్రవచించాడు (దానియేలు 2:44). హెబ్రీ పత్రిక లేఖకుడు ఆ పత్రికను చదువు వారొక స్థిరమైన, నిశ్చలమైన రాజ్యమును పొంది యున్నారని తెలియజేసెను (హెబ్రీ 12:28). యిది క్రొత్త నిబంధన సంఘ నిర్మాణికుడైన మన ప్రభువు బోధకు సమన్వయించి యున్నది (మత్తయి 16:18).

**సంఘము ఏల మార్పులేనిది?**

**1. అది దేవుని నిత్య సంకల్పము యొక్క నెరవేర్పు** : ఎఫెసులో యున్న క్రీస్తు సంఘమునకు పౌలు ఇట్లు వ్రాసెను: "దేవుడు మన ప్రభువైన క్రీస్తు యేసునందు చేసిన నిత్య సంకల్పము చొప్పున, పరలోకములో ప్రధానులకును, అధికారులకును సంఘము ద్వారా తన యొక్క నానావిధమైన జ్ఞానము ఇప్పుడు తెలియజేయబడవలెనని" ఉద్దేశించె ను (ఎఫెసీ 3:8-11). సంఘమును గూర్చి

దేవుడు ఏదో ఒకదానికి బదులుగా తలంచలేదు. రాజ్యమునకు బదులుగా ఆయన సంఘమును స్థాపించలేదు. నిజానికి రాజ్యము, సంఘము ఒక్కటేయని లేఖనములు బోధించుచున్నవి (మత్తయి 16:18, 19; కొలస్స 1:13). దేవుడు ఆదిలోనే సంఘమును సంకల్పించెను. దేవుడు సంకల్పించిన దానికి మార్పు యేమీ అక్కరలేదు. ఆయన ప్రయోగాలు చేసి ముగింపునకు రాలేదు. ఆయన దేనినైనా ఆరంభించకముందు అదెట్లు పనిచేయునో ఎరుగును. సంఘ నిర్మాణికుడు దానిని పరిపూర్ణముగా నిర్మించెను గనుక అది మార్పులేనిది.

**2. సంఘము యొక్క అవసరతను కల్పించిన పాపము మార్పులేనిది:** పాపపు అభ్యాసము నుండి రక్షింపబడిన వారిచే సంఘము సమకూడి యున్నది (అపొ.కా. 2:47;1 యోహాను 5:19). పాపి దేవుని యొద్దకు చేరే మార్గము సంఘమై యున్నది (ఎఫెసీ 2:16-18;3:12). పాపం వున్నంత కాలము సంఘము యొక్క అవసరత యుండును. పాపులు రక్షింపబడుటకు ఒక మార్గముగా సంఘము నిర్మించబడియున్నది. ఆ అవసరం ఇంకా అలాగేయున్నది మార్పులేదు.

**3. దాని ఉనికిని సాధ్యపరచిన రక్తము మార్పులేనిది:** సంఘము క్రీస్తు యొక్క ప్రశస్త రక్తముచే కొనబడినది (అపొ.కా. 20:28; 1 పేతురు 1:18, 19). క్రీస్తు రక్తముచే కొనబడని సంఘముల ఆకారములో మార్పులు సంభవించును గాని ఆయన రక్తమువలె క్రీస్తు సంఘము కూడ మార్పులేనిది (హెబ్రీ 10:11,12,14).


**4. దాని శిరస్సైన క్రీస్తు మార్పులేనివాడు:** సంఘమైన ఆయన శరీరమునకు క్రీస్తు శిరస్సయి యున్నాడు (ఎఫెసీ 1:22, 23; కొలస్స 1:18). "యేసుక్రీస్తు నిన్న నేడు ఒక్కటే రీతిగా యున్నాడు; అవును యుగయుగములకును ఒక్కటే రీతిగా యుండును" (హెబ్రీ 13:8). క్రీస్తు సంఘమునకు శిరస్సు ఎవరని ఎవరైనా అడిగితే, శతాబ్దముల తరబడి ఆ ప్రశ్నకున్న జవాబు ఒక్కటే -క్రీస్తు!! సంఘమునకున్న ఏకైక శిరస్సు క్రీస్తే. రెండు వేల సంవత్సరములకు పైగా ఆ శిరస్సు లో మార్పులేదు. దేవునిచే నిర్మించబడిన సంఘమునకున్న శిరస్సు సజీవుడైనవాడు. ఆయన సమాధిలోనే యుండిపోక తిరిగి లేచి సజీవుడై యున్నవాడు. మిగతా మతాలకు క్రైస్తవ్యమునకు వున్న గొప్ప వ్యత్యాసము యిదే. మార్పులేని శిరస్సయిన క్రీస్తు సర్వాధికారము కలిగియున్నాడు.

- డబ్ల్యు. డగ్లస్ హేరిస్

# కొత్త నిబంధన సంఘము

## The New Testament Church

*- V.P. Black*



మన ప్రభువైన యేసుక్రీస్తు సంఘము ఈ లోకంలోయున్న గొప్ప మహిమగల సంస్థయై యున్నది. సంఘము స్థాపించబడక కొన్ని వందల సంవత్సరములకు ముందే దాన్ని గూర్చి దేవుని ప్రవక్తలు ప్రవచించిరి. యెషయా ఇట్లు ప్రవచించెను:

"అంత్య దినములలో పర్వతములపైన యెహోవా మందిర పర్వతము పర్వత శిఖరముల పైన స్థిరపరచబడి కొండల కంటే ఎత్తుగా ఎత్తబడును. ప్రవాహము వచ్చినట్టు సమస్త అన్యజనులు దానిలోనికి వచ్చెదరు. ఆ కాలమున సీయోనులో నుండి ధర్మ శాస్త్రము, యెరూషలేములో నుండి యెహోవా వాక్కు బయలు వెళ్లును. జనులు గుంపులు గుంపులుగా వచ్చి యాకోబు దేవుని మందిరమునకు యెహోవా పర్వతమునకు మనము వెళ్లుదుము రండి. ఆయన తన మార్గముల విషయమై మనకు బోధించును.

మనము ఆయన త్రోవలలో నడుతము అనిచెప్పుకొందురు" (యెషయా 2:2-3).

" ఆ రాజుల కాలములలో పరలోక మందున్న దేవుడు ఒక రాజ్యము స్థాపించును. దాని కెన్నటికిని నాశనము కలుగదు. ఆ రాజ్యము దాని పొందిన వారికి గాక మరెవరి కిని చెందదు; అది ముందు చెప్పిన రాజ్యములన్నిటిని పగులగొట్టి నిర్మూలము చేయును గాని అది యుగముల వరకు నిలుచును" (దానియేలు 2:44).

యేసుక్రీస్తు పునరుత్థానుడైన తరువాత మొదటి పెంతెకోస్తు దినమున సంఘము స్థాపించబడగా యెషయా, దానియేలుల ప్రవచనములు నెరవేరినవి.

"యేసు ఫిలిప్పుదైన కైసరయ ప్రాంత ములకు వచ్చి - మనుష్య కుమారుడెవరని జనులు చెప్పుకొనుచున్నారని తన శిష్యుల నడుగగా, వారు కొందరు బాప్మిస్మమిచ్చు యోహాననియు, కొందరు ఏలియా అనియు, కొందరు యిర్మియా అనియు లేక ప్రవక్తలలో ఒకడనియు చెప్పుకొను చున్నారనిరి. అందు కాయన మీరైతే నేనెవడనని చెప్పుకొను చున్నారని వారినడిగెను. అందుకు సీమోను పేతురు - నీవు సజీవుడగు దేవుని కుమారుడైన క్రీస్తువు అని చెప్పెను. అందుకు యేసు - సీమోను బర్యోనా నీవు ధన్యుడవు, పరలోకమందున్న నా తండ్రి ఈ సంగతినీకు బయలుపరచెనే గాని నరులు నీకు బయలు పరచలేదు. మరియు నీవు పేతురువు. ఈ బండ మీద నా సంఘమును కట్టుదును. పాతాళలోక ద్వారములు దానియెదుట నిలువ నేరవని నేను నీతో చెప్పుచున్నాననెను" (మత్తయి 16:13-18).

సంఘస్థాపకుని గూర్చి, నిర్మాణకుని గూర్చి బైబిలులో ఇంక యే వచనాలు లేకపోతే, నా సంఘమును నేను కట్టుదునని క్రీస్తు చెప్పిన మాటలను బట్టి ఆయనే దాని స్థాపకుడని, నిర్మాణకుడని మనకు గ్రహింపగును. ఆయన చెప్పినట్లే తన సంఘమును క్రీస్తు నిర్మించెను. అట్లయినప్పుడు క్రొత్త నిబంధనలో కనబడని మరింకొక సంఘము ఏదయినను క్రీస్తుచే నిర్మించబడలేదు.

ఒకడు తన స్వంత సంఘమును స్థాపించుకొనుటకు లేఖనములను బట్టి అతనికి అధికారము లేదు. అయినను మనుష్యులు తమ సొంత సంఘములను నిర్మించుచున్నారు. లూధరన్ సంఘము దాని స్థాపకుడైన మార్టిన్ లూధరుపేరును ధరించి యున్నది. జోసఫ్ స్మిత్ తన సంఘాన్ని స్థాపించాడు. మేరీ ఎడ్డీ బేకర్ తనకొక సంఘాన్ని నిర్మించుకొన్నది. ఇట్టి వారనే

కులను గూర్చి మనం చెప్పుకోవచ్చును. అయితే ఇక్కడొక సూక్ష్మసత్యం ఉన్నది: ప్రభువైన యేసుక్రీస్తుచే తప్ప మరెవనిచేనైనా నిర్మించబడిన ఏ సంఘమైనను క్రొత్త నిబంధనలో మనకు కనబడు సంఘము కాదు.

నిజమే, లక్షలాది ప్రజలు దిగువ రీతిగ తమ్మును తాము ప్రశ్నించుకొనరు. "నేను సభ్యుడైయున్న సంఘం క్రొత్త నిబంధనలో యున్నదా? నేనున్న సంఘము క్రీస్తుచే స్థాపించబడినదా? నేనున్న సంఘము క్రీస్తు నామమున పిలువబడుచున్నదా?".

ఈ ప్రశ్నలకు 'లేదు' అను జవాబు వచ్చినచో, తనచే నిర్మించబడలేని సంఘములను గూర్చి ప్రభువుచెప్పిన మాటను ఇప్పుడు విందాము: "పరలోక మందున్న నా తండ్రి నాటని ప్రతిమొక్కయు పెల్లగింపబడునని" యేసు చెప్పెను (మత్త 15:13).

"రండి మన వివాదము తీర్చుకొందము" అని ప్రభువు యెషయా ద్వారా ఎప్పుడో పలికెను (యెషయా 1:18). సంఘము యొక్క మూల్యమును గూర్చి ఇప్పుడు ఆలోచింతము:

"పురుషులారా మీరును మీ భార్యలను ప్రేమించుడి. అటువలె క్రీస్తుకూడ సంఘమును ప్రేమించి... దానికొరకు తన్నుతాను అప్పగించుకొనెను" (ఎఫెసీ 5:25).

మనము దేనికైనా వెచ్చించిన మూల్యమును బట్టి దాని విలువ కడతాము. యేసు సంఘము కొరకు తన ప్రాణమర్పించెను. గనుక అది విలువ లేనిదని మనం ఎట్లు అనుకొంటాము? "దేవుడు తన స్వరక్తమిచ్చి సంపాదించిన తన సంఘమును కాయుటకు పరిశుద్ధాత్మ మిమ్మును దేనియందు అధ్యక్షులుగా యుంచెనో ఆ యావత్తు మందను గూర్చియు మీ మట్టుకు మిమ్మును గూర్చియు జాగ్రత్తగా ఉండుడి" (అపో.కా. 20:28).

క్రీస్తు సిలువపై వ్రేలాడుటను జ్ఞాపకం చేసుకొందాము. ఆ బాధ ఎంత ఘోరమైనదంటే దేవుడు చీకటి కంబళితో ఈ భూమినంతటిని కప్పెను. ఆ చీకటిలో నుండి యేసు, "నాదేవా, నాదేవా నన్నేల చేయి విడిచితివి?" యని బిగ్గరగా అరచెను. క్రీస్తు సిలువపై యుండగా "అయ్యా నీవెందుకు మరణించు చున్నావు?" అని అడుగుదాం. "నేను సంఘము కొరకు చనిపోవుచున్నాను" అని ఆయన జవాబిస్తారు. "సంఘము అంత ప్రాముఖ్యమా?" "ప్రాముఖ్యము కాదు" అని ఆయన జవాబిస్తే నీవు నమ్ముతావా?

అనవసరమైన దానికొరకు క్రీస్తు శ్రమబొంది, రక్తము కార్చి, మరణించునా? సంఘము కొరకు క్రీస్తు చనిపోతే, సంఘము

లో లేకుండగనే ఒకడు రక్షింపబడగలిగితే, ఆయన చనిపోవడమెందుకు? మిత్రుడా నీవు దీన్ని చూడగలవా? "సంఘము కొరకు క్రీస్తు తన్ను తాను అప్పగించుకొనెను'' "సంఘమును ఆయన తన స్వరక్తమిచ్చి సంపాదించుకొనెను" "క్రీస్తు సంఘమునకు శిరస్సై యున్నలాగున..." "ఈ బండ మీద నా సంఘమును కట్టుదును" అను మాటలు గమనించుము.

క్రీస్తు రక్తము నుండి క్రీస్తు సంఘము ను విడదీయలేము. క్రీస్తు మరణమునుండి క్రీస్తు సంఘమును విడదీయలేము. క్రీస్తు రక్తము ప్రాముఖ్యమైతే, క్రీస్తు సంఘము ప్రాముఖ్యమే. ఏలయనగా ఆయన తన రక్తమిచ్చి సంఘమును సంపాదించారు. క్రీస్తు మరణం ముఖ్యమైతే, ఆయన సంఘము ముఖ్యమే. ఏలయనగా ఆయన సంఘము కొరకై తన ప్రాణమర్పించారు.

సంఘమును గూర్చి చులకనగా మాట్లాడువాడు క్రీస్తు రక్తమును గూర్చి చులకనగా మాట్లాడుచున్నాడు. క్రీస్తు సంఘములో ఉన్నా, లేకపోయినా రక్షింపబడ గలమని ఎవడైనను బోధించుచున్నయెడల, క్రీస్తు మరణం అనవసరం అని బోధిస్తున్నాడు. ఏలయనగా క్రీస్తు సంఘము కొరకు చనిపోయెను.

సర్వలోకమునకు సువార్త చాటుటే సంఘ కృషియైయున్నది "మీరు సర్వలోకము నకు వెళ్లి సర్వసృష్టికి సువార్త బోధించుడి" యని క్రీస్తు చెప్పెను (మార్కు 16:15).

సువార్త ప్రకటన యొక్క ప్రాముఖ్యతను ఆదిమ సంఘము గుర్తించింది. వారు సువార్త ప్రకటించుచు సంచారము చేసిరి. అపొస్తలులు తమ తోటిపనివారు, యెరూ షలేము మొదలుకొని భూదిగంతముల వరకు సువార్త చాటే పనిని కొనసాగించిరి. వారు యేసును, ఆయన పునరుత్థానమును ప్రకటించిరి. వారు ప్రారంభించిన కొద్ది సంవత్సరములలోనే రోమా సామ్రాజ్యమంత టి లోను సువార్త ప్రకటించిరి. చివరకు కైసరు చక్రవర్తి గృహస్తులకు కూడ వాక్యము బోధించిరి.

ఎన్నడు సువార్తను వినని వారికి సువార్త అందించు విషయంలో అనేక సంఘాలు నిర్లక్ష్యంగాయున్నారు. లవొదిక యలో యున్న సంఘము వలె వారున్నారు. వారు చల్లగానైనను, వెచ్చగానైనను లేరు. ఆ సంఘము ఆత్మీయంగా మరణించుచున్నది. వారి ఉదాసీనతే దానికి కారణం. సువార్త ఎన్నడు వినని వారికి సువార్త ప్రకటించే పనివారిని ప్రభువు పంపునట్లు ప్రార్థించుదాం.

- వి.పి.బ్లేక్

# నీవు వినుచున్నావా?

## Are You Listening?

*- Bill L. Williams*



నీవు హాజరైన బైబిలు తరగతులు
ఎన్ని? వినిన ప్రసంగాలు ఎన్ని?
వాటినుండి ఏమైనా నేర్చుకొన్నావా?
2పేతురు 3:18లో చెప్పబడి
నట్లు మన ప్రభువైన
యేసు కృపయందు
ను జ్ఞానమందును
నీవు పెరుగు
చున్నావా? ఇదొక
గొప్ప సవాలు! నీవు
వినేది గ్రహించుకొనే
లాగున దిగువ సంగతులను
దయచేసి గమనించుము.

**ీ వేలాగు వినుచున్నావో గమనించుము**

యేసు క్రీస్తు విత్తువాని ఉపమానము
చెప్పిన తరువాత "మీరేలాగు వినుచున్నారో
జాగ్రత్తగ చూచుకొనుడి" యని చెప్పారు
లూకా 8:18). మనమెట్లు వినుచున్నామో
దానిపై మనం ఏరకమైన నేలయో నిర్ధారించ
వచ్చును. ఎజ్రాయను శాస్త్రి మోషే ధర్మశాస్త్ర
మును చదువుటకు మొదలిడగా ఇశ్రాయే
ీయులందరు లేచి నిలువబడిరి (నెహెమ్యా
8:5). ఆరీతిగా వారు ఏకాభిప్రాయమును,
దేవుని యెడల తమ భక్తిని
ప్రదర్శించిరి. మనం కూడా ఈ
లోకసంగతులను ఒక ప్రక్కన పెట్టి దేవుని
వాక్యం కోసం వినుట యందు ఏకాగ్రత
కలిగియుండాలి.

**సహృదయం కలిగి వినాలి**

ధెస్సలోనికయులు వారికి దేవుని

వాక్యం బోధింపబడగా దానిని దేవుని వాక్యం వలెనే అంగీకరించినందున పౌలు వారిని అభినందించాడు (1థెస్స 2:13). యిది బోధకులకు కూడ ఒక సవాలే. సమయ మందును అసమయమందును వారు వాక్యాన్ని ప్రకటించాలి. వాక్యమును బట్టి ఖండించాలి. తప్పు దిద్దాలి. నీతియందు శిక్ష చేయాలి (2తిమో 4:2). అట్లు జరిగినప్పుడు వినేవాడు దేవుని వాక్యమని దానిని వినాలి. బెరెయవారు ఒక మంచిమాదిరి. వారు వాక్యాన్ని శ్రద్ధాసక్తులతో విన్నారని అపొ.కా. 17:11 చెప్పుచున్నవి.

**విశ్లేషించే మనస్సుతో వినాలి**

బెరెయవారు పౌలు చెప్పుచున్న మాటలు ఆలాగున ఉన్నవో లేవోయని లేఖనములను పరిశోధించుచువచ్చిరి యని అపొ.కా. 17:11 చెప్పుచున్నది. గనుక నీవుకూడ పరీక్షించు. నోట్సు వ్రాసుకో. యింటికి వెళ్లి బైబిలులో ఆలాగున ఉన్నదో లేదో పరీక్షించు. వచనాలను చూడు. అలాచేయుటలో రెండు సాధించవచ్చు. మొదటిగా ఆ వచనములో అట్లున్నదో లేదో తెలిసికోవచ్చు. రెండు, దేవుని వాక్యపఠనము వలన నీ విశ్వాసము బలపరచబడ్తాది.

**విధేయత స్వభావంతో వినాలి**

దేవుని వాక్యసత్యాన్ని నీ జీవితంలో అలవర్చుకొనుటకు సిద్ధపడు. దైవలేఖనము దైవావేశము వలన కలిగి తప్పు దిద్దుటకును, ఖండించుటకును, నీతియందు శిక్ష చేయుట కును ప్రయోజనకరమై యున్నది. నీవు వాక్యమును వినిత తరువాత నిన్ను నీవే పరిక్షించుకోవాలి.

**నిత్యత్వాన్ని గుర్తుంచుకొని వినాలి**

మనం ఎల్లప్పుడు నిత్య జీవితాన్ని మనసు నందుంచుకొనాలి. రాబోవు వాటిని గూర్చి ఏలాగు సిద్ధపడాలో దేవుని వాక్యం మనకు చెబుతున్నది. ఆయన వాక్యము వలననే మనకు తీర్పు జరుగును (యోహాను 12:48). అందువలన మన నిత్య జీవితాన్ని గూర్చి ఎల్లవేళల జాగ్రత్తగా యుండాలి!

- బిల్ విలియమ్స్



# Who Am I ?

Can you identify me? Read each clue and think carefully. If you guess my name after the first clue, give yourself a score of 100 points. If you know who I am only after the fifth clue, your score is 60, etc. When you are sure of my identity, look up the passages of scripture following each clue to verify the facts from God's word. I am a good example to follow as a Christian.

**100** I lived in the first century A. D.

**90** I was born in the city of Thyatira (in today's world, western Turkey), but I moved to Philippi in Macedonia (modern-day Greece). (Acts 16:12,14)



3. **80** I was a Jewish lady, a worshipper of the true God of heaven. (Acts 16:14)

4. **70** My home-town was famous for its dyes, and I made my living by selling purple dye. (Acts 16:14)

5. **60** On the Sabbath day it was my custom to gather at the riverside with a group of women, to worship God. (Acts 16:13)

6. **50** A man by the name of Paul, an apostle of Jesus Christ, heard of our meetings and joined us. (Acts 16:13-14)

7. **40** The words that he spoke to us – of salvation from sin through the death and resurrection of the Son of God – opened my heart. (Acts 16:14)

8. **30** I was baptized immediately, along with the other members of my household. (Acts 16:15)

9. **20** In my eagerness to serve God, I begged Paul, "If you have judged me to be faithful to the Lord, come to my house and stay." (Acts 16:15)

10. **10** Later, when Paul had been released from the prison, after being unjustly beaten and kept overnight, he came back to my house for a farewell meeting with the brethren in Philippi. (Acts 16:22-40)

**My Score ——**

See answer on side back cover.

# కష్టకాలములో లంగరు

## Anchor in Times of Storm

*- William Woodoson*

ఎంత ఉన్నత కుటుంబమునకైనా కష్టకాలములు ఎదురవుతాయని ప్రతి మనుష్యుడు త్వరలో తెలిసికొనును. కొన్ని సార్లు యేదీ మనకు కలిసి వచ్చు చున్నట్లగు పడదు, యేదీ పనిచేయదు, కష్టాలకు అంత మున్నట్లగు పడదు. అట్టి సందర్భాల్లో మనం యేమి చేయాలి? అందుకు దిగువ సంగతులు సహాయపడగలవు:

**1. లేఖనాల్లో అగుపడు దేవుని ప్రేమను గుర్తుంచుకోవాలి.**

దేవుని ప్రేమ యదార్థమైనది. అది ప్రజలకు ఆదరణ నిచ్చును. లేఖనాలను ధ్యానించుట ద్వారా దీన్ని గూర్చి మనం తెలిసికోగలం. దేవుని వాక్యమైన బైబిలు గ్రంధాన్ని చదువుచు, ఆ ప్రేమను అనుభవిస్తూ దాన్ని గూర్చి తెలిసికోగలం. మనం శోధనలలోను బాధలలోను యున్నపుడు దేవుని ప్రేమ యొక్క లోతును గ్రహించుకో గలము.

**2. నీకుటుంబము నుండి బలము నొందు:**

ఒక్కోసారి బాగా అలసి, సొలసి యింటికి చేరుకొంటూ యుంటాము. భార్యగాని, భర్తగాని, పిల్లలు, తల్లిదండ్రులు గాని ఎవరైనను గృహంలో వారు పూర్తిగా అంగీకరించబడినవారు, అందరి ఆమోదం ఆప్యాయత పంచుకొంటారు. గృహంలో ప్రేమను ఒండొరులతో పంచుకొనడంలో ప్రేమయొక్క శక్తిని, గొప్పతనాన్ని



వవిచూడగలం.

**3. తోటి క్రైస్తవుల సహాయం తీసికోవాలి:**

దేవుని ప్రేమ సువార్తలోని శక్తి వలన మనందరం సువార్తకు లోబడి యున్నాము. అందువలన సహ క్రైస్తవులము. సంఘ సహవాసములో మనలను దేవునితోను ఒండొరులతోను బంధించునది ప్రేమయే. అట్టిప్రేమను ఇచ్చుటకన్నా పుచ్చుకొనుట తేలికయే అయినను, ఒకని హృదయంలో దానికి స్థానం యిస్తే ఒత్తిడిని కొంచెం తట్టుకోగలం.

**4. ఒకని యదార్థ ప్రవర్తనను బలపరచవలెను:**

మనలో ప్రతివాడు తన యదార్థ వ్యక్తిత్వాన్ని ఏర్పరచుకొనుచున్నాడు. అందులో నకిలీగాని, అనుకరణగాని యేమి ఉండదు. మనకు సంభవించు ఒత్తిడివలనే యదార్థ తత్వము బయలు పరచబడును. అందులో నటన యేమీ ఉండదు. మనం నిజంగా యేమై ఉన్నామో యనే సంగతి మనం ఎదుర్కోవాలి. మన విశ్వాస ప్రేమలు, శక్తి సామర్థ్యాలు బలపడుటలో మన ఆత్మయొక్క లక్షణాలు బలపడును.

ఒకని జీవితంలో ఎదురగు సమస్యలకు తేలిక జవాబు యేమీ లేదు. వాటిని సహించి జయించుటే మార్గము.

**- విలియం వృడ్మన్**

# యోగ్యురాలు

## A Worthy Woman

***- G.F. Raines***

అమెరికాలో నీగ్రో జాతీయుల నాయకుడు, విద్యావేత్త అయిన బూకర్.టి. వాషింగ్టన్ అనునతడు ఇట్లు చెప్పాడు. “నేను చదువుకోవడానికి చేసిన ప్రతి ప్రయత్నం లోను నాతల్లి నా ఆశతో ఏకీభవించింది. నాకు సహాయం చేసింది. అన్ని విధాల ప్రోత్సహించింది. ఆమె చదువు విషయంలో పామరు రాలే అయినను తన బిడ్డలను గూర్చి ఉన్నతాశయాలను కలిగియుండేది. చక్కటి విజ్ఞత, సమయస్ఫూర్తి కలిగి అన్ని పరిస్థితులను సునాయాసముగా ఎదుర్కొనేది. నేనేమైనా చెప్పుకోదగినది సాధిస్తే అది అంతా మా తల్లి వలననే యని సగర్వంగా ఒప్పుకొంటాను”.


తన కుమారుని యెడల ఆమెకు కలిగిన ఆసక్తి విషయ ఈ వర్ణన, వాషింగ్టన్ తన తల్లి యెడల కలిగి యుండిన కృతజ్ఞత మొదలగునవి, సామెతల గ్రంథములో సొలొమోను వర్ణించిన యోగ్యురాలిని వర్ణించును. గుణవతియైన స్త్రీ ముత్యముల కంటె అమూల్యమైనది. “ఆమె పెనిమిటి ఆమెను పొగడును'' (సామెతలు 31:10,28). తల్లిప్రేమ ప్రగాఢమైనది. దానికి సాటియైనది ఇంకోటి ఈ లోకంలో లేదు.

**- జి.ఎఫ్. రెయిన్స్**

# నీ పిల్లలకు నీవేమి యిచ్చివెళ్తావు ?
## (What will you leave your children?)

*- Bobby Dockery*

"మంచివాడు తన పిల్లల పిల్లలను ఆస్తికర్తలుగా చేయును" (సామె 13:22).



మంచి తండ్రియైనవాడు తన కుటుంబ అవుసరములను గూర్చి చింతించు వాడవుతాడు. "ఎవడైనను స్వకీయులను, విశేషముగా తన యింటి వారిని సంరక్షింపక పోయిన యెడల వాడు విశ్వాస త్యాగము చేసినవాడై అవిశ్వాసికంటె చెడ్డవాడై యుండునని" బైబిలు చెప్పుచున్నది (1తిమో 5:8). అయితే తండ్రి తన బిడ్డలకు ఈ లోక సబంధమైన ఆస్థినే విడిచి వెళ్లితే తాను చేయవలసిన దంతా చేయలేదు! ఒకడు చనిపోగా తన ధనాన్ని ఆస్థిని, యిండ్లను, భూములను, బంగారాన్ని తప్ప ఇంకేమియు తన బిడ్డలకు ఇయ్యకుండా వెళ్లిపోతే యెంత విచారము!

తండ్రుల వలె, ఈ భూమియందున్న ధనం అంతా బూడిద అయిపోయినను మన బిడ్డల యొద్ద నిలిచి యుండే ధనాన్ని వారికీయాలి. ఆ ధనం వారు కూడ చనిపోయే సరికి వారిని సిద్ధపరుస్తోంది. మంచి తండ్రి యైన వాడు తన పిల్లల పిల్లలకు విడిచి వెళ్లే కొన్ని సంగతులు దిగువ నుదహరించ బడ్డాయి.

**1. జీవించడానికి విశ్వాసము :** "విశ్వాసము లేకుండ దేవునికి ఇష్టుడై యుండుట అసాధ్యము" (హెబ్రీ 11:6). తన బిడ్డల ఆత్మీయ క్షేమము కోరని తండ్రి

తన బిడ్డల యెడల ఘోరమైన అపరాధము చేసినవాడగును.

**2. మంచిపేరు:** నీ పిల్లలకు నీవు విడిచి వెళ్లే పేరు మంచిదా? చెడ్డదా? "గొప్ప ఐశ్వర్యము కంటె మంచి పేరును, వెండి బంగారముల కంటె దయయు కోరదగినవి" (సామె 22:1).

**3. సక్రమ విధి నిర్వహణ :** నేటిలోకంలో విధి నిర్వహణయనేది మంచి మాటగా లేదు. అయితే తండ్రులుగా మన పిల్లలకు విధి నిర్వహణను గూర్చి బాధ్యతను నేర్పించబద్ధులమై యున్నాము.

**4. దేవుని వాక్యమును గూర్చిన ప్రగాఢమైన ప్రేమ:** తండ్రులు తమ పిల్లలను "ప్రభువు యొక్క బోధలోను, శిక్షలోను పెంచవలెనని" ఆజ్ఞాపింపబడిరి ( ఎఫెసీ 6:4). ఈ ఆజ్ఞ ఇంత విపులుముగా యున్నను బైబిలును గూర్చిన అజ్ఞానమే ప్రబలియున్నది. పిల్లలు పెద్దవారగుసరికి వారికి కావలసిన రీతిగా వాక్యమును బోధించకుండా లక్షలాది తల్లిదండ్రులు అశ్రద్ధ చేయుచున్నారు.

మనందరం ఈ జీవితాన్ని ఒకానొక దినమందు చాలించవలసిన వారమే. అట్లయితే నీ పిల్లలకు, పిల్లల పిల్లలకు యేమి యిచ్చి వెళ్తావు? నీ విప్పుడేమి ఇస్తావో దానిని బట్టి ఈ ప్రశ్నకు జవాబు ఉంటాది.

**- బాబీ డోర్క్రీ**

# I'd Rather

I'd rather teach a little child
To do his duty well,
Than have the finest medal
known
Pinned on my coat lapel.

I'd rather help a little child
To overcome his fear,
Than be a hero in a book,
Though lauded far and near.

I'd rather hold a little child
Securely by the hand
When he needs confidence
and hope
Than, fair, possess the land.

I'd rather save a little child
A few sad, bitter tears
Than have a lot of fancy things
That fade with passing years.

I'd rather cause a little child
To wear a happy smile
Than wear the finest clothes,
myself,
Or keep the latest style.

I'd rather help a boy or girl
To keep the path that's
straight
Than hear ten thousand
voices shout
My name among the great.

- Ruth Carruth

# నీ బిడ్డ యోగమైనవాడు

## Your Child Deserves...

"ప్రభువు యొక్క బోధలోను శిక్షలోను వారిని పెంచుడి" (ఎఫెసీ 6:4)

1. నీవు తరచు ప్రార్ధన చేయుచుండుట నీ బిడ్డ చూచుటకు యోగ్యమైనవాడు.
2. నీ బిడ్డ నీతో బైబిలు క్లాసుకు, ఆరాధనకు క్రమముగా వెళ్లుటకు యోగ్యమైన వాడు.
3. దేవుని కొరకు నీవు త్యాగం చేయడం నీ బిడ్డ చూడదగినవాడు.
4. యితరులు క్రైస్తవులగుట యెట్లో నీవు చెబుతుంటే దాన్ని చూచుటకు నీ బిడ్డ యోగ్యమైన వాడు.
5. రోగులను, దుఃఖించు వారిని దర్శించు టకు నీతో కూడ నీబిడ్డ వచ్చుటకు యోగ్యమైనవాడు.
6. నీ బిడ్డకు నీవు బైబిలు బోధించుటకు యోగ్యమైనవాడు.
7. నీవు సంఘాన్ని, సంఘనాయకులను హర్షించుటను నీ బిడ్డ వినదగినవాడు.
8. సత్యమునకు ఎల్లవేళలా లోబడునట్లు నీ బిడ్డను నీవు ప్రోత్సహించదగినవాడు.
9. ఇచ్చుటలో నీవు ప్రభువుకు ప్రధమ స్థానాన్ని యిచ్చుటను నీ బిడ్డ గమనించ దగినవాడు.
10. క్రీస్తు నీలో నివసించుచున్నట్లు నీ బిడ్డ గమనించుటకు యోగమైనవాడు.

శ్రేష్టమైన వాటికి నీ బిడ్డ యోగ్యమైనవాడు!

# నీవు సమూల సంస్కర్తవా?

## Are you a Radical ?

*- Tom Kelton*

యూదుల నాయకులు యేసును గూర్చి అట్లనుకొన్నారు, ఆయనను సిలువవేసారు. సువార్తికులమైన మనలో కొందరు సత్యమును గూర్చి బహిరంగముగా నిలువబడ శంకిస్తాము. మనం సమూల సంస్కర్తలమని గుర్తింపబడడానికి ఇష్టపడం.

క్రైస్తవ విశ్వాసం మూలాధారము కలిగినట్టిది. దీర్ఘకాలము నుండి క్రైస్తవులైన వారు వారి విశ్వాసం ఎంత పురాతనమైనదో ఒక్కోసారి మరచిపోతారు. తన ప్రయోజనము కొరకు సృజించిన దేవుడొకడున్నాడని మనం నమ్ముదుము. ఆయన సంకల్పములు చరిత్రలో జరుగుచున్నవి. ఈ దేవుడు నీతిమంతుడు, పరిశుద్ధుడు ఆయన మన తండ్రి.

దేవుడొక జనాంగాన్ని, యూదులను పిలిచి ఆయనవారి దేవుడునై యుందునని, వారాయన ప్రజలై యుందురని చెప్పెను. యూదులు విద్యావంతులు కాదు, సున్నితమైనవారు కారు. ఈ లోక ప్రజలలో వారు గొప్పవారు కారు.

అయితే ఆ ప్రజలలోనుండి దేవుడు మెస్సీయను పంపెనని మనం నమ్ముదుము. ఆ మెస్సీయ యూదయ బేత్లెహేములో జన్మించెనని, కన్యకు జన్మించెనని నమ్ముదుము. మెస్సీయ వచ్చెనని నమ్మితే సరిపోదు. ఆ మెస్సీయ దేవుని అవతారం. ఆయన బేత్లెహేములో జన్మించి సమయాన్ని స్థలాన్ని అనుభవించెను. మెస్సీయ మట్టి రోడ్లపై నడిచెను. సామాన్య నేరగాని వంటి మరణాన్ని అనుభవించెను.

మెస్సీయ చనిపోయెను, మృతుడైన ఆయన సజీవుడై తిరిగిలేచెను, ఆయన పరమున కారోహణుడై తండ్రియైన దేవుని కుడి పార్శ్యమున ఆశీనుడాయెను.

ఈ యూదా బోధకుని మాటల పరిమాణము చొప్పున ఈ లోకమునకు తీర్పు తీర్చబడెను. ఆయన ఘోరమరణానికి మన పాపక్షమాపణకు, నిత్య జీవానికి గొప్ప సంబంధం వున్నది. ఆయన మన కొరకు చనిపోయెను. ఒకానొక దినమున మరల వచ్చును.

యిదీ మన నమ్మకం. మన విశ్వాసం అచంచలమైన వాస్తవాలపై ఆధారపడి ఉన్నది. దాని నెవరు కాదనలేరు. మన విశ్వాసం అమూల్యమైనది.

క్రైస్తవ విశ్వాసం మూలాధారమైనది. అది మానవుల సంకల్పము చొప్పునదైతే ఎవడు దానియందు విశ్వాసముంచడు. గాని అది మానవ కల్పితంకాదు. అది దేవునిదే. ఎందువలన? ఎందువలననగా దేవుడే సమస్తానికి మూలం. అందువలన లేఖనములలో బోధింపబడినది కూడ మూలకాంశమే. అందువలన మనలో ఎవడు సత్యము విషయంలో నిలబడడానికి వెనుకాడ కూడదు.

- టామ్ కెల్టన్

# వెలుగు కలుగును గాక

## Let There Be Light

*- Hershel Dyer*

"వెలుగు కలుగును గాక" అను మాటలు బైబిలులో దేవుని నోటి నుండి వచ్చిన మొదటి మాటలు. బైబిలులో దే వుడు పలికిన మొదటి ఆజ్ఞ యిదే గనుక ఎంతో గొప్పది. పరిశుద్ధ వాక్యముతో నింపబడిన ఈ గ్రంధము లేకపోతే మనం ఆత్మీయ అంధ కారములో మునిగి యుండేవారము గనుక దేవుడు మొదట వెలుగుకమ్మని పలికెను.

అటు తరువాత చాలాకాలమైన తరువాత "దేవుడు వెలుగైయున్నాడు; ఆయన యందు చీకటి ఏ మాత్రమును లేదని" భక్తుడైన యోహాను వ్రాసాడు (1 యోహాను 1:5). దేవుడు లేకుండా ఈ భౌతిక లోకానికి వెలుగుండదు. అదే రీతిగా ఆయన లేకుండా ఆత్మీయ అజ్ఞానాంధకారములు వైదొలగవు.

వెలుగు ప్రత్యక్షమవగానే, చీకటి పారి పోవును. ఒక దాని సమక్షంలో మరొకటి యుండనేరదు. కటిక చీకటి గదిలో ప్రవే శించి లైటు వెలిగించగానే చీకటి పారి పోవును. మరల లైటు ఆర్పి వేయగానే చీకటి కమ్ముకొనును.

ఈ లోకమంతయు చీకటిలో పాపము, భ్రష్టత్వము, మూఢనమ్మకములను చీకటిలో నిండియుండెను. ఈ లోకమంతయు దుష్టుని యందున్నదని యోహాను పలికెను (1యోహా ను 5:1). తన అపొస్తలుల ద్వారా పలుకబడిన సువార్త వలన సత్యముతో మానవ హృదయములు ప్రకాశించవలెనని, తద్వారా అపవాది వలన కలిగించబడిన అంధకారము మాయమవునని క్రీస్తు వారు ఉద్దేశించెను.

అయితే సువార్త ప్రకటింపబడినను మానవులు పాపమును అసత్యమును అంధకారమును ఎంచుకొని సత్యాన్ని, రక్షణను నిరాకరించు చున్నారు. అది ఎంత విచారమో! అట్టి వారిని గూర్చి అపొ పౌలు ఇట్లు వ్రాసాడు. "దేవుని స్వరూపియైన క్రీస్తు మహిమను కనుపరచు సువార్త ప్రకాశము వారికి ప్రకాశింపకుండు నిమిత్తము ఈ యుగ సంబంధమైన దేవత అవిశ్వాసులైన వారి మనో నేత్రములకు గ్రుడ్డితనము కలుగజేసెను" (2 కొరింధీ 4:4-5).

మానవ చరిత్ర అంతటిలో క్రీస్తు సువార్త కొరకు నేడు పెక్కు ద్వారములు తెరుబడి యున్నాయి. అందువలన చీకటిలో యున్న వారికి క్రీస్తు సువార్త వెలుగును తీసికొని వెళ్దాం.

- హెర్షల్ డయర్

# విశ్వాసము ఆనందము

## Faith and Joy

*- Wayne Jackson*

అంతా బాగుంటే సంతోషంగా యుండ ం సులువే. దుఃఖంలో కూడ సంతోషిం డం మహాకష్టం. అసాధ్యం అనికొంద ంటారు. అయితే హబక్కుకు అది సాధ్యమే ంటాడు.

బబులోను తమపై దండెత్త బోవుచున్న ని హబక్కుకు వినినప్పుడు అతడు బహుగ ఃఖించాడు. అతని శరీరం వణకింది, దవులు కదిలాయ్. ప్రతిదినము తన నాంగముపై రాబోవుచున్న తీర్పుకొరకు నిపెట్టాడు. ఆ భయకంపిత కాలంలో ంటలేమీ కోయబడవు, పశువులు మందలు శిస్తాయ్. గొప్ప వినాశము సంభవింపబోవు న్నది (హబక్కుకు 3:16, 17).

మానవ సంబంధ భావములనుండి బక్కుకు వేరుగా ఉండలేకపోయాడు. యితే వాటివలన జయింపబడనని శ్చయించుకొన్నాడు. అంతటి చీకటి మయంలో కూడ, "నా రక్షణకర్త యగునా పుని యందు నేను సంతోషించెదను. ప్రభువగు యెహోవా యందు ఆనందించెదను" అని అతడు చెప్పగలిగాడు (హబక్కు 3 : 18).

ఎంత ప్రకాశమానమైన విశ్వాసమో! దానినుండి మనం ఎంత గొప్ప పాఠాన్ని నేర్చుకోగలమో! హబక్కుకున్నట్టి విశ్వాసాన్ని బట్టి సత్యం ఆవిష్కరించబడింది. ఆంతర్యంగిక నిశ్చయత వలన సంతోషం సంభవిస్తాది. అది బాహ్య పరిస్థితులపై ఆధారపడియుంటాది. కష్టకాలాలు సంభవింప వచ్చు గాని మనం దేవునితోను, దేవుడు మనతోను ఉన్నామని ఎరిగియుంటే, మన ఆత్మలు పరవశానందంతో నిండియుండును. హబక్కుకు 8:18ని జాగ్రత్తగా గమనించుము. నిజ సంతోషము బాహ్యం గాక అంతరంగికం అని గుర్తించుము. అది సందర్భాన్ని బట్టిగాక సద్గుణం వలన సంభవించును. జీవిత సంఘటనల విషయంలో యిది క్రైస్తవ దృక్పధము

– వేయిన్ జేక్సన్


# వెదకడం రక్షించడం
## Seeking and Saving

- *Clarence Deloach, Jr.*

పైరెండు మాటలు గమనించు! వెదుకు! యేసు వెదికేవాడు! మనుష్య కుమారుడు మనుష్యులను వెదికాడు! మానవుడు పాపములో పడితప్పిపోయాడు, మార్గము కనుగొన లేకపోయాడు.

యేసును వెంబడించే క్రైస్తవులు వెదకాలి, రక్షించాలి. ప్రభువు మనల్ని వెదికారు, రక్షించారు, గనుక మనం క్రీస్తు పనిని గుర్తించగలము, సమాధాన సువార్త మనకు అప్పగింపబడి యున్నది. (2 కొరింధీ 5). ఆ ధన నిధిని మనం నమ్మకంగా కాపాడాలి. పరలోక వర్తమానం కలిగియున్న మంటి ఘటములం మనము.

ప్రజలయొద్దకు వెళ్ళుటలో మనకు



విజయం ఎట్లుసాధ్యపడగలదు? ఆత్మలను సంపాదించువానిలో ఎట్టి లక్షణాలుండాలి? కీర్తనలు 126:5-6లో కీర్తనాకారుడు ఇట్లనుచున్నాడు: "కన్నీళ్ళు విడుచుచు విత్తువారు సంతోష గానముతో పంట కోసెదరు, పిడికెడు విత్తనములు చేతపట్టు కొని యేడ్చుచుపోవు విత్తువాడు సంతోషగానము చేయుచు పనలు మోసికొని వచ్చును." ఎంతశక్తి వంతమైన లేఖన భాగమో! ఆత్మలు సంపాదించు వానిలో యుండే మూడు లక్షణాలను అది చూపించు చున్నది.

1. మొదటిగా, మనం వారి కొరకు, వారి వెంట వెళ్లాలి. మనం మందకొడిగా యుండరాదు. మనం వారిని ఎదుర్కొనాలి. అనేకులు ఎందుకు అపజయం పొందుతారు? ఏలయనగా వారు ప్రయత్నమే చేయరు! ప్రతి క్రైస్తవుడు తన మిత్ర బృందములో ఒకరిద్దరితో తీవ్రముగా ప్రయత్నిస్తే మనకు కలిగే ఫలితాలు ఆశ్చర్యం!! మీ మిత్రులతో మంచి స్నేహ సంబంధం ఏర్పరచుకొనండి. యేసును వారికి పరిచయం చేయండి.

2. రెండవదిగా, నశించినవారియెడల దుఃఖభారము కలిగియుండాలి: జాలిగల ఆత్మను మనం కలిగి యుండాలి. వారియెడల సానుభూతి కలిగియుండాలి. నశించిన వారిని గూర్చి కన్నీళ్ళు విడువగలమా? పౌలు కన్నీళ్ళు విడిచాడు. "నేను మూడు సంవత్సరములు రాత్రింబగళ్లు కన్నీళ్లు విడుచుచు ప్రతి మనుష్యునికి మానక బుద్ధి చెప్పితిని" అని అతడు చెప్పాడు. (అపొ.కా. 20:31). పతనమైన యెరూషలేము కొరకు యిర్మియా విలపించాడు (యిర్మియా 9). ఈ లోకం అంతటికంటే ఒక్క ఆత్మవిలువ గొప్పది గనుక మనమును స్పందించాలి.

3. మూడవదిగా, మనం సరియైన వర్తమానము నందించాలి. ప్రశస్తమైన విత్తనము దేవుని వాక్యము (లూకా 8:11). ఆ వాక్యము సజీవ వాక్యమైన యేసుక్రీస్తుపై కేంద్రీకృతమై యున్నది (యోహాను 1:1). మానవులను స్వతంత్రులనుగా చేసేది సత్యమే (యోహా 8:32). సువార్త రక్షించే దేవుని శక్తి (రోమా 1:16, 1కొరింధీ 15:1-4). దేవుని వాక్యములోని శక్తి మిమ్మును వెదకి రక్షించునుగాక!

**- క్లేరెన్స్ డిలోచ్.**

# కోత విస్తారము

## (The Harvest is Plentiful)

*- Francer Parr*



"కోత విస్తారమేగాని పనివారు కొద్దిగా యున్నారు. గనుక తన కోతకు పనివారిని పంపుమని కోత యజమానుని వేడుకొనుడి" (మత్తయి 9:37-38).

యేసు ఆయా గ్రామములలోను, పల్లెలలోను జనసమూహములను చూచిపై మాటలు తన శిష్యులతో చెప్పెను. ఆయన వారి రోగములను బాగుచేసెను. గాని వారికి అంతకంటే ఎక్కువ అవసరమున్నదని గ్రహించెను. వారు నిరుత్సాహం, నిస్పృహ, ఆందోళనలో యుండి కాపరిలేని గొర్రెలవలె యుండిరి. యేసు వారియెడల జాలిగొనెను.

మత్తయి సువార్త 10వ అధ్యాయములో అపొస్తలులు పండ్రెండుగురు పేర్లు ఇయ్యబడినవి. అటు తరువాత వారు పనిచేయవలసిన పొలంలోనికి పంపుచు ప్రభువు వారికి కొన్ని హెచ్చరికలు చేసారు. వారు తమ కూడ యేమి తీసికొనివెళ్ళవలెనో, ఎక్కడెక్కడ బసచేయవచ్చునో మొదలగు సంగతులను ఆయన వారికి బోధించారు. వారి పని తేలికయైనది కాదని ప్రభువు వారిని హెచ్చరించారు. సరిగదా అది ప్రమాదకరమైనది, ప్రాణహాని సంభవింపవచ్చు. అయినను దేవుడు వారితో యున్నాడు. గనుక

వారు ఆందోళన జెందనవుసరం లేదు.

ఆ 12మంది అపొస్తలులు బోధకులు కాదు, లేఖనాల్లో ఆరితేరిన వారు కారు, గొప్ప వాగ్ధాటి కలిగిన వారు కాదు. వారు జాలరులు, సొంత దోనెలు కలిగి పని చేసుకొనే వారు. మత్తయి ఒక సుంకరి. వారు సామాన్యులు. గాని వారందరు యేసును ప్రేమించారు. ఆయనను గూర్చి యితరులకు తెలియ జెప్పాలనే కోరిక గలవారు.

ఈ రోజు కూడ కోత విస్తారముగా యున్నది. పంట పండి కోయడానికి సిద్ధముగా యున్నది. నీవునేను కూడా యేసుచే పొలములోనికి పంపబడుచున్న పనివారము. యిది అసాధ్యమైన పనిగా కనబడుచున్నదా? లేక ప్రభువు పనిలో పాత్ర వహించుటకు గాను మనకు తగిన అర్హత లేదనుకొనుచున్నామా?

దేవుడు తనపనిలో యితరులను వాడు కొనిన సందర్భాలను చూద్దాం. మోషే తన మామగారి గొర్రెలను మేపుచున్న గొర్రెల కాపరి. నిజమే అతడు ఐగుప్తురాజ కుమారునిగా పెంచబడెను. అతడొకనిని చంపి తన ప్రాణరక్షణకొరకు వేరొక దేశము పారిపోయెను. అయితే దేవుడతనికి ప్రత్యక్షమై లక్షలాది ఇశ్రాయేలీయులను ఐగుప్తు బానిసత్వము నుండి విడిపించే పని అప్పగించెను. ఆ పని తానుచేయలేనని చెప్పుచు మోషే అనేక సాకులు చెప్పెను. ఐగుప్తుకు తిరిగి వెళ్లుటకు అతనికి ఇష్టములేకపోయెను. "ప్రభువా నేనుకాదు, వేరొకనిపంపు" అని అతడు చెప్పసాగెను. మోషే చెప్పే ప్రతి సాకునకు సర్వశక్తి మంతుడొక విరుగుడు అనుగ్రహించెను. దేవుని యొక్క గొప్ప సహాయము వలన మోషే ఫరోసైన్యములను జయించి ఇశ్రాయేలీయులను బానిసత్వము నుండి విడిపించెను. వాగ్ధాన దేశమునకు నడిపించెను.

ఇశ్రాయేలీయులలో బలహీనమైన గోత్రములోనుండి బలహీనుడైన గిద్యోనును యుద్ధము చేయుటకు దేవుడు ఏర్పరచుకొనెను. వేలకొలది మిద్యా నీయులను 300 మంది సహాయముతో, దేవుని శక్తి వలన అతడు జయించెను.

ఒకేఒక్క స్త్రీ రాజుకు విందు నేర్పాటుచేసి ఇశ్రాయేలు జనాంగమంతయు నాశనము కాకుండా రక్షించెను. వారిని నాశనము చేయుటకు కుట్ర పన్నిన శక్తులను బయలుపరచెను. ఆమె గౌరవార్థము ఇశ్రాయేలీయులు నేటికిని పూరీము పండుగను జరిపింతురు. ఆమె పేరు ఎస్తేరు.

దొర్కా బీదలకు వస్త్రములు కుట్టెను. లూదియ సువార్తికులకు తన యింట

ఆతిధ్యమిచ్చెను. తిమోతి తల్లియైన యునీకే, అవ్వయైనలోయి అతనికి దేవుని గూర్చి బోధించిరి. అంద్రెయ తన సహోదరుడైన పేతురును యేసుకు పరిచయం చేసాడు. యేసును గూర్చి అన్యజనులకు బోధించినవారిలో మొదటివాడు పేతురే. బర్నబా తనపొలమును అమ్మి క్రైస్తవుల సహాయార్థం ఆ ధనాన్ని యిచ్చాడు.


వీరందరు తమ స్వకీయ ప్రోత్సహమువలననే అట్లు పనిచేసారు. వారు అవుసరాన్ని గమనించారు. దాన్ని తీర్చుటకు కృషిచేసారు. వారు మామూలు ప్రజలే. అనుదినం మనం చూస్తున్నట్టి వంటివారే.

ఫిలిప్పీ 4:13లో పౌలు ఇట్లు చెప్పాడు. "నన్ను బలపరచుక్రీస్తునందే నేను సమస్త మును చేయగలను". దేవుడు తన పనిని జరిగించుటకు సాధారణమైనవారిని, ఒక్కోసారి ఏవిూ తెలియనట్టివారిని వినియోగించుకుంటారు. రక్షకుని లోకానికి పరిచయం చేసినప్పుడాయన ఈ విధానాన్ని ఉపయోగించారు. ప్రజలు ఒక గొప్పరాజు కొరకు ఎదురుచూచు చుండగా ఆయన తన కుమారుని ఒక శివువుగా లోకానికి పంపించారు.

అనుమానంతోను, గర్వంతోను నిండియున్న మనకు దేవుడు తన శక్తిని ఇంకే విధంగా చూపించగలరు? పౌలుకు 2 కొరింథీ 12:9లో ప్రభువు ఇట్లు చెప్పారు: "నాకృపనీకుచాలును, బలహీనత యందు నా శక్తి పరిపూర్ణ మగుచున్నది." మానవ శక్తికి అతీతమైనది సాధ్యమైనప్పుడు దానిలో దేవుని హస్తము బహుతేట తెల్లముగా కనబడును.

గనుక దేవుని నూతన బిడ్డా, పాతక్రైస్తవుడా, సమయం లేనివాడా, రోగియై కృంగిన వాడా, సర్వశక్తునికి యేదీ గొప్ప పనికాదు, చిన్న పనీ కూడకాదు. దేవుడు మోషేతోను గిద్యోను, దొర్కా, పేతురు, మొదలగు వారందరితోను యుంటే ఆయన ఇప్పుడు ఇక్కడ నీతోను, నాతోను యున్నారు. దేవుడిచ్చు శక్తితో ఆయనతో కూడా మనం సువార్త పొలములోనికి వెళ్లగలం. ఆయనకు పనిచేయగలం. మన వ్యక్తిగత పంట చిన్నదైనా, పెద్దదైనా సరే, పొలములో పనిచేయుటకు ఆయనకు ప్రతిపనివాడు అవసరం!!

- ఫ్రాన్సెస్ పార్



# ఒకమాదిరి ప్రార్థన
# (An Example Prayer)


*- David Pharr*

"పరలోక మందున్న మా తండ్రీ నీ నామము పరిశుద్ధ పరచబడునుగాక, నీరాజ్యము వచ్చునుగాక, నీ చిత్తము పరలోక మందు నెరవేరు చున్నట్లు భూమి యందును నెరవేరునుగాక. మా అనుదినాహారము నేడు మాకు దయ చేయుము. మా ఋణస్థులను మేము క్షమించిన ప్రకారము మా ఋణములను క్షమించుము. మమ్మును శోధనలోనికి తేక దుష్టుని నుండి మమ్మును తప్పించుము" (మత్తయి 6:9-12).

నీవు ప్రార్థించునప్పుడు అనుసరించ దగిన విధానం యేమీలేదు. వ్యక్తిగత ప్రార్థనలో నీ భావాలను, అవుసరాలను, కృతజ్ఞతను, ఇతరుల యెడల నీకోరికలను దేవునికి తెలియజేస్తావు. అందువలన ఏ రకమైన భాష ఉపయోగించాలి, ఏ మాటలు వాడాలి, మొదలగు వాటిని గూర్చి పెద్దగా చింతించనవసరంలేదు, దేవునితో నేరుగా మాట్లాడు. ఆయన వింటారు, అర్థంచేసు కొంటారు.

బహిరంగముగా ప్రార్థించునప్పుడు సభలో నున్నవారందరు గ్రహించుకొనునట్లు ప్రార్థించాలి. లేనియెడల ప్రార్థించు వానితో కలసి వారందరు ఎట్లు ప్రార్థింతురు? గాని నీవు ఏకాంతముగా ప్రార్థించునప్పుడు కూడ దేవుడు తప్పక నీ ప్రార్థనను వింటారు.

పైన లిఖింపబడినది యేసు ప్రభువు తన శిష్యులకు నేర్పిన మాదిరి ప్రార్థన.



దానిని కొన్నిసార్లు ప్రభువు ప్రార్థన అని, పరలోక ప్రార్థన యని చెబుతుంటారు. గాని అది ప్రభువు ప్రార్థించిన ప్రార్థన కాదు. ఏలననగా పాపములు క్షమించాలనే అభ్యర్థన అందులో యున్నది. యేసు ఎన్నడు పాపము చేయలేదు గనుక తన పాపక్షమాపణ కొరకు ఆయన ఎన్నడు ప్రార్థించలేదు.

క్రైస్తవులు పదేపదే వల్లించుటకు ఉపయోగపడే 'మంత్రము' కాదది. క్రొత్త నిబంధన సంఘము ఎన్నడు ఆ ప్రార్థనను అట్లు వల్లించలేదు. సరిగదా ప్రార్థించుట ఎట్లో నేర్పుటకు యేసు నేర్పిన మాదిరి ప్రార్థనయే అది.

ఈ మాదిరి ప్రార్థనను గూర్చి ప్రభువు శిష్యులకు చెప్పే సరికి రాజ్యము ఇంకా స్థాపింపబడలేదు. అందువలన ఆ కాలములో "నీ రాజ్యము వచ్చుగాక' యని ప్రార్థించుట సరియే. గాని ఇప్పుడు దేవుడు రాజ్యమైన సంఘము వచ్చేసింది. గనుక అది వచ్చును గాక యని మనం ప్రార్థించరాదు. సరిగదా ఈ మాదిరి ప్రార్థనలో ప్రతిభాగము మనకు వర్తిస్తాది. ఆ ప్రార్థన యొక్క భావాన్ని గమనించుదాం.

**పరలోకమందున్న మా తండ్రీ :** మన ప్రార్థనలు తండ్రియైన దేవునికి సమర్పించాలి.

నీ నామము పరిశుద్ధ పరచబడునుగాక అంటే దేవునినామము పరిశుద్ధమైనది. యిది ఆయన నామముయెడల భక్తిభావములను ప్రదర్శించును. దేవుని యొక్క పరిశుద్ధతను మనం ఎల్లవేళలా మనసునందుంచుకోవాలి.

**నీ రాజ్యమువచ్చునుగాక :** ఆయన రాజ్యము వచ్చేసింది. అయినను ఈ మాటలలో ఆయన రాజ్యమైన సంఘమును గూర్చి మనం ప్రార్థించాలి. నిజానికి నీ రాజ్యము విస్తరించునుగాక యని ప్రార్థించాలి.

**నీ చిత్తము భూమి యందు నెరవేరును గాక :** మన అభ్యర్థనలు ఎల్లవేళలా దేవుని చిత్తానికి లోబడి యుండాలి. మన చిత్తము కాదుగాని ఆయన చిత్తము నెరవేరాలని మనం ప్రార్థించాలి (లూకా 22:42). ఆయన చిత్తానికి ప్రజలులోబడాలని కూడా పార్థించాలి. ప్రజలు సువార్తకు లోబడునట్లు ప్రార్థించుట సరియే.

**మా అనుదినాహారము నేడుమాకు దయచేయుము :** మన దైనందిన అవుసరాలు ఈ మాటలలో వ్యక్త పర్చబడినవి. మనం దేవునిపై ఆధారపడిన వారమని ఈ మాటలు తెలియజేయును. నీ అవుసరాలను దేవుని నడుగు.

**మా ఋణస్థులను మేము క్షమించిన ప్రకారము మా ఋణములను క్షమించుము:** మనం చేసిన పాపముల విషయమై మనమే

బాధ్యులమని తెలియజేయుటకు "ఋణములు" అనుమాట వినియోగించ బడినది. లూకా 11:4లో పాపములు అనుమాట వాడబడినది. పాపక్షమాపణ నిమిత్తము క్రీస్తులోనికి బాప్తిస్మము పొందిన తరువాత, నీ పాపములను ఒప్పుకొనిన యెడల వాటికి క్షమాపణ లభిస్తూనే యుండును. (I యోహాను 1:7-9). దేవుడు మనలను ఎట్లు క్షమిస్తారో అట్లే యితరులను మనం క్షమించే బాధ్యత గలవారమని దీనియర్థము కూడాను.

**మమ్మును శోధనలోనికి లేక దుష్టుని నుండి తప్పించుము :** దేవుడు మనలను శోధించడు. గాని శోధనలో పడకుండ తప్పించుకొను మార్గమును కలుగజేయు వాడాయనే (1కొరింధీ 10:13). లోకములో యున్న శోధనలన్నియు దుష్టుని నుండే కలుగును. వానిని మనం జయించాలంటే దేవుని సహాయం అవుసరం.


**రాజ్యము, బలము, మహిమ నిరంతరము ఆయనదే :** యిది స్తుతి చెల్లించే వాక్యము. అన్ని ప్రార్ధనలు దేవుని యొక్క గొప్పతనాన్ని, అనుగ్రహాన్ని కొనియాడేలా వుండాలి.

**ఆమేన్ :** ఆమేన్ అనగా అవునుగాక యని అర్థము. ప్రార్థించిన సంగతులన్నియు అట్లవునుగాక యనే సమ్మతిని ఆమేన్ అని చెప్పి పలుకు చున్నాము.

ఈ మాదిరి ప్రార్ధన నేర్పేసరికి క్రీస్తు నామమున మానవులు ప్రార్థించాలని అప్పటికి తెలియజేయబడలేదు. యోహాను 16:23,24 చదవండి. గాని ఇప్పుడైతే మనం క్రీస్తు నామమున ప్రార్ధించాలి (కొలస్స 3:17).

అదే మాటలను పదేపదే వల్లిస్తు ప్రార్థించవద్దు. గాని నీ మనసులోని భావాలను తెలియజేస్తూ నీ స్వంత మాటలను వినియోగించి ప్రభువుకు ప్రార్థించు. దేవునితో భయ భక్తులతో ప్రార్ధనలో మాట్లాడు. నీ ప్రియ మిత్రునితో దాపరికం లేకుండా ఎట్లు మాట్లాడతావో, అట్లే దేవునితోను మాట్లాడు. యేసు నేర్పిన మాదిరి ప్రార్ధనను బట్టి నీ ప్రార్ధనావసరతలను దేవునికి తెలియజేయి.

**- డేవిడ్ ఫార్**



# ఆరాధనలో మనకుండవలసిన మనస్సు

## Attitudes we need in Worship

- *Ken Tyler*


**పరిచయం :** దేవుని కంగీకార యోగ్య ముగా ఆరాధించుటే మన కర్తవ్యం. మన మనస్సును బట్టి ఆరాధన యెట్లుండునో గుర్తించదగును. ఆరాధనలో ఎట్టి స్వభావము మనం కలిగి యుండాలి?

**1. ఆరాధన కొరకు మనం సిద్ధపడాలి:** సిద్ధపాటు వలన మన మనస్సు స్థిరపరచ బడతాది. పాప స్వభావము సరిజేయబడతాది. (పగ, ద్వేషము మొ॥నవి) మత్తయి 5:23-24

**2. ఆత్మతో ఆరాధించాలి:** యోహాను 4:23-24; యెహోషువ 24:14-15, ఎఫెసీ 6:24. ప్రేక్షకులుగా కాదు గాని ఆరాధనలో పాల్గొనే వారిగ యుండాలి. ఆరాధనలో హృదయం నిమగ్నమై యుండాలి. మత్త 15:7-9. అనేకులు కాలక్షేపానికి ఆరాధనకు వెళ్తారు. అట్లుండరాదు.

**3. సత్యముతో ఆరాధించాలి:** యోహాను 4:23-24; దేవుని హెచ్చరికలను గైకొనకొండా చేసే ఆరాధన వ్యర్థము. మత్త 15:9. మనం దేవుని అధికారాన్ని మన్నించు చున్నామా? యోహాను 10:35; ద్వితీ 4:2; 12:32; సామె 30:6; ప్రకటన 22:18-19; గలతీ 1:8, 9; 2 యోహాను : 9.

**4. ఆరాధన ధన్యతను గుర్తించాలి:** ఆరాధించడం గొప్ప భాగ్యం. అబ్రాహాము తరుచు ఆరాధించేవాడు. ఆది.కా. 12:7,8; 13:3; 22:9. ఆరాధనకు ఆసక్తితో వెళ్లాలి. దాన్ని నిర్లక్ష్యం చేయ కూడదు.



**5. ఆరాధన క్రమం నడిపించు వారిని విమర్శించరాదు:** వారిలో తప్పులు కనుగొనుట కంటే, నడిపించేవారిని ప్రోత్సహించాలి. ఇతరులను మనం ప్రోత్స హించాలి, నిరుత్సాహపర్చకూడదు, 1కొరింథీ 14:12. నీవు ఇతరులను ప్రోత్సహించు నప్పుడు, ఆరాధనలో గొప్ప భావం నీకు కనబడును.

**6. ఆరాధన వలన మన జీవితాలు బాగుపడాలి :** ఈ రోజు నా జీవితం బాగు పడ్డాది అనుకోవాలి. నీవు ఆరాధన చేసే కొలదీ క్రీస్తు సారూప్యములోనికి మార్చ బడతావు. ఆరాధన మన ఆత్మలకు సేద దీర్చుతాది. నూతన ఆనందం కలిగించ బడ్డాది (కీర్తనలు 23). మనం 70 సంవత్సర ములు బ్రదికితే, 10 సంవత్సరములు ఆరాధనలో గడుపుతాం! దేవుని సన్నిధిలో అట్టి సమయం మనకెంతమేలో కదా!

**ముగింపు:** ఆరాధనలో మన మనో భావాలను బట్టి మన ఆరాధన అంగీకార యోగ్యమైనదో కాదో తెలియ నగును. ఆరాధనలో నీ స్వభావం ఎట్లున్నది? పరీక్షించుకో.

**- కెన్ టైలర్**

# రక్షణకొరకు బైబిలులో ముఖ్యమైనవి

## Bible Vitals for Salvation

*- Bill Dillon*

పరిశుద్ధ లేఖనాలు రక్షణకొరకు అవుసరమైన పలు సంగతులను గూర్చి చెప్పుచున్నవి. మనం దిగువ సంగతుల వలన రక్షింపబడుదుము.

1. సువార్త వినుట వలన (రోమా10:17)
2. విశ్వాసము (హెబ్రీ 11:6)
3. మారుమనస్సు (అపో.కా. 17:30,31)
4. ఒప్పుకోలు (రోమా 10:9,10)
5. బాప్తిస్మము (1పేతురు 3:21)
6. నిరీక్షణ (రోమా 8:24)
7. సువార్త (1కొరింథీ 15:1-4)
8. ప్రేమ (గలతీ 5:6)
9. కృప (ఎఫెసీ 2:8,9)
10. దేవుని దయ (తీతు 3:5)
11. విధేయత (హెబ్రీ 5:8-9)
12. క్రీస్తు రక్తము (హెబ్రీ 9:14)

ముఖ్యమైన వీటిలో దేనినైనా నీవు విడిచిపెట్టావా? వీటిలో ఏ ఒక్కటీ రక్షించదు గాని అన్నీ కలిస్తే రక్షణసాధ్యం.

**- బిల్ డిల్లాన్.**

# ద్రాక్షవల్లి, తీగలు ఎవరు?
## (What are the Vine and the Branches?)

*- Johnny Ramsey*

"నేను ద్రాక్షవల్లిని, మీరు తీగలు" అని యేసు చెప్పిన మాటలను బట్టి కొన్నిసార్లు ప్రశ్నలుద్భవించును. ఉదాహరణకు యేసు తన మతంలో శాఖలను గూర్చి అట్లు చెప్పారా? (యోహాను 15:1).

క్రీస్తు తన స్వరక్తముతో సంపాదించి, తాను నిర్మించిన సంఘము మతశాఖలతో ఏర్పడలేదు. (అపో.కా. 20:28; మత్త 16:18). క్రీస్తు సంఘము ఆయనచే రక్షింప బడిన వారితో సమకూడినది (అపో.కా. 2:47). సంఘమను శరీరమునకు ఆయనే శిరస్సు (కొలస్స 1:18). ఆయన శరీరము 400 పైగా యున్న డినామినేషన్లతో సమకూడలేదు. అట్లయితే నేను ద్రాక్షవల్లిని, మీరు తీగలు అని చెప్పినప్పుడు యేసు మతశాఖలను గూర్చియే చెప్పెను గదా? యని కొందరంటారు. 'మీరు తీగలు' అన్నప్పుడు యేసు మతశాఖలను గూర్చి చెప్పనేలేదు. ఇందుకు మూడు కారణాలున్నాయి.

**మొదటిగా,** యేసు డినామినేషన్లను గూర్చి గాక, వ్యక్తులను గూర్చి అక్కడ చెప్పారు. యేసు తన శిష్యులతో "మీరు నా తీగలు" అని చెప్పారు. అంతేగాకుండా "ఎవడైనను నాయందు నిలిచియుండని యెడల తీగవలె బయట పారవేయబడునని" ఆయన చెప్పారు. ఆ మాటలు ఒక వ్యక్తినే గాని ఒక డినామినేషన్‌ను సూచించుట లేదు.

**రెండవదిగా,** "నేను ద్రాక్షవల్లిని మీరు తీగలు" అన్నప్పుడు నేడు క్రైస్తవ లోకములో యున్న చీలికలను యేసు సమర్ధించుటలేదు. నేడున్న డినామినేషన్లలో ఒక్కటి కూడా ఆ నాడు లేదు; 1519వ సంవత్సరము వరకు ప్రొటెస్టాంటుల శాఖలు యేమీ లేవు గనుక ఆయన వాటిని గూర్చి పలుకలేదు.

**చివరిగా** ద్రాక్షవల్లి అంతా ఒకేరకమైన పండ్లను కాయును. గనుక క్రీస్తువారు డినామినేషన్లను గూర్చి అక్కడ పలుకలేదు. క్రీస్తు డినామినేషన్లను సమర్ధించవలసి వస్తే ఆయన ఇంకొక ఉదాహరణను ఉపయోగించి యుండును. ఏలయనగా ద్రాక్షతోట అంతయు దాక్షపండ్లనే కాయును. డినామినేషన్లు ఎన్ని వున్నవో వాటి ఫలాలు అన్ని రకాలుగా యున్నాయి. ఒక ద్రాక్షవల్లిలో ద్రాక్షలు, ఖర్జూరాలు, అరటిపండ్లు, ఏపిల్ పండ్లు మొ॥నవి ఎట్లుండవో, అట్లే ద్రాక్షవల్లి యైన క్రీస్తులో డినామినేషన్లు ఉండవు.


**- జానీ రామ్సే**

# దేవుని యొక్క న్యాయము

## The Justice of God

*- Roger Dickson*

దేవుని యొక్క న్యాయాన్ని గూర్చి బైబిలు ముఖ్యంగా బోధించుచున్నది. ఆయన నీతిపరుడగు దేవుడు, రక్షించువాడు (యెషయా 45:12). నీతి న్యాయములు ఆయన సింహాసనమునకాధారములు (కీర్తన 89:14). కుమారుడైన క్రీస్తును గూర్చి కూడ అట్లే చెప్పబడియున్నది. "నా తీర్పు న్యాయ మైనదని" ఆయన చెప్పెను (యెహోను 5:30). యేసు ప్రభువు 'నీతిమంతుడు' (అపో.కా 3:14; 7:52; 22:14).



**దేవుడు యదార్థవంతుడు.** యదార్థవంతుడనగా న్యాయవంతుడు. అంటే ఇయ్యబడిన ధర్మశాస్త్రమునను సరించి నిష్పక్షపాతముగా తీర్పు తీర్చువాడని యర్థము. యదార్థమైన తీర్పు అంటే, తీర్పు తీర్చబడువాడు తాను తీర్పు తీర్చబడుచున్న చట్టానికి విధేయత చూపించే అవకాశము కలిగిన వాడని యర్థము. ఆ చట్టం విషయంలో స్పందించడానికి అతడు స్వేచ్ఛను కలిగి యున్న వాడైయుండాలి. న్యాయాధిపతి నిష్పక్షపాతియై తీర్పు తీర్చబడువాని యెడల అభిమానం గాని, దురభిమానం గాని కలిగి యుండరాదు. దేవుని యొక్క న్యాయమనగా, నైతిక స్వేచ్ఛగల మానవునికి తానిచ్చిన ధర్మ శాస్త్రమును బట్టి న్యాయమైన తీర్పు

తీర్చుటకు దేవుడు తన్ను తాను బద్ధునిగా చేసికొనెనని యర్థము.

పరిశుద్ధాత్మని గూర్చిన బోధ అంతయు అంతిమ తీర్పు కొరకు ఎదురు చూచునట్టిదై యుండవలెను. ఏ ఒక్క మానవుడైనను నిత్య నరకానికిపోతే, దేవుని తీర్పు న్యాయమైనది కాదనడానికి అవకాశం యేమీ వుండ కూడదు. క్రైస్తవుడైన వాడెవడైనా తన ఆత్మను పోగొట్టుకొంటే తీర్పులో అతడు దేవుని నిందించ వీలుండదు. అందువలన మానవుని నైతిక ప్రవర్తనలో పరిశుద్ధాత్ముని పనిని మనం గ్రహించునప్పుడు, దేవుని న్యాయాన్ని కాపాడాలి. ఎవడైనా నిత్య నాశనానికి వెళ్తే, దేవుణ్ణి నిందించరాదు. దేవుని వాక్యాన్ని బట్టి ఒకడు తన రక్షణ నిమిత్తము తానే పూర్తి బాధ్యత వహించాలి.

**దేవుడు పక్షపాతికాడు:** దేవుని న్యాయం సవాలు చేయబడకుండాలంటే, దేవుడు పక్షపాతం చూపకూడదు. "దేవుడు నిజముగా పక్షపాతి కాడని నేను గ్రహించియున్నానని" పేతురు చెప్పాడు (అపొ.కా. 10:34). "ఆయన పక్షపాతము లేకుండ క్రియను బట్టి ప్రతివానికి తీర్పు తీర్చు తండ్రి" (1పేతురు 1:17) గనుక "దేవునికి పక్షపాతము లేదు" (రోమా 2:11) (ఎఫెసీ 6:9, కొల 3:25).

పక్షపాతం చూపించేలాగున దేవుడు మానవుని హృదయంపై పనిచేయడు. బయలు పరచబడిన ధర్మశాస్త్రానికి లోబడుటకు గాని, లోబడకుండుటకు గాని ఏ మానవుని అతని స్వేచ్ఛకు భిన్నంగా ఆయన ప్రభావితం చేయడు. ఇంకో మాటలో, దేవుడు తన యదార్థతను కొనసాగించుటలో, నీవు చేయకూడదనుకొనిన దానిని చేయించడు. నీవు చేయకూడని పనిని బలవంతముగా ఆయన మాన్పించడు. అట్లు చేస్తే ఆయన పక్షపాతియౌతాడు. ఆయన పక్షపాతం చూపిన వాడవుతాడు. దేవుడు ఏ రీతిగానైనా పక్షపాతం చూపినప్పుడు, ఆయన నీతి ప్రశ్నింపదగినదౌతాది. దేవుడు నీతిమంతుడై యుండి అదే సమయంలో పక్షపాతి కాజాలడు. ఒకడు నిత్య నాశనానికి పోతే, దేవుని ఏ విధంగాను నిందించనవసరం లేదు.

## దేవుడు తన చట్టానికి బద్ధుడైయున్నాడు

**1. చట్టం అవుసరం :** దేవుడు మానవుని సృజించాడు గనుక అతని నైతిక ప్రవర్తనకు ఆయన నిర్దేశాల నిచ్చాడనుట సమంజసం. మానవుడు నైతిక స్వేచ్ఛగల వానిగ సృజింపబడ్డాడు గనుక మానవులు ఒండొరుల యెడల ప్రవర్తించు విధానాన్ని గూర్చి వారికొక ధర్మశాస్త్రమియ్యబడుట అత్యవసరం. దేవుడు మానవులను దేవుళ్లుగా చేయలేదు. అంటే, మానవుడు తన స్వంతనైతిక సూత్రాలను ఏర్పరచుకొనే శక్తిగల వానిగ చేయలేదు. అట్లు

చేయడం మానవుని వల్లకాదు (యిర్మి 10:23). మానవులు తమ జీవితాలను తామే నడుపు కొందామనుకొనేసరికి ఒండొరులను చంపుకొంటారు. నాజీ జర్మనీ ఇందుకొక ఉదాహరణ. దేవుని సృష్టి ఫలితంగా మానవుడి క్కడ ఉన్నాడు గనుక అతడు దైవిక చట్టాన్ని బట్టి పాలించబడుట అవసరం.

**2. అంతిమ తీర్పుకు ముందు దేవుని ధర్మశాస్త్రము బయలు పర్చబడాలి :** తీర్పులో దేవుడు పక్షపాతి కాకుండాలంటే, తీర్పుకు ముందే మానవునికి ఆయన తన చట్టాన్ని బయలుపర్చాలి. రక్షింపబడడానికి అవుసరమగు సంగతులను గూర్చి మానవుల కు ముందుగానే హెచ్చరిక చేయబడాలి. "నేను చెప్పు మాటలే అంత్య దినమందు తీర్పు తీర్చును" అని ప్రభువు చెప్పెను (యోహాను 12:48). అందువలన మానవులందరికి తీర్పు తీర్చబడే ప్రమాణాన్ని యేసు ఇచ్చియున్నారు. మానవులు ఆయన యొక్క ప్రమాణాన్ని బట్టే తీర్పు తీర్చబడుదురని ముందుగనే హెచ్చరిక చేయబడిరి.

అంత్యదినమందు దేవుని యెదుట ఎవడైనా శిక్షించబడితే తీర్పుకు ముందు దేవుని ధర్మశాస్త్రమతడు ఎరిగిన వాడై యుండాలి. తీర్పుకుముందు ధర్మశాస్త్రమియ్య బడని వానినెవరినైనా దేవుడు నిత్యశిక్షకు పంపించితే ఆయన యదార్థవంతుడైన దేవుడు కాదు. గాని దేవుడు తన చట్టాన్ని యిచ్చినందున, ఆయన తీర్పు న్యాయమైన దగును.

**3. తీర్పు ప్రమాణముగా ధర్మశాస్త్రం అవుసరం :** పౌలు రోమీయులకు వ్రాసిన పత్రికలో ఈ అంశము పలుచోట్ల చూపించాడు. రోమా 2వ అధ్యాయంలో అతడు ఈలాగు ప్రస్తావించాడు: 'అట్టి కార్యములు చేయువారి మీద దేవుని తీర్పు సత్యము (ధర్మ శాస్త్రము) ననుసరించిన దేయని ఎరుగుదుము' (రోమా 2:2) అని పౌలు చెప్పాడు. ఈ సందర్భములో దేవుడు యాదులను పాత నిబంధన చట్టప్రకారము తీర్పు తీర్చునని అతడు చెప్పాడు. అంతిమ తీర్పులో ఆయన "ప్రతివానికి వాని వాని క్రియల చొప్పున ప్రతి ఫలమిచ్చును" (రోమా 2:6, 2కొరి 5:10). యూదులను ఆయన పాతనిబంధన ప్రమాణము చొప్పున తీర్పుతీర్చును. ఆయన తీర్పు యిచ్చినప్పుడు "దేవునికి పక్షపాతము" లేదు (రోమా 2:11). అట్టి నిష్పక్షపాత తీర్పు వక్కాణించబడింది. "ధర్మ శాస్త్రము లేక పాపము చేసిన వారందరు ధర్మశాస్త్రము లేకయే నశించెదరు. ధర్మశాస్త్రము కలిగిన వారై పాపము చేసిన వారందరు ధర్మశాస్త్రాను సార ముగా తీర్పు నొందుదురు" (రోమా 2:12). క్రైస్తవుల

నయితే "దేవుడు నా సువార్త ప్రకారము యేసు క్రీస్తు ద్వారా మనుష్యుల రహస్యములను విమర్శించునని" పౌలు చెప్పాడు (రోమా 2:16). క్రైస్తవులను దేవుడు క్రీస్తుయొక్క వాక్య ప్రమాణమును బట్టి తీర్పు తీర్చును. అందుకే "నేను చెప్పిన మాటయే అంత్యదినమందు తీర్పు తీర్చునని" యేసు ప్రభువు చెప్పారు (యోహాను 12:48).

దేవుడు మానవునికి ధర్మశాస్త్రము నిచ్చినందున దేవుని న్యాయ తీర్పును గూర్చి పౌలు రోమా 3లో వక్కాణించాడు. "ఉగ్రతను చూపించు దేవుడు అన్యాయస్థుడగునా?" యని అతడు ప్రశ్నించాడు (3:5). ఇంకో మాటలో ధర్మశాస్త్రము లేనివారిలో కొందరిని రక్షించడానికి ఇష్టపడక శిక్షించు దేవుడు న్యాయవంతుడగునా? "అట్లనరాదు" (3:6) అని పౌలు జవాబిచ్చాడు. "అట్లయిన దేవుడు లోకమునకు ఎట్లు తీర్పు తీర్చును?" దాని జవాబు సూక్ష్మమే "ధర్మశాస్త్రము ఉగ్రతను పుట్టించును" (రోమా 4:15). మానవుడు పాపియని ధర్మశాస్త్రము అతనికి నోటీసు జారీ చేస్తుంది. ధర్మశాస్త్రము ద్వారా అందరును పాపము చేసి దేవుడను గ్రహించు మహిమను పొందలేక పోవుచున్నారని మానవులు గుర్తించుచున్నారు (రోమా 3:23). అందువలన ధర్మశాస్త్రము పాపమును గుర్తించుచున్నది గనుక అది మంచిది. సమస్య వున్నది మానవునికే. అతని సమస్య పాపము. పౌలు ఇట్లనుచున్నాడు: "కాబట్టి యేమందుము? ధర్మ శాస్త్రము పాపమాయెనా? అట్లనరాదు. ధర్మశాస్త్రమువలననే గాని పాపమనగా యెట్టిదో నాకు తెలియకపోవును" (రోమా 7:7). పౌలు ఇంకా సవిస్తరంగా ఇట్లు చెప్పుచున్నాడు. ''కాబట్టి ధర్మశాస్త్రము పరిశుద్ధమైనది. ఆజ్ఞకూడా పరిశుద్ధమైనదియు, నీతిగలదియు ఉత్తమమైనదియునై యున్నది" (7:12). పరిశుద్ధమైన ధర్మ శాస్త్రము సూక్ష్మంగా పాపాన్ని గుర్తించింది, ఏలయన గా "ఆజ్ఞవచ్చినప్పుడు పాపమునకు మరల జీవము వచ్చెను; నేనైతే చనిపోతిని" (7:9). అందువలన అంత్య తీర్పులో మనకు శిక్ష విధించబడితే మనం ధర్మశాస్త్రాన్నిగాని దాన్ని యిచ్చిన దేవుని గాని దూషించరాదు. మానవులు తమ వ్యక్తిగత బాధ్యతను అంగీకరించాలి. దేవుణ్ణి ఏ విధంగాను నిందించరాదు. ఆయన నీతి న్యాయములు నిత్యము సవాలు చేయబడకుండానే కొనసాగాలి. ధర్మశాస్త్రము నిచ్చుటలో ఆయన మానవులను ముందుగనే హెచ్చరించారు. ఇయ్యబడిన ధర్మశాస్త్రానికి మానవుడిచ్చే స్పందన ననుసరించి అతని నిత్యగమ్యం ఆధారపడి యుంటాది.

దేవుడు బయలుపరచిన చట్టాన్నను సరించి తీర్పు జరుగును. అంతిమ తీర్పులో

దేవుడు చట్టాన్ని మార్చివేసి యదార్థవంతుడుగా యుండజాలడు. ఈయబడిన ధర్మశాస్త్రాన్ని బట్టిగాక ఆయా వ్యక్తులను ఇంకొక చట్ట రీత్యా ఆయన తీర్పు తీర్చజాలడు. అంతిమ తీర్పు ప్రమాణముగా ఆయన యిచ్చిన ధర్మ శాస్త్రము ననుసరించి దేవుడు తీర్పు తీర్చ బద్ధుడై యున్నాడు.

**4. బయలుపర్చబడిన ధర్మశాస్త్రానికి మానవుడు నైతిక స్వేచ్ఛగలిగి స్పందించడానికి పరిశుద్ధాత్ముడు సహకరించాలి :** బయలు పర్చబడిన ధర్మశాస్త్రానికి, మానవ హృదయానికి గల సంబంధములో పరిశుద్ధాత్ముని పనిని మనం ఇక్కడ గ్రహించుకొనుట ప్రాముఖ్యము. బయలుపర్చబడిన నైతికచట్టానికి లోబడునట్లు పరిశుద్ధాత్ముడు నేరుగా పనిచేయుచుండిన యెడల విశ్వాసభ్రష్టుడైన క్రైస్తవుడు, దిగజారిపోయిన క్రైస్తవుడు న్యాయంగా శిక్షించబడకూడదు. ఒకవేళ శిక్షించబడితే "పరిశుద్ధాత్ముడు నాపై ఎక్కువ ప్రభావము ఎందుకు చూపించలేదు?" అనియడుగును. అందువలన శిక్షార్హుడైన వాని బాధ్యతను అతని నుండి తప్పించి పరిశుద్ధాత్మునిపై వేయజూచు బోధఏదైనను ప్రశ్నింపతగినది! అందువలన అవిధేయులకు శిక్ష విధించబడినప్పుడు దేవునిపై ఎవడు ఏ విధమైన నింద వేయజాలడు.

పరిశుద్ధాత్ముడు నేరుగా మానవ హృదయాలపై పనిచేసి వారి ప్రవర్తనను ప్రభావితము చేయునను బోధ దేవుని పక్షపాతిగా చిత్రీకరించును. ఒకడు సువార్తకు లోబడగలుగుటకును, ఇంకొకడు లోబడకుండుటకును దేవుడు డైరక్టుగా వారి హృదయాలను ప్రేరేపించిన యెడల, ఆయన ఆయా వ్యక్తుల మధ్య పక్షపాతముగల వాడగును. ఆయన విధేయతకు ఒకని ప్రేరేపిస్తే, అందరినీ ఎందుకు ప్రేరేపించడు? అందరు దేవుని వాక్యం వినేలాగున ఎందుకు చేయడు? ఒక విశ్వాసి హృదయంలో దేవుడు నేరుగా పనిచేసినా అదేసందిగ్ధాన్ని ఎదుర్కోవలసివచ్చును. దేవుడు ఒకని ప్రోత్సహించినప్పుడు విధేయత చూపుటకు అందరినీ ప్రోత్సహించాలి. అయితే నేరుగా ఆయన ఎవనితోను అట్లు పనిచేయుటలేదు.

దేవుడు తన వాక్యాన్ని (ధర్మశాస్త్రాన్ని) యిచ్చారు. మానవులందరు దానికి బద్ధులై యున్నారు. అంత్య దినమందు అందరు దానిని బట్టియే తీర్పు పొందుదురు. ఆధర్మ శాస్త్రము విషయంలో మానవులకు గల సంబంధాన్ని నేరుగా ప్రభావితం చేసి, దేవుని న్యాయానికి భగ్నం కలిగించడం పరిశుద్ధాత్ముని పనికాదు...!!!

**- రోజర్ డిక్సన్**

# నీవు క్రైస్తవుడవై యుండ గోరుదువు

## You will want to be a Christian

*- Charles Curtis*

అపొ.కా. 24వ అధ్యాయములో ఫేలిక్సును అతని భార్యయు పౌలు ద్వారా క్రీస్తు నందలి విశ్వాసమును గూర్చి వినగోరారు. పౌలు వారికి “నీతిని గూర్చియు ఆశానిగ్రహమును గూర్చియు రాబోవు విమర్శను గూర్చియు ప్రసంగించు చుండగా ఫేలిక్సు మిగుల భయపడి ఇప్పటికి వెళ్లుము: నాకు సమయమైన నిన్ను పిలువ నంపింతు నని చెప్పెను” (అపొ.కా. 24:25).

అనేకులు క్రైస్తవుల మవుదామను కొంటారు గాని ఫేలిక్సువలె ప్రవర్తిస్తారు. దీర్ఘ కాలము వాయిదా వేస్తారు. అయితే కనీసం మూడు సంధర్భాల్లో నీవు క్రైస్తవుడవై యుంటే ఎంత బాగుండునో యని అను కొంటావు.

**1. నీవు చనిపోయేసరికి క్రైస్తవుడవై యుండగోరుదువు :** “మనుష్యులొక్క సారే మృతిపొందవలెనని నియమింపబడెను” (హెబ్రీ 9:27). మనం మరణాన్ని గూర్చి ఆలోచించడానికి ఇష్టపడకపోయినను మనందరం మరణించుట తథ్యం (క్రీస్తు నీ జీవితకాలములో వస్తే తప్ప). క్రీస్తు పరిచర్యలో కాలాన్ని గడిపినందుకు దుఃఖించిన వానిని నేనెన్నడు చూడలేదు. గాని పాప జీవితాన్ని జీవించినందుకు చివరి ఘడియల్లో దుఃఖించే వారనేకులు. చనిపోక ముందు క్రైస్తవుడనై యుంటే నా జీవితం బాగుండునని అనేకులు తలుస్తారు.

**2. నీ ప్రియుల స్మృతిలో నీవు క్రైస్తవుడవై యుండ గోరుదువు:** పాపములో యుండి దేవుని నెరుగక మరణించిన ప్రియులను జ్ఞాపకముంచుకొనడంలో సంతోషం యేమీ ఉండదు. గాని దేవుని యందలి విశ్వాసంలో జీవిస్తు, కాలం చేసిన వారి జ్ఞాపకాలు తమ ప్రియుల హృదయాల్లో చిరకాలం ముద్రితమై యుంటాయి.

**3. తీర్పునాడు నీవు క్రైస్తవుడవై యుండ గోరుదువు:** మానవులందరు ఒకానొక దినమందు క్రీస్తు న్యాయ సింహాసనము ఎదుట నిలబడ్తారు. భూమిమీద జీవించు చుండగా తాము చేసిన క్రియల ప్రతిఫలం కొరకు వారు నిలబడ్తారు. అప్పుడు నీవు క్రైస్తవుడవై యుండ గోర్తావు. గాని ఆఖరి ఘడియ వరకు ఆ నిర్ణయాన్ని పొడిగిస్తూ యుంటే చాలా ఆలస్యమై పోతాది. యేసు అప్పుడు నీ రక్షకుడు కాదు గాని, నీ తీర్పరి.

పైన చెప్పిన మూడు సందర్భాల్లోను నీవు క్రైస్తవుడనైయుంటే ఎంత బాగుండునో యని అనుకొనుట కంటే, ఇప్పుడే నీవు క్రైస్తవుడవైతే మంచిది. నేడు అను సమయ ముండగానే ప్రభువును నమ్మి బాప్తిస్మము పొంది క్రైస్తవుడవు కమ్ము!!

\- చార్ల్స్ కర్టిస్

# నీవుక్రైస్తవునిగా మాత్రమే యుండవచ్చును

## You can be just a Christian

*- Woodrow Yates*

నీవు క్రైస్తవునిగా మాత్రమే యుండ వచ్చునని ఎన్నడైనా తలంచావా? అంతకు ఎక్కువ కాదు, తక్కువ కాదు, నీవు కేవలం క్రైస్తవునిగా యుండవచ్చును. ఈలోకం అంతా మత సంబంధముగా గందరగోళంలో యున్నది. వివిధ డినామినేషన్ల వలె విభజింప బడి యున్నది. అయినాసరే నీవు క్రైస్తవునిగా మాత్రమే యుండవచ్చును.

క్రైస్తవునిగా మాత్రమే యుండుట అంటే పౌలు, పేతురు, ఫిలిప్పు మొదలగు వారి వలె యేసునందు విశ్వాసముంచడం, ఆయనకు లోబడడం. మొదటి శతాబ్ధములో యున్న ఆదిమక్రైస్తవుల మాదిరి ననుస రించడం. అంటే నేడు ప్రబలియున్న కేథలిక్కు ప్రొటెస్టాంటు బోధలకు, ఉపదేశముల కంటే ముందునుండి యున్న క్రీస్తుబోధ దగ్గరకు వెళ్ళుట అవసరం. దేవుడు తన సంఘానికి ఆత్మవేశముచే లిఖింపబడిన క్రొత్త నిబంధన గ్రంధములో బయలుపరచిన ఆయన చిత్తము యొద్దకు మరలి వెళ్ళాలి.

క్రైస్తవ్యము ఆరంభములో వివిధ డినామినేషన్లు లేవు. ఆదిమ శిష్యులందరు ఒకే శరీరములో యుండిరి. వారు కేవలం క్రైస్తవులని మాత్రమే పిలువబడిరి (అపొ.కా. 11:26). వారు వివిధ విశ్వాస ప్రమాణముల ననుసరించలేదు గాని పరిశుద్ధులకు ఒక్కసారే అప్పగింపబడిన బోధను అనుసరించారు (యూదా:3). మొదట్లో నోటిమాట ద్వారాను, తదుపరి పరిశుద్ధాత్మచే నడిపింపబడిన దైవజనులు ద్వారా లిఖిత పూర్వకముగాను యున్న క్రొత్త నిబంధన ఒక్కటి మాత్రమే వారి విశ్వాసమునకు కార్యాచరణకు మూలమాయెను (2పేతురు 1:21). నేడు మనకును అదే క్రొత్త నిబంధన యున్నది. గనుక మొదటి శతాబ్ధములో యుండిన క్రొత్త నిబంధన క్రైస్తవ్యాన్ని నేడు మనమును పునరుద్ధరించగలము.

యేసు ఒకే ఒక్క సంఘమును నిర్మిం చెను. సువార్తకు ఎవరు లోబడినా వారిని దేవుడు ఏశాఖకు చెందని ఈ సంఘముతో చేర్చుచుండెను (మత్తయి 16:18 అపొ.కా. 2:47). నేడు నీవు యేసు ప్రభువు నందు విశ్వాసముంచి (యోహాను 8:24) నీ పాపముల విషయమై మారుమనస్సు పొంది (లూకా 13:3), యేసే దేవుని కుమారుడని మనుష్యుల ఎదుట ఒప్పుకొని (మత్తయి 10:32; రోమా 10:9-10), పాప క్షమాపణ నిమిత్తము బాప్తిస్మము పొందిన యెడల నేడు నీవును అదే సంఘముతో చేర్చ బడుదువు (అపొ.కా.22:16; రోమా6:3-5).

క్రొత్త నిబంధన యిచ్చు ఈ సూత్రము లను పాటించుచు నీవు సూక్ష్మముగా క్రైస్తవుని గా ఎందుకు వుండరాదు? క్రీస్తు సంఘము లోనే యుంటూ ఏ డినామినేషన్ లోను లేకుండా నీవు మీ సమాజములో ఎందుకు సేవ చేయరాదు?

- వుడ్రో యేట్స్

# తిరిగి జన్మించిన క్రైస్తవుడు

## Born Again Christian


*- Sunny David*

తిరిగి జన్మించిన క్రైస్తవుని గూర్చి ప్రజలు మాట్లాడుకోవడం మనందరం వినే ఉంటాము. అట్టి భావము వల్ల వారి ఉద్దేశ్యమేమిటి? మరొక రకమైన క్రైస్తవుడు ఉన్నాడా?

బైబిలు ప్రకారం ప్రతీ క్రైస్తవుడు తిరిగి జన్మించిన వ్యక్తే, నీటి ద్వారా, ఆత్మద్వారా జన్మించాడు. వాస్తవానికి మరొక విధానంలో ఎవడును క్రైస్తవుడు కాలేడు. 'తిరిగి జన్మించిన క్రైస్తవుడు' అనే పదము ఒక్కసారి కూడా బైబిలునందు చెప్పబడలేదు, ఎందుకనగా అదొక ప్రత్యేకమైన క్రైస్తవుడనే భావన కలిగిస్తుంది. గనుక ఒక క్రైస్తవుడు క్రైస్తవుడే. క్రీస్తును వెంబడించేవాడు (అపొ.కా 11:26). అతడు యేసు క్రీస్తుయొక్క బలియాగ మరణము ద్వారా రక్షింపబడిన వాడు, ప్రభువు వానిని తన సంఘమునకు చేర్చినవాడు, దేవుని యొక్క నిత్యరాజ్యములో ప్రవేశించగలననే నిరీక్షణగలవాడు. (రోమా 3:21-26, 5:6-11, అపొ.కా. 2:27, 2కొరింధి 5:1).

దేవుని యొక్క నిత్యరాజ్యములో ప్రవేశించాలి అంటే ఒకడు తప్పనిసరిగా క్రొత్తగా తిరిగి జన్మించాలి అనేది సుస్పష్టము. ఆ క్రొత్త జన్మము తప్పని సరిగా "నీటి మూలముగాను, ఆత్మ మూలముగానై" యుండాలి. యేసుక్రీస్తు తానే స్వయంగా "ఒకడు తిరిగి జన్మించితేనే గాని దేవుని రాజ్యమును చూడడని బోధించారు. దీనిని మరింత వివరింగా చెప్పుకోవాలి అంటే "ఒకడు నీటి మూలముగాను, ఆత్మ మూలముగాను జన్మించితేనే గాని, దేవుని రాజ్యములో ప్రవేశింపలేడు" అని ప్రభువు చెప్పారు (యోహాను 3:3,5). అలాగయితే ఒకడు నీటి మూలముగాను ఆత్మమూలము గాను ఎలా జన్మింపగలడు? అది ప్రభువు యొక్క ఆజ్ఞ. దానిని ప్రతీ వ్యక్తి అంగీకరించాలి. ఒకడు వ్యక్తిగతంగా చేసే విషయమది. వ్యక్తిపై ప్రభువు ద్వారా మోపబడిన ఒక మర్మ అనుభవం కాదది, అది చెప్పేదానికంటే అనుభవిస్తేనే అర్థం అవుతుంది. అలాంటి అభిప్రాయం కూడా తప్పనిసరిగా తిరిగి జన్మించాలి.

క్రైస్తవుడవుటకు ఒకడు తప్పనిసరిగా తిరిగి జన్మించాలి, ఒకడు క్రైస్తవుడు అయి నట్లయితే అతడు తిరిగి జన్మించాడు గనుక క్రైస్తవుడయాడు. మరే ఇతర మార్గంలోను క్రైస్తవుడు కాలేడు గనుక. గాని తిరిగి జన్మించుటలో ఏ విధమైన మర్మానుభము ప్రభువు ద్వారా వాగ్దానం చేయబడలేదు. అలాంటి అనుభవంతో ఎవరైనా క్రైస్తవుడు అయినట్టు మొత్తం బైబిలు అంతటిలోను ఎక్కడా ఉదహరింపబడలేదు.



ఒక క్రైస్తవుడు అవుటకు, క్రైస్తవ్యానికి సంబంధించిన ప్రతీదానికి బైబిలు తప్పనిసరిగా మన అధికారక్రమువై యుండాలి. దాని బోధానుసారము, యేసు క్రీస్తు సువార్త బోధింపబడినపుడు ఒకడు సువార్తను విని యేసుక్రీస్తునందు విశ్వసించి, పాపముల నిమిత్తం పశ్చాత్తాపపడి, పాపక్షమాపణ నిమిత్తం నీటి బాప్తిస్మము (ముంచబడుట) పొందినట్లయిన వారు క్రైస్తవుడవుతాడు. (యోహాను 3:16; అపొ.కా 2:38). దానికి సమాంతరంగా ఉన్న భాగాలను గమనించు: "ఒకడు నీటి మూలముగాను, ఆత్మ మూలముగాను జన్మించితేనేగాని దేవుని రాజ్యములో ప్రవేశింపలేడు". మరియు "నమ్మి బాప్తిస్మము పొందినవాడు రక్షింపబడును" (యోహాను 3:5; మార్కు 16:16). రక్షింపబడినవారు మాత్రమే పరలోకములో ప్రవేశిస్తారు. ఆత్మ లేదా పరిశుద్ధాత్మ ద్వారా దేవుని వాక్యము మానవునికి విడుదల చేయబడింది. మనుష్యుడు ఆ వాక్యమునకు విధేయుడైతే అది వానిని రక్షణకు నడిపిస్తుంది. అపొస్తలుడైన పేతురు క్రైస్తవులకు ఏమి వ్రాస్తున్నాడో గమనించు: "మీరు సత్యమునకు విధేయులవుట చేత మీ మనస్సులను పవిత్రపరచుకొనిన వారైయుండి, ఒకనినొకడు హృదయ పూర్వకముగాను మిక్కుటముగాను ప్రేమించుడి". "క్షయబీజము నుండి కాక, శాశ్వతమగు జీవముగల దేవుని వాక్య మూలముగా" అనగా ఎల్లపుడూ నిలిచి ఉండే వాక్యము ద్వారా తిరిగి జన్మించినారు. వారు తమ మనస్సులను ఎట్లు పవిత్ర పరచుకొనగలరు? ఆత్మద్వారా తమ యొద్దకు తేబడిన సత్యమునకు విధేయులగుటద్వారా. వారు ఎట్లు తిరిగి జన్మించగలరు? దేవుని వాక్యముద్వారా.

ఇదిగో ఒక ఉదాహరణ: ఒక జన సమూహము మొదటిసారిగా యేసు క్రీస్తు

సువార్తను వినినపుడు మనం ఇలా చదువుతాము: "వారు ఈ మాట విని హృదయములో నొచ్చుకొని సహోదరులారా, మేమేమి చేతుమని పేతురును కడమ అపొస్తలులను అడుగగా పేతురు – మీరు మారు మనస్సు పొంది, పాప క్షమాపణ నిమిత్తము ప్రతీవాడు యేసు క్రీస్తు నామమున బాప్తిస్మము పొందుడి, అప్పుడు మీరు పరిశుద్ధాత్మ అనువరము పొందుదురు". అపుడు "అతని వాక్యమును సంతోషముతో అంగీకరించినవారు బాప్తిస్మము పొందిరి, ఆ దినమందు ఇంచు మించు మూడువేల మంది చేర్చబడిరి" (అపొ.కా2:37,38,41). అదే అధ్యాయములో ఆఖరి వచనము నందు ఆ ప్రజలను గురించి చదువుతాము, "దేవుని స్తుతించుచు, ప్రజలందరి వలన దయపొందిన వారై, ఆనందముతోను నిష్కపటమైన హృదయముతోను ఆహారము పుచ్చుకొనుచుండిరి. మరియు ప్రభువు రక్షణ పొందుచున్న వారిని అనుదినము వారితో చేర్చుచుండెను".

మారు మనస్సు పొందిన ఈ ప్రజలు నీటి మూలముగాను, ఆత్మమూలముగాను తిరిగి జన్మించారా? అవును వారు తిరిగి జన్మించారు. ఎందుకంటే వారు తిరిగి జన్మించకుండా ఉంటే ప్రభువు వారిని తన సంఘమునకు చేర్చి ఉండేవారు కారు. ఎందుకనగా రక్షింపబడిన వారిని మాత్రమే తన సంఘమునకు ఆయన చేర్చుతున్నారు అయినా ఆకస్మికంగా సంభవించిన మర్మానుభవముయొక్క ఫలితం కాదు, చెప్పేదాని కన్నా అనుభవించితే మేలు వారు యేసు క్రీస్తు యొక్క సువార్తను విన్నారు, ఆయన యందు నమ్మికయుంచారు, వారి పాపముల నిమిత్తము మారు మనస్సు పొందారు, వారి పాప క్షమాపణ నిమిత్తం నీటిలో బాప్తిస్మము (ముంచబడడం) పొందారు.

క్రొత్తజన్మ ద్వారా క్రొత్త జీవితం ప్రారంభమౌతుంది. "క్రీస్తు యేసులోనికి బాప్తిస్మము పొందిన మనమందరము ఆయన మరణములోనికి బాప్తిస్మము పొందితిమని మీరెరుగరా? కాబట్టి తండ్రి మహిమ వలన క్రీస్తుమృతుల లోనుండి యేలాగు లేపబడెనో అలాగే మనమును నూతన జీవము పొందినవారమై నడుచుకొనునట్లు మనము బాప్తిస్మము వలన మరణములో పాలు పొందుటకై ఆయనతో కూడ పాతిపెట్టబడితిమి అని అపొస్తలుడైన పౌలు చెబుతున్నాడు (రోమా 6:3,4).

ఒక విశ్వాసి యొక్క బాప్తిస్మము యేసు క్రీస్తు యొక్క మరణ, సమాధి, పునరుత్థానములకు సూచన. అంతేకాదు విశ్వాసి మారు మనస్సు ద్వారా పాపము విషయమై మరణించి, బాప్తిస్మము ద్వారా క్రీస్తుతో కూడా పాతి పెట్టబడుటకు ఇష్టపడి బాప్తిస్మపు నీటి నుండి బయటకు వచ్చి క్రీస్తులో నూతనత్వము పొంది నడుచుటకు ప్రారంబించును. ఈ విధంగా ఒకడు తిరిగి జన్మించగలడు. నీటి మూలముగా ఆత్మ మూలముగా ఒకడు తిరిగి జన్మించిన వాడు అగును. క్రైస్తవుడు కాగలుగుటకు ఒకడు తప్పనిసరిగా తిరిగి జన్మించాలి.

– సన్ని డేవిడ్

## The Book of John for adults

**Fill in the blanks, then arrange the numbered letters to solve the Key Verse.**

# Jesus said, "I am the..."

___ ___ ___ ___ ___ of ___ ___ ___ ___ - John 6:35
6 9 3

___ ___ ___ ___ ___ of the ___ ___ ___ ___ ___ -John 8:12
8 5

___ ___ ___ ___ of the ___ ___ ___ ___ ___ -John 10:7
12

___ ___ ___ ___ ___ ___ ___ ___ ___ ___ ___ ___ ___ -John 10:14
1 7 2 13

___ ___ ___ ___ ___ ___ ___ ___ ___ ___ ___ ___ **and the**
10

___ ___ ___ ___ -John 11:25

___ ___ ___, ___ ___ ___ ___ ___ **and the** ___ ___ ___ ___
- John 14:6

___ ___ ___ ___ ___ ___ ___ ___ -John 15:1

**ey Verse :**

___ ___ ___ ___ ___ ___ ___ ___ ___ ___ ___ ___ ___
2 3 4 5 6 7 8 9 10 11 12 13

# Verse Search

**Supply the missing information from the gospel of John, chapter four.**

1. Are Galilee, Samaria, and Sychar literal, historical places in the real world? (V. 3,4,5)

2. Why was Jesus waiting at the place called Jacob's Well? (Two reasons) (V. 6,8)

3. He taught the Samaritan woman about ____________ water, and promised, "Whoever drinks of this water will thirst again, but ____________________ ____________________________. (V. 13,14)

4. Jesus said that the time was coming when the place of worship would not be important but, rather, that true worshippers would ________ the ____________ in ______ ________ and in ____________. (V. 23)

5. When the woman said that she was looking for the Messiah, who is called _________, Jesus said to her, "______________________________ ____________________." (V. 25,26)

6. The woman went into the city, saying to people, "Come, see a Man who told me ________________________________. Could this be _____ _________? (V. 29)

7. When the returning disciples offered him food, Jesus explained that His real food was what? (V. 34)

8. Jesus said that the harvest field of souls is ____________. (V. 35)

9. Did the Samaritans want to listen to Jesus teach? ________, they asked Him to stay ________ ________. (V. 40)

10. After hearing Him, they said to the woman, " _______ ______ ____________, not because of what you said, for we have heard for ourselves and know ______________________________ ________________________. (V. 42)

11. At Cana of Galilee, where Jesus had turned water into wine, a ____________ asked Him to ____________ his ________. (V. 46,47)

12. At what hour did the son recover? (V. 52,53)

13. As a result, he himself ________, and his whole ____________. (V. 53)

14. This miracle showed Jesus' power over ____________. (V. 52,54)

*[See inside of back cover for answers.]*

# The Delicate Truth

My wife is sick open the door
No my friend, filled to the floor

My wife is pregnant give us room
No good man, not a single room

Her time is up, let us in please
Packed it is in, even to the breeze

What did they say dear Joseph?
Nothing my dear lets stay here

t is cold out here keep me warm
Come my love cuddle in my arm

Look there love, there is a light
Manger it looks to my sight

t's too damp here my lovely one,
out?
Wait Mary wait let us get to the hut

Can I use this for my pregnant wife?
ure but son only for this night

Thank you sir, you saved us from
ain
o my son she seems to be in pain

Well my dear nothing to fear
ear O dear do stay near

My love I think he is coming now
I make a bed with the hey of the
ow

Cover it well with bandage clean
Else it hurts my little one's skin

Look my Lord how cute he is
True my dear God's son He is

Oh this day God bless us
We'll call this boy from now Jesus

How will the baby bear this stink?
Wish He were between roses pink

Look now here are insets thin
Beware or else they will eat his skin

Some one is knocking at the door
Wish it were not the hut's owner

Can we come and see your son?
We Just heard that He is the One?

Who told you where we are?
Of course the angel and his choir

Who are you and what is this all?
Shepherds are we and at night's fall
Angels came and filled the clouds
And each of us in his own doubts
Sung they loud of the little one here
Left us to find him hither

So we one here to see this child
Bright to look and royally mild
Born is He to save the world
Precious than purest Gold?

***- Sunny Pradeep***

# HEAR THE VOICE OF TRUTH ON RADIO SRILANKA

| | | |
|---|---|---|
| TELUGU | : | Sunday, Monday, Wednesday & Thursday, **2:00 P.M. - 2:15 P.M.** |
| T.V. | : | Every Saturday 6:30 a.m. on Teja Channel. Every Tuesday at 6:30 a.m. on MAA Channel Speaker : **Joshua Gootam,** P.O.Box 80, **Kakinada**-533001. |
| HINDI | : | Sunday 6:45 p.m. 7:00 p.m. and Thursday, 6:45 p.m. 7:00 p.m. |
| T.V. | : | Every Sunday at 6:30 a.m. on ETC Channel Speaker: **Sunny David,** P.O.Box 3815, New Delhi-110049. |
| TAMIL | : | Monday, Tuesday, Wednesday, Thursday and Friday 5:30 p.m. to 5:45 p.m. Speaker: **P.R. Swamy,** P.O. Box 8405, Bangalore-560084. |
| MALAYALAM | : | Friday, 3:45 p.m.. - 4.00 p.m. Speaker : **P.K. Varghese,** P.O.Box 5540 Thrivandrum-695043 (Kerala). |

Please write to these addresses for Bible correspondence courses, Magazines, and other Christian literature in your language.

*ALL OF THESE PROGRAMMES ARE SPONSORED BY*
***CHURCHES OF CHRIST***

## The Book of John

**Bread** of **Life**
**Light** of the **World**
**Door** of the **Sheep**
**Good Shepherd**
**Resurrection** and the **Life**
**Way, Truth** and the **Life**
**True Vine**
**The Word Was God**

from page 99



Lydia

## Who Am I?

(from page 69)

*Verse Search – 4* (from page 100)

1. Yes
2. He was weary and hungry.
3. Living; whoever drinks of the water that I shall give him will never thirst again.
4. Worship; Father; Spirit; truth.
5. Christ; I who speak to you am He.
6. All things that I ever did.
7. To do the will of Him who sent Him.
8. White
9. Yes; with them.
10. Now we believe; that this is indeed the Christ, the Savior of the world.
11. Nobleman; heal; son.
12. The same hour in which Jesus had said he would be well.
13. Believed; household.
14. Sickness; disease.

FOR FURTHER INFORMATION, PLEASE CONTACT: